CHAITHANYA RATHAM SUNDAY 11 JUNE 2023 https://www.telugudesam.org/



# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

ప్రభుత్వ వేధింపులతో రాష్ట్రం అంతటా రౌడీరాజ్యం అమలవుతోంది. జీఎస్టీతో పాటు జేఎస్టీ (జగన్ ట్యాక్స్) అదనంగా కట్టాల్సి వస్తోంది. ప్రశ్నించిన వారిపై దాడులు, తిరగబడిన వారిపై అక్రమ కేసులతో రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్నారు. రాష్ట్రంలో నడుస్తున్న స్టేట్ స్పాన్సర్ టెర్రరిజానికి అంతమొందించే రోజు దగ్గరలోనే ఉంది. - చంద్రబాబు నాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## ఎస్సీలపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి



- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు లేఖ
- వైసీపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలే మట్టి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు
- అక్రమ తవ్వకాలను ప్రభుత్వం ఎందుకు అనుమతిస్తుందంటూ సూటి ప్రశ్న

5



10

## మా బాలయ్య బంగారం

పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు

## బద్వేలు నియోజకవర్గంలో
# ఉత్సాహంగా సాగిన యువగళం



- లంకమల అభయారణ్యంలో 11 కి.మీ. నడక సాగించిన యువనేత
- యువనేతను కలిసి సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి



వివరాలు లోపలి పేజీల్లో...



# అక్కడ కరకట్ట కమల్
# ఇక్కడ కడప కమల్

100 ఎకరాల ఆకేపాటి ఎస్టేట్స్ ఎవడబ్బ సొత్తు? ◆ ఎవరైనా మావని చెబితే ఇచ్చేస్తానంటూ వింత భాష్యం

యువనేత ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ఎదురుదాడి ◆ త్వరలో మీడియా ముందుకు మరిన్ని కబ్జాలు బాగోతం

ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ ద్వారా అడ్డగోలుగా దోచుకొని ప్రజలముందు ఎలా నటించాలో ముఖ్యమంత్రి జగన్ ప్రముఖ నటీనటులతో శిక్షణ ఇప్పించినట్లుగా ఉన్నారు. కడపలో జిల్లాపరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి చేస్తున్న చిన్నెలను పరిశీలిస్తే వీరందరికీ సాక్షాత్తు కమలాసన్‌తో ట్రైనింగ్ ఇప్పించారేమోనన్న అనుమానం కలుగుతోంది. నియోజకవర్గంలో ఇసుక, కొండలను అడ్డంగా మింగేస్తూ, ఏమీ ఎరగనట్లుగా గేదెలకు పాలుపితకడం, పొలాల్లో నాట్లు వేయడం వంటి ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఫేమస్ అయ్యారు మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్లరామకృష్ణారెడ్డి. ఆర్కే బాటలోనే కాస్త స్టయిల్ మార్చి నేరుగా గుడ్ మార్నింగ్ ధర్మవరం అంటూ అనంతపురం జిల్లా ధర్మవరం ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి భూకబ్జాల బాగోతానికి తెరలేపగా, టిడిపి యువనేత నారా లోకేష్ పాదయాత్ర లో ఆయన కబ్జాల బాగోతాన్ని బట్టబయలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా కడప జిల్లాలో వందల ఎకరాలు దోచేసి ప్రత్యేక సామ్రాజ్యాన్ని ఏర్పాటుచేసుకొని కడప కమలాసన్ గా పేరొందిన ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి లీలలు "చైతన్య రథం" పాఠకుల కోసం ప్రత్యేకంగా మీ ముందుకు....

6



చైతన్యరథం

# బద్వేలు నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగిన యువగళం

బద్వేలు: టీడిపి యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర బద్వేలు నియోజకవర్గంలో శనివారం ఉత్సాహం సాగింది. 122వరోజు యువగళం పాదయాత్ర రాజంపేట నియోజకవర్గం జంగాలపల్లె క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైంది. జంగాలపల్లి క్యాంప్ సైట్ వద్ద ఆంజనేయస్వామిని దర్శించుకున్న అనంతరం లోకేష్ పాదయాత్రకు బయలుదేరారు. వందలాది కార్యకర్తలు, నాయకులు వెంట రాగా 11 కి.మీ. పాటు లంకమల అభయారణ్యంలో యువనేత లోకేష్ ఉత్సాహంగా పాదయాత్ర చేశారు. అనంతరం అట్లూరు క్రాస్ వద్దకు చేరుకోగానే బద్వేలు టీడిపి నేతలు రితేష్ రెడ్డి, జయమ్మ, కొవల్యారెడ్డి, నారాయణరెడ్డినాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. మొక్కజొన్న పొత్తులతో తయారు చేసిన గజమాలతో లోకేష్ ను పార్టీనేతలు సత్కరించారు. యువనేత లోకేష్  పాదయాత్రకు వైసీపీ బహిష్కృత ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. అట్లూరులోని భోజన విరామకేంద్రంలో లోకేష్ తో సమావేశమైన చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్రంలో రాజకీయ పరిణామాలపై కాసేపు చర్చించారు. భోజన విరామం నుండి పాదయాత్ర కొనసాగించిన యువనేత రెడ్డిపల్లిలో చినీపంటను పరిశీలించి, దిగుబడి, పెట్టుబడుల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. కొండూరు, బాలిరెడ్డిబావి మీదుగా నబియాబాద్ కు చేరుకున్న లోకేష్ విడిది కేంద్రంలో రాత్రి బస చేశారు. దారిపొడవున వివిధ గ్రామాల ప్రజలు, ఎస్సీలు, ఎస్టీలు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. 122వ రోజు యువనేత లోకేష్ 17.7 కి.మీ దూరం నడిచారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1556.7 కి.మీ. మేర పూర్తయింది.

















చైతన్యరథం

# చీనీ పంటను పరిశీలించిన నారా లోకేష్



బద్వేలు నియోజకవర్గం రెడ్డిపల్లిలో పాదయాత్ర సందర్భంగా చీనీతోటను యువనేత లోకేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా చీనీ రైతు రైతుతో మాట్లాడి చీనీ రైతులు ఎదుర్కుంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. చీనీ రైతు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మూడెకరాల్లో చీనీ పంట వేశాను. ఎకరానికి రూ.60 వేల ఖర్చు అవుతుంది. 8 ఏళ్లుగా చెట్లు పెంచుతున్నా. ఎరువు, పురుగుల మందులు, సున్నం, కూలీ ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి.మూడేళ్ల నుండి వరుసగా నష్టాలు వస్తున్నాయి. మూడు ఎకరాల మీద 8 టన్నులు చీనీ రావడం గగనంగా మారింది.ఎకరాకు 10 టన్నుల కాయలు వస్తే తప్ప గిట్టుబాటు కాదు.టన్నుకి రూ.30 నుండి రూ.40 వేల రేటు వస్తే గిట్టుబాటు అవుతుంది.ఇప్పుడు రేటు రూ.15 నుండి రూ.20 వేలు మాత్రమే వస్తుంది.ఎకరాకు రూ.20 వేలు నష్టం వస్తుంది.టిడిపి హయాంలో ఎరువులు, పురుగుల మందులు, డ్రిప్ సబ్సిడీలో వచ్చేవి.

కానీ వైసిపి ప్రభుత్వంలో పెట్టుబడి విపరీతంగా పెరిగిపోయింది.టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాత జూస్ ఫ్యాక్టరీ, కోల్డ్ స్టోరేజ్, గతంలో లాగ డ్రిప్ ఇరిగేషన్ అందించాలని రైతు రామకృష్ణారెడ్డి కోరారు.

నారా లోకేష్ స్పందిస్తూ...

మిషన్ రాయలసీమ కార్యక్రమంలో రైతుల సమస్యలు పరిష్కారం చెయ్యడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నాం.జ్యూస్ ఫ్యాక్టరీలు ఏర్పాటుకు కావాల్సిన చీనీ రకాలు పెంచేలా ప్రోత్సహిస్తాం.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్టుబడి తగ్గేలా ఎరువులు, పురుగుల మందులు, విత్తనాలు అన్ని తక్కువ రేటు కి అందజేస్తాం.గిట్టుబాటు ధర కల్పిస్తాం. గతంలో ఇచ్చినట్టే డ్రిప్ సబ్సిడీలో అందజేస్తాం.కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేస్తాం. చీనీ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను అని రైతు రామకృష్ణా రెడ్డి కి భరోసా ఇచ్చిన లోకేష్.మరో ఏడాది ఓపిక పట్టండి టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చీనీ రైతుల్ని ఆదుకుంటాం. రైతుల్ని ఆదుకోవడానికి నా వద్ద కొన్ని ఆలోచనలు ఉన్నాయి. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని అమలు చేస్తాను.





## యువనేతను కలిసిన చింతవారిపల్లి గ్రామస్తులు

బద్వేలు నియోజకవర్గం చింతవారిపల్లి గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సోమశిల ప్రాజెక్టు ముంపు గ్రామాల్లో మా గ్రామం కూడా ఉంది. ప్రాజెక్టులో 70 టిఎంసిల నీళ్లు నిల్వ చేస్తే మా గ్రామం ముంపునకు గురవుతుంది. 2019, 2020 సంవత్సరాల్లో 78 టీఎంసిల నీరు నిల్వ చేయడం మా గ్రామంలో నీరు చేరింది. మా గ్రామంలోని పొలాలను ప్రాజెక్టు భూసేకరణలో భాగంగా తీసుకోవడం ఇప్పుడు ఎటువంటి జీవనాధారం లేదు. ఇప్పటివరకు మాకు ఎటువంటి పరిహారం ఇవ్వలేదు. ఇరిగేషన్, రెవిన్యూ జాయింట్ ఇన్ స్పెక్షన్ నివేదిక మేరకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం మాకు పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలి.

నారా లోకేష్ మాట్లాడుతూ...

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజల కష్టాలు పట్టడం లేదు.కొత్తగా ప్రాజెక్టులు కట్టడం చేతగాని జగన్... నిర్వాసితులకు పరిహారం ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం దారుణం.చింటువారిపల్లి సోమశిల ప్రాజెక్టు భూ నిర్వాసితులకు తక్షణమే పరిహారం అందజేయాల్సిందిగా ప్రభుత్వానికి లేఖరాస్తాం.ఈ ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం నిర్వాసితులకు న్యాయం చేస్తుంది.



## నారా లోకేష్‌ను కలిసిన రెడ్డిపల్లి గ్రామ రైతులు



బద్వేలు నియోజకవర్గం రెడ్డిపల్లికి చెందిన చీనీ రైతులు యువనేత లోకేష్ ను కలసి వినతిపత్రం సమర్పించారు. అట్లూరు మండలం రెడ్డిపల్లిలో 500ఎకరాల్లో చీనీ తోటలు ఉన్నాయి. చీనీ రైతులకు జ్యూస్ ఫ్యాక్టరీ, కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేయాలి.చీనీ పంటకు గిట్టుబాటు ధర అమలు చేయాలి.ధాన్యం పంటకు 20ఏళ్ల క్రితం ధరే ఇప్పటికీ కొనసాగుతోంది.కూలీ రేట్లు, వ్యవసాయ పెట్టుబడులు పెరిగాయి, పంటకు మాత్రం గిట్టుబాటు ధర పెరగలేదు.రైతులకు గత నాలుగేళ్లుగా డ్రిప్ సమస్య అత్యధికంగా ఉంది.రెడ్డిపల్లి, కొండూరు, అట్లూరు గ్రామాలకు చెక్ పోస్టు ఆంక్షల సమస్య ఉంది.మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలు పరిష్కరించండి.

నారా లోకేష్ స్పందిస్తూ...

జగన్ ప్రభుత్వం రాయలసీమ రైతాంగానికి శాపంగా తయారైంది.గతంలో 90 సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందజేయగా, ఈ ప్రాంత రైతాంగానికి ఎంతో ఉపయోగపడింది.చీనీ రైతుల గిట్టుబాటు ధర కోసం గత ప్రభుత్వ హయాంలో ప్రత్యేక రైళ్లు ఏర్పాటుచేశారు.రాయలసీమ రైతుల కష్టాలు చూశాకే టిడిపి అధికారంలోకి వచ్చాక సీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దాలని మిషన్ రాయలసీమలో ప్రకటించాం.గత టిడిపి ప్రభుత్వం రాయలసీమలో ప్రాజెక్టుల కోసం 11,700 కోట్ల రూపాయలు ఖర్చుచేస్తే, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగోవంతు కూడా ఖర్చుచేయలేదు.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డ్రిప్ సబ్సిడీని పునరుద్ధరిస్తాం.గత ప్రభుత్వంలో హార్టికల్చర్ కు అందజేసిన రాయితీలన్నీ తిరగి ప్రవేశపెడతాం.చీనీ రైతులకు కోల్డ్ స్టోరేజిలు, మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తాం.రెడ్డిపల్లి, కొండూరు, అట్లూరు గ్రామాల ప్రజలకు చెక్ పోస్టు సమస్యను పరిష్కరిస్తాం.



చైతన్యరథం

# నారా లోకేష్‌ను కలిసిన బాలిరెడ్డిబావి గ్రామ దళితులు

బద్వేలు నియోజకవర్గం బాలిరెడ్డి బావి గ్రామ దళితులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.గత నాలుగేళ్లుగా ఎస్సీ, ఎస్టీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు నిరాకరిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి లోన్లు ఇవ్వడం లేదు.భూమి కొనుగోలు పథకాన్ని రద్దు చేశారు. దళితుల అసైన్డ్ భూములను ఆక్రమించారు. వైసీపీ పాలనలో ఎస్సీ బ్యాక్ లాగ్ పోస్టులను ప్రకటించ లేదు. పేద విద్యార్థులకు విద్యను దూరం చేయడానికి జీఓ 77ను తెచ్చారు.మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యల్ని పరిష్కరించాలి.

**నారా లోకేష్ స్పందిస్తూ...**

ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి ఖర్చుచేయాల్సిన 28,147 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించిన దళిత ద్రోహి జగన్మోహన్ రెడ్డి.జగన్ అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేశాడు.దళితులకు 27 సంక్షేమ పథకాలు రద్దు చేసి అన్యాయం చేశారు.దళితుల నుండి 12వేల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కున్నారు.బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయకుండా తీరని అన్యాయం చేశారు.



గత టీడీపి ప్రభుత్వ హయాంలో అంబేద్కర్ విదేశీవిద్య ద్వారా దళిత విద్యార్థులను విదేశాలకు పంపి చదివించాం.మేం అధికారంలోకి వచ్చాక దళితులకు గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు కొనసాగిస్తాం.

బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేస్తాం. ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేస్తాం. కార్పొరేషన్లను బలోపేతం చేసి దళితులను అన్ని విధాలా ఆదుకుంటాం.

# యువనేతను కలసిన కొండూరు గ్రామ గిరిజనులు

బద్వేలు నియోజకవర్గం కొండూరు గ్రామ గిరిజనులు యువనేత లోకేష్‌ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మేము అనేక సంవత్సరాలుగా బుట్టలు అల్లి అమ్ముకుని జీవిస్తున్నాం.

గతంలో అడవిలోకి వెళ్లి కావాల్సినవి తెచ్చుకుని బుట్టలు తయారు చేసే వాళ్లం.కానీ నేడు అధికారులు అడవిలోకి వెళ్లడానికి అనుమతించడం లేదు. దీంతో మా జీవనోపాధి దెబ్బతిని, పనుల్లేక ఇబ్బందులు పడుతున్నాం.మాకు ఏదో ఒక విధంగా ఉపాధి కల్పించాలని కోరుతున్నాం. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలి.



నారా లోకేష్ స్పందిస్తూ...

ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చాక గిరిజనులు కూడా ఇబ్బందులు తప్పడం లేదు. తరతరాలుగా అడవులపై ఆధారపడిన జీవిస్తున్న గిరిజనుల జీవనోపాధిని దెబ్బతీసే హక్కు జగన్ కు లేదు.టీడీపి అధికారంలోకి వచ్చాక గిరజనులు స్వేచ్ఛగా అడవుల్లోకి వెళ్లి వెదురు తెచ్చుకునే హక్కు కల్పిస్తాం.అటవీ ఫలసాయం ద్వారా ఉపాధి పొందేందుకు గిరిజనులకు అవకాశం కల్పిస్తాం. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా గిరిజనులకు సబ్సిడీ రుణాలు అందజేస్తాం. గిరిజనులకు పోడు భూములు అప్పగిస్తాం.

# ఎస్సీలపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

పశ్చిమ గోదావరి జిల్లా చించినాడ దళితుల భూముల్లో మట్టి అక్రమ తవ్వకాలు, దళితులపై దాడులను ప్రస్తావిస్తూ టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు శనివారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి లేఖ రాశారు. తమ భూముల్లో అక్రమ తవ్వకాలపై పోరాటం చేస్తున్న దళితులపై దాడి చేసిన పోలీసుల పై చర్యలు తీసుకోవాలని లేఖలో ప్రధానంగా డిమాండ్ చేసిన ఆయన... వైసీపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, వారి అనుచరులే మట్టి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని ఆరోపించారు. "యలమంచిలి మండలం చించినాడ గ్రామానికి చెందిన దళితులు ఏనుగువానిలంక గ్రామంలో తమకు కేటాయించిన అసైన్డ్ భూముల్లో 60 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నారు. వైసీపీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద్‌రాజు, ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్ తమ అనుచరుల ద్వారా నిబంధనలకు విరుద్ధంగా దళితుల భూముల్లో మట్టి అక్రమ తవ్వకాలు చేస్తున్నారు. ఈ తవ్వకాలను నిరసిస్తూ 6వ తేదీన చించినాడ దళితులు నిరసనలకు దిగితే పోలీసులు వారిపై లాఠీ చార్జ్ చేశారు. శాంతియుత నిరసనలకు దిగిన వారిపై పోలీసులు బలప్రయోగం చేసి గాయాల పాలుచేశారు. ఈ లాఠీ చార్జ్ లో గాయపడిన వారికి సత్వర వైద్యం అంది%శీ%చకపోగా పోలీసులు బాధితులను కులంపేరుతో దారుణంగా దూషించారు. తీవ్ర గాయాలు అయిన వారిని పోలీసులు సమీపంలోని పాలకొల్లు ఆసుపత్రికి తరలించకుండా, దాదాపు 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. మెడికో లీగల్ కేసుగా వైద్యులు పోలీసులకు సమాచారం అందించినప్పటికీ, తీవ్ర గాయాలతో రక్తస్రావం అయిన బాధితుల నుండి



పోలీసులు ఎటువంటి వాంగ్మూలం తీసుకోలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఈ ఘటనపై మీరు ఈ క్రింది ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి ఉంది. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న దళితులపై పోలీసులు లాఠీచార్జి చేయాల్సిన అవసరం ఏంటి? నిరసన తెలుపుతున్న దళితులను పోలీసులు అక్రమంగా నిర్బంధించాల్సిన అవసరం ఏమిటి? సమీపంలో ఆసుపత్రులు అందుబాటులో ఉన్నప్పటికీ, గాయపడిన బాధితులను సంఘటన స్థలం నుండి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆసుపత్రికి తీసువెళ్లాల్సిన అవసరం ఏమిటి? గాయపడిన బాధితుల నుంచి నిబంధనల ప్రకారం వాంగ్మూలం తీసుకోవడంలో పోలీసులు ఎందుకు విఫలమయ్యారు?"

**అక్రమ తవ్వకాలను ప్రభుత్వం ఎందుకు అనుమతిస్తోంది?**

"ఈ ఘటనలో నిందితులను రక్షించడానికి ప్రభుత్వం ఎందుకు ప్రయత్నిస్తోంది? ఈ సందర్భంలో దళిత మహిళ రాపాక బొజ్జమ్మ ఛాతీపై పోలీసులు కాళ్లతో కొట్టడంతో తీవ్ర గాయాలతో ఆమె ఆసుపత్రి పాలయ్యింది. పోలీసులు అధికార పార్టీ గూండాల్లా ప్రవర్తిస్తున్న తీరు విస్మయం కలిగిస్తోంది. అక్రమ తవ్వకాలను అడ్డుకునే క్రమంలో 9వ తేదీ తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో మట్టిని తరలిస్తున్న 9 ట్రక్కులను స్థానికులు పట్టుకున్నారు. ఈ అక్రమ రవాణా పై పక్కా ఆధారాలు లభ్యమైనా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పైగా ప్రతి 10 మీటర్ల కు ఒక పోలీసును పెట్టి అక్రమ రవాణాకు సహాయం చేస్తున్నారు. పట్టపగలు జరుగుతున్న దోపిడీకి పోలీసులు అందిస్తున్న సహకారం పోలీసుల తీరును చాటి చెపుతోంది. నిబంధనలకు విరుద్ధంగా గోదావరి నది నుండి 200 మీటర్ల పరిధిలో తవ్వకాలు జరుపుతున్నారు. భారీ రవాణా వాహనాలు నది గట్టుపై ప్రయాణించడం వల్ల రివర్ బండ్ దెబ్బతింటుంది. మట్టి అక్రమ రవాణా కోసం కొన్ని చోట్ల ఏకంగా గ్రావెల్ రోడ్లను నిర్మించారు. దీనిపై హైకోర్టు స్టే ఆర్డర్ ఉన్నా ధిక్కరించి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. పేదల ఇళ్ల నిర్మాణం కోసం మట్టి తరలింపు అని చెపుతున్నా.... ఇక్కడ తవ్విన దాంట్లో 80 శాతం మట్టిని ఇతర ప్రాంతాలకు అక్రమంగా రవాణా చేస్తున్నారు. గోదావరి నది ఒడ్డున విచక్షణారహితంగా మట్టిని తవ్వడం, భారీ వాహనాలు వెళ్లడం వల్ల నది గట్టు ధ్వంసమైంది. గట్టు విధ్వంసం వల్ల ఆకస్మిక వరద ముప్పుకు అవకాశం ఉంది. ఈ మొత్తం ఘటనలో దళితులను గాయపరిచి, దుర్భాషలాడిన సంబంధిత పోలీసు అధికారులపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలి. అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిని తక్షణమే అరెస్టు చేయాలి. అక్రమ తవ్వకాలను వెంటనే నిలిపివేసి పర్యావరణాన్ని కాపాడాలి" అని చంద్రబాబు తన లేఖలో పేర్కొన్నారు.

చైతన్యరథం

# అక్కడ కరకట్ట కమల్.. ఇక్కడ కడప కమల్



కడప: కడప జిల్లా పరిషత్ ఛైర్మన్, కడప కమలాసన్ ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి రాజంపేట నియోజకవర్గంలో భూబకాసురుడిగా మారి ప్రత్యేక సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు. రాజంపేట మండల పరిధిలో 14 గ్రామాల పరిధిలో అంబేద్కర్ రాజ్యాంగానికి ఏమాత్రం విలువలేదు. ఇక్కడ ఏ అధికారి వచ్చినా ఆకేపాటి రాజ్యాంగాన్ని ఫాలో కావాల్సిందే. రాజంపేట మండల పరిధిలోని తన స్వస్థలమైన ఆకేపాడు, మందపల్లి, ఎస్ ఆర్ పురం గ్రామాల్లో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జాచేశాడు. రెవిన్యూ అధికారులను భయపెట్టి తమకు అనుకూలంగా రికార్డులు తారుమారు చేయడం, సహకరించని అధికారులను బెదిరించడం, మాట వినకపోతే బదిలీచేయడం ఆకేపాటికి వెన్నతో పెట్టిన విద్య. మందపల్లిలోని సర్వే నెం.553లో 100 ఎకరాలను ఆక్రమించి ఆకేపాటి ఎస్టేట్స్ పేరిట ప్రత్యేక సామ్రాజ్యాన్నే ఏర్పాటుచేసుకున్నారు. సర్వే నెం.553/1, 553/2, 553/3 లలో 15ఎకరాల్లో 30ఏళ్ల క్రితం ప్రభుత్వం నిరుపేదలకు ఇంటిస్థలాలు ఇచ్చింది. అందులో కొందరు ఇళ్లు కూడా నిర్మించుకున్నారు. ఆకేపాటి పేదలను ఆ కాలనీ నుంచి పంపించేసి, ఏకంగా అమర్నాథ్ రెడ్డి ఇంగ్లీషు మీడియం స్కూలు నడుపుతూ పేదలకు స్కూలుపెట్టి సేవ చేస్తున్నానని కలరింగ్ ఇస్తున్నాడు. మరికొంత ఆక్రమిత భూమిలో స్విమ్మింగ్ పూల్, గుర్రాలశాల, స్వారీ ప్రాంగణం ఏర్పాటు చేసుకున్నారు. కబ్జాల బాగోతంలో ఈయన అనంతపురం జిల్లా ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిని మించిపోయారు. ఆకేపాటి కబ్జాల పర్వంపై విలేకరుల సమావేశంలో ఆయన ఇచ్చే సమాధానం చూస్తే మతి పోతుంది. వందల ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించిన ఆకేపాటి... ఆ భూములు ఎవరైనా వచ్చి తమ భూమి ఆక్రమించావని అంటే ఇచ్చేస్తానంటూ విచిత్రమైన సమాధానం ఇస్తున్నారు.

## ఎవడి కష్టార్జితం ఆ భూములు?

ఆకేపాటి కబ్జాల బాగోతంపై పత్రికలు ఘోషించినా, ప్రతిపక్షాలు గొంతు చించుకున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. పైగా 20సంవత్సరాల క్రితం అడవిలా ఉన్న ఈ ప్రాంతాన్ని తమ కుటుంబం కష్టపడి వ్యవసాయ యోగ్యంగా తయారు చేసిందని చెబుతున్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా యువనేత నారా లోకేష్ రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం సభలో జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జునరెడ్డి కబ్జాల బాగోతం బయటపెట్టారు. గుమ్మడికాయల దొంగల మాదిరి వారిద్దరూ భుజాలు తడుముకుంటూ ప్రెస్ మీట్లు పెట్టి లోకేష్ పై నోరు పారేసుకున్నారు. రాజంపేట సొంత జాగీరుగా మార్చుకొని కబ్జాల బాగోతానికి తెరలేపిన అమర్నాథ్ రెడ్డి, మల్లిఖార్జునరెడ్డి ఎంత గొంతు చించుకున్నా నిజం అబద్ధమైపోదు. వారిద్దరి భూకబ్జాలకు సంబంధించిన మరిన్ని ఆధారాలను త్వరలో బయటపెట్టేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉంది.








## గ్రామకంఠం భూములనూ మింగేసిన ఆకేపాటి

రాజంపేట మండలం ఎస్ఆర్ పురం సర్వే నెం.72లోని గ్రామకంఠం భూమి 30ఎకరాలను అమర్నాథ్ రెడ్డి కబ్జాచేసి, పైరు పెట్టుకున్నారు. సర్వే నెం. 36లో గల 600 ఎకరాలను కొట్టేసేందుకు సబ్ డివిజన్ చేయించి, 100 ఎకరాల్లో ప్రస్తుతం పైరుపెట్టారు. రాజంపేట మండలం ఆకేపాడు రెవిన్యూ పరిధిలో ప్రభుత్వ భూమి సర్వే నెం.1276 నుంచి 1390వరకు 2018లో సబ్ డివిజన్ చేసి పేదలకు పట్టాలుగా అందజేయాలని నిర్ణయించింది. అయితే 2019లో ప్రభుత్వం మారిన తర్వాత పై సర్వే నెంబర్లలోని 500 ఎకరాల భూమిని జడ్ పీ ఛైర్మన్ ఆకేపాటి తమ అధీనంలోకి తీసుకున్నాడు. ఈ భూమిని కలెక్టర్ నేతృత్వంలోని కమిటీ ద్వారా తమ బినామీలకు అప్పగించి, భారీఎత్తున స్వాహా చేసేందుకు స్కెచ్ వేశాడు. ప్రస్తుతం ఈ భూములన్నీ ఆకేపాటి అధీనంలోనే ఉన్నా రెవిన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. ఆకేపాడు రెవిన్యూ పరిధిలోని సర్వే నెం.1242 నుంచి 1252వరకు 80ఎకరాలను ఆక్రమించి ఆకేపాటి కుటుంబసభ్యుల పేరిట ఆన్‌లైన్ చేయించుకున్నారు. సర్వేనెం. 1034 పరిధిలోని 50ఎకరాల కొండ పోరంబోకును ఆక్రమించి ఫెన్సింగ్ వేసి, కొట్టేయడానికి వీలుగా సబ్ డివిజన్ చేయించి రెడీగా ఉంచారు.



చైతన్యరథం

# రాజంపేట కేంద్రంగా మేడా కుటుంబం భారీ దోపిడీ

- నీ ధనదాహానికి అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోవడం నిజం కాదా?
- ఇసుక దోపిడి కారణంగానే 33 మంది చనిపోయారు... ఆయా కుటుంబాలకు ఏం న్యాయం చేశావు?
- నీ అరాచకాన్ని ప్రశ్నిస్తే బూతులు తిడతవా?
- మీ కుటుంబ అవినీతి గురించి లోకేష్ చెప్పింది 5 శాతమే... 95 శాతం ఇంకా చెప్పలేదు
- 2024 ఎన్నికల తర్వాత మేడా కుటుంబం రాజంపేట నియోజకవర్గంలో కనిపించదు
- రాజంపేట టీడీపీ ఇన్‌ఛార్జ్ బత్యాల చెంగల్రాయుడు, టీడీపీ అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాశ్





మల్లిఖార్జున్‌రెడ్డి నోరు నీకేకాదు.. మాకు ఉంది. మేం కూడా బూతులు మాట్లాడగలం. చేతనైతే, దమ్ముంటే నీపై నీ పార్టీ కార్యకర్తలు, నేతలు చేస్తున్న అవినీతి ఆరోపణలకు సమాధానం చెప్పు.

నీ భూ ఆక్రమణలు, ఇసుకదందాపై రాజంపేట నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పు.

4 ఏళ్లలో నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేశావోచెప్పు?

నీ ఇసుకదోపిడీతో అన్నమయ్యప్రాజెక్ట్ గేట్లు కొట్టుకుపోయి, వరదకు 33మందిచనిపోతే, వారి కుటుంబాలకు ఏంన్యాయంచేశావో చెప్పు?

నువ్వు, మీ ముఖ్యమంత్రి సంవత్సరం గడిచినా మృతుల కుటుంబాలకు ఎందుకు న్యాయం చేయలేకపోయారు?

"యువగళంపాదయాత్రలో భాగంగా రాజంపేట ఎమ్మెల్యే మల్లిఖార్జునరెడ్డి అవినీతిని ఆధా రాలతోసహా టీడీపీ జాతీయప్రధానకార్యదర్శి నారాలోకేశ్ బయట పెడితే, చేతగాని వైసీపీ ఎమ్మెల్యే పిచ్చికూతలు కూస్తున్నాడు.

గౌరవశాసనసభ్యులు మల్లిఖార్జున రెడ్డిని అందరూ చేతగాని వాడు అంటుంటే ఏమో అనుకు న్నాంకానీ, ఆయనబాగోతాలు చూస్తే నిజమేననిపిస్తోంది. తన గెలుపు కోసం పనిచేసిన సిద్ధార్థ గౌడ అనే వైసీపీ కార్యకర్తే, మల్లిఖార్జునరెడ్డి అవినీతి, చేతగానితనంపై సోషల్ మీడియాలో వీడియోలు పెట్టాడు. అతను వీడియోలుపెట్టాడని మల్లిఖార్జునరెడ్డి అతనింటిపైకి పోలీసుల్ని పంపాడు.

టీడీపీప్రభుత్వంలో రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి రూ.900కోట్లు ఖర్చుచేశానని గర్వంగా చెప్పుకున్న మల్లిఖార్జున్‌రెడ్డి, జగన్ ప్రభుత్వంలో ఎన్ని కోట్లు ఖర్చుపెట్టాడో ఎందుకు చెప్పుకోలేకపోతున్నాడు?

పార్లమెంట్ కేంద్రాల్ని జిల్లాకేంద్రాలుగామారిస్తే, రాజంపేటను జిల్లాకేంద్రం చేసుకోలేని చేత గాని వ్యక్తి మల్లిఖార్జున్ రెడ్డి. అన్ని పార్లమెంట్ కేంద్రాల్లో మెడికల్ కాలేజీలు కడుతున్నట్లు వై సీపీప్రభుత్వం డబ్బాలు కొడుతుంటే, రాజంపేటలో ఎందుకు మెడికల్ కాలేజీ నిర్మాణం ఊసు లేదో ఎమ్మెల్యేచెప్పాలి. మల్లిఖార్జున్ రెడ్డి ధనదాహానికి, ఇసుకదోపిడీకి అన్నమయ్యప్రాజెక్ట్ గేట్లు కొట్టుకుపోయి 33మందిచనిపోతే, వారికుటుంబాలను ఇంతవరకు ఆదుకోలేని చేతగాని దద్దమ్మ ఈ ఎమ్మెల్యే ప్రాజెక్ట్ గేట్లుకొట్టుకపోయి వరదధాటికి ఇళ్లుకొట్టుకుపోయి, జనం చని పోతే, ముఖ్యమంత్రి వచ్చి తూతూ మంత్రంగా హామీలిచ్చి వెళ్లిపోయాడు. ఆహామీల్లో ఒక్క దాన్నికూడా చేతగాని మల్లిఖార్జునరెడ్డి ఇంతవరకు నెరవేర్చలేకపోయాడు. మల్లిఖార్జున రెడ్డి టీడీపీలో ఉన్నప్పుడు, రాజంపేట నియోజకవర్గం అభివృద్ధికి రూ.900 కోట్లు ఖర్చుపెట్టినట్లు కరపత్రాలు, ఫ్లెక్సీలు వేశాడు. గర్వంగా ప్రజలకు తానుఇదిచేశానని చెప్పుకున్నాడు. మరి ఇప్పుడు వైసీపీలో ఎమ్మెల్యేగా ఉండి, ఈ 4ఏళ్లలో రాజంపేటకు ఏంచేశాడో ఎందుకు చెప్పుకోలేకపోతున్నాడు? ప్రజలకు, నియోజకవర్గానికి ఇది చేశానని మల్లిఖార్జునరెడ్డి చెప్పగలడా? మల్లిఖార్జున్ రెడ్డి చేతగానితనం, అవినీతిపై వైసీపీనేతలు, కార్యకర్తలు కరపత్రాలు, బ్యానర్లు వేస్తున్నారు. వారిప్రచారంపై మేడా ఏంసమాధానంచెబుతాడు?

వార్డ్ మెంబర్ గా గెలవలేని మల్లిఖార్జున్ రెడ్డిని ఎమ్మెల్యేని చేసిందే టీడీపీ. లోకేశ్‌తో మాట్లాడటానికి మల్లిఖార్జున్ రెడ్డి ఆయనచుట్టూ ఎన్నిసార్లోతిరిగాడు.

లోకేశ్ గారి గెలుపుఓటములపై మాట్లాడుతున్న చేతగాని మల్లిఖార్జున్ రెడ్డి.. ఒక్క విషయం గుర్తుంచుకో. కాంగ్రెస్ పార్టీతరఫున ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయిననిన్ను ఎమ్మెల్యేని చేసింది తెలుగుదేశంపార్టీనే. వార్డ్ మెంబర్‌గా కూడా గెలవలేని నువ్వు ఎమ్మెల్యేవి అయ్యా వంటే, అది చంద్రబాబు దయతోనేనని గుర్తుంచుకో. నువ్వేమీ జాతీయ నాయకుడిలా ఫీల్ అవ్వకు మల్లిఖార్జున్ రెడ్డి. లోకేశ్ గారురాసిస్తే రాజకీయవిమర్శలు చేయడు మల్లిఖార్జున్ రెడ్డి. లోకేశ్‌తో మాట్లాడటానికి ఆయన చుట్టూ, ఆయనపీఏ చుట్టూ ఎన్నిసార్లు తిరిగావో, ఎంతలా పడిగాపులు పడ్డావో మర్చిపోయావా మల్లిఖార్జున్‌రెడ్డి?

మల్లిఖార్జున్ రెడ్డి, అతని సోదరుడు, వారి కుటుంబం రాజంపేట నియోజకవర్గాన్ని తమదోపి డీకేంద్రంగా మార్చుకుంది. 2024ఎన్నికల తర్వాత మేడాకుటుంబం రాజంపేట నియోజకవర్గంలో కనిపించదు.

నువ్వు, మీ పార్టీ జడ్పీటీసీకలిసి ఆకేపాడులో ఎన్ని వందల ఎకరాల ప్రభుత్వభూమిని కాజేశారో ఆధారాలతోసహా నిరూపించడానికి తాముసిద్ధం. మల్లిఖార్జున్ రెడ్డి భూములున్న ప్రాంతానికి వస్తాడా? నీ భూముల ఆక్రమణను మేంనిరూపిస్తే నువ్వు రాజకీయ సన్యాసం చేస్తావా మల్లిఖార్జున్ రెడ్డి? పోలిగ్రామంలో మల్లిఖార్జున్ రెడ్డి అనుచరుడు సుబ్బారెడ్డి 30ఎకరాల భూమిని వెంచర్‌గామార్చి అమ్మేయడానికి ప్రయత్నిస్తే, టీడీపీనేతలు అడ్డుకోలే దా? కలెక్టర్ వచ్చి మీబాగోతాన్ని అడ్డుకోలేదా? ఆ 30ఎకరాలు కొట్టేయడానికి మీకు అడ్డొ చ్చిన సురేశ్ అనేయువకుడిని వేధించివేధించి, చివరకు చనిపోయేలా చేసింది నిజంకాదా? 'ఔరా ఆకేపాటిఎస్టేట్', 'కొండనుమింగిన అనకొండ' అనేపేర్లతో పత్రికల్లో వచ్చిన కథనాలపై ఏంసమాధానంచెబుతావు, ఎప్పుడురాజకీయ సన్యాసం తీసుకుంటావు మల్లిఖార్జున్ రెడ్డి? మల్లిఖార్జున్ రెడ్డి అతనిసోదరుడు, వారి కుటుంబం రాజంపేట నియోజకవర్గాన్ని తమ దోపిడీ కేంద్రంగా మార్చుకున్నది నిజంకాదా? ఇలా ఒక్కో విషయంపై లోకేశ్ తనను నిలదీశాడన్న అక్కసుతో మల్లిఖార్జున్ రెడ్డి నోటికిపనిచెబితే, ఆయనకంటే ఎక్కువగా తాము బూతులు మాట్లాడగలం. నీ టైమ్ అయిపోయింది మల్లిఖార్జున్ రెడ్డి. 2024 ఎన్నికల తర్వాత మేడా కుటుంబం రాజంపేట నియోజవర్గంలో కనిపించదు."

మల్లిఖార్జున్‌రెడ్డి అవినీతిగురించి లోకేశ్ చెప్పింది 5శాతమే. మిగిలిన 95శాతం అవినీతిని ఆధారాలతో నిరూపించడానికి నేను సిద్ధం. ప్రజలసమక్షంలో బహిరంగ చర్చకు వచ్చే దమ్ము, ధైర్యం మేడాకు ఉన్నాయా?
: బత్యాల చెంగల్రాయుడు

"సిద్ధవటం బహిరంగసభలో లోకేశ్ చేసిన ఛాలెంజ్‌పై, స్పందించలేని దద్దమ్మ మల్లిఖార్జున్ రెడ్డి. అతను టీడీపీఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రాజంపేట నియోజకవర్గం అభివృద్ధికి రూ.1500 కోట్లు వెచ్చించాని పుస్తకాలు ముద్రించి, ఆ పుస్తకాల్ని తన తల్లిగారికి అంకిత మిచ్చాడు. ప్రభుత్వసొమ్ముతో జరిగిన అభివృద్ధిని తన డబ్బుతో తానుచేసినట్లు చెప్పుకున్నాడు. టీడీపీ నుంచి వైసీపీలోకి వెళ్తూ, గంజాయివనం నుంచి తులసివనంలోకి వెళుతున్నట్లు చెప్పుకున్నాడు. 4ఏళ్లుగా తులసివనంలోఉన్న మల్లిఖార్జున్‌రెడ్డి, రాజంపేట నియోజకవర్గానికి ఏం చేశాడో చెప్పాలి. నియోజక వర్గాన్ని మండలాలవారీగా పంచుకున్న మేడా కుటుంబం, భూములు ఇసుకదోపిడీ, ప్రభుత్వఆస్తుల కైంకర్యంలో మునిగితేలుతోంది. సొంత ఆస్తులమాదిరి ప్రభుత్వ ఆస్తుల్ని అమ్మేశారు. మేడా అతని కుటుంబం చేసిన అవినీతిని ఎక్కడైనా నిరూపించడానికి తాను సిద్ధం. నందలూరు మండలకేంద్రంలో మల్లిఖార్జున్ రెడ్డిని ఒకదళితమహిళ చిత్తుచిత్తుగా ఓడించింది. మహిళచేతిలో ఓటమిపాలైన నువ్వు, లోకేశ్ గారి ఓటమి గురించి మాట్లాడ తావా? సిగ్గుందా మల్లిఖార్జున్ రెడ్డి? రాజంపేట మున్సిపల్ ఎన్నికల్లో గెలవడంకోసం 500 మందిపోలీసుల్నిమేడా రంగంలోకి దింపాడు. మేడా ఎన్నిఅరాచకాలు చేసినా, టీడీపీ 4 వార్డులు గెలిచింది. 11 వార్డుల్లో వైసీపీతో పోటీపడి ఎక్కువ మెజారిటీ సాధించింది. మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ 9మంది మైనారిటీలను బరిలో దింపింది.

అన్నమయ్య డ్యామ్ ఎందుకు తెగిపోయిందో మల్లిఖార్జున్ రెడ్డి సమాధానంచెప్పాలి. వరదను బయటకు వదలకుండా గేట్లు మూసే యబట్టే డ్యామ్ తెగిపోయింది. వ్యక్తి తప్పిదం వల్లనే డ్యామ్ కొట్టుకు పోయిందని పార్లమెంట్ సాక్షిగా కేంద్రమంత్రి సమాధానం చెప్పలేదా? కేంద్రప్రభుత్వం మల్లిఖార్జున్‌రెడ్డి చేతగానితనాన్ని బయటపెట్టినా ఎమ్మెల్యేపదవికి రాజీనామాచేయలేదు. నందలూరు మండలంలో, రాజంపేటలో గతంలో పలు రైళ్లకు హాల్టింగ్ ఉండేది. మల్లిఖార్జు న్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక ఆ రైళ్లుఏవీ ఆగడంలేదు. దాంతో చెన్నై, ఇతర ప్రాంతాలకువెళ్లే ప్రజలుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య పరిష్కారానికి రైల్వేఅధికారులతో మాట్లాడే సమయం మల్లిఖార్జున్‌రెడ్డికి లేకుండా పోయింది.

మల్లిఖార్జున్ రెడ్డి అవినీతిగురించి లోకేశ్ చెప్పింది కేవలం 5శాతమే. మిగిలిన 95శాతం అవినీతిని ఆధారాలతో ప్రజలముందు నిరూపించడానికి నేను సిద్ధం. నాతో బహిరంగచర్చకు వచ్చే దమ్ము, ధైర్యం ఎమ్మెల్యేకి ఉన్నాయా?

మల్లిఖార్జున్ రెడ్డి, అతనికుటుంబ అవినీతిగురించి లోకేశ్ గారు చెప్పింది కేవలం 5శాతమే. మిగిలిన 95శాతం అవినీతిని బయటపెట్టడానికి నేనుసిద్ధంగా ఉన్నాను. మల్లిఖార్జున్ రెడ్డి బహిరంగచర్చకువస్తే, ప్రజల ముందే అతని అవినీతిబాగోతాన్ని నిరూపిస్తానని సవాల్ చేస్తున్నా. నాసవాల్ స్వీకరించే దమ్ము, ధైర్యం ఎమ్మెల్యేకి ఉందా? రాజంపేట నియోజకవర్గ కేంద్రానికి, మున్సిపాలిటీకి 4ఏళ్లలో రూపాయి నిధులు తీసుకురాలేని అసమర్థుడు మేడా. మున్సిపల్ సిబ్బందికి, కార్మికులకు సక్రమంగా జీతాలు అందడంలేదు. టీడీపీప్రభుత్వంలో నియోజకవర్గఅభివృద్ధికి డబ్బులొచ్చాయి..ఇప్పుడేమీ రావడంలేదని తనసన్నిహితుల వద్ద వాపోయిన మేడా, ఆయన కుటుంబసభ్యుల్ని దొడ్డిదారిన టీడీపీలోకి పంపే ప్రయత్నాలు చేస్తున్నాడు. తనకుటుంబంలోని వారందరికీ పదవులుకావాలని డిమాండ్ చేస్తూ టీడీపీతో మంతనాలు జరుపుతోంది నిజంకాదా? మల్లిఖార్జున్ రెడ్డి అవినీతిని పిన్ టు పిన్ ఆధారాలతో సహా నిరూపిస్తాను. నియోజకవర్గంలోని ప్రధానపట్టణాలు, మండల కేంద్రాల్లో ఈ 4ఏళ్లలో జరిగిన అభివృద్ధి శూన్యం. రాజంపేట పార్లమెంట్ ను జిల్లాకేంద్రంగా మార్చుకోలేని అసమర్థుడు మల్లిఖార్జున్ రెడ్డి. పార్లమెంట్ కేంద్రానికి మెడికల్ కాలేజీ తెప్పించుకోలేని చేతగానిదద్ద మ్మ. టిడ్కోఇళ్లను పేదలకుఇస్తానని చెప్పి ఒక్కొక్కరి నుంచి రూ.12 వేల నుంచి రూ.25వేల వరకు మల్లిఖార్జున్‌రెడ్డి వసూలు చేశాడు. ముఖ్యమంత్రి అయ్యాక జగన్మోహన్ రెడ్డి రాజంపేట, కోడూరు, బద్వేల్ నియోజకవర్గాలకు రూపాయి ఇచ్చిందిలేదు."

చైతన్యరథం

# ఎన్జీవో సంఘ నాయకులు భజన బృందంగా మారారు

- సీఎం జగన్ ఉద్యోగులకు చేసిందేంటి?
- మీ స్వార్థం కోసం లక్షలాది మంది ఉద్యోగుల్ని మోసం చేయడానికి సిగ్గనిపించటం లేదా?
- సయ్యద్ రఫీ



ఉద్యోగులకు అనేక హామీలిచ్చి మోసం చేసిన సీఎం జగన్ ని ఉద్యోగ సంఘ నాయకులు కీర్తించటం సిగ్గుచేటని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ మండిపడ్డారు. శనివారం నాడు మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ సంఘ నాయకులు భజన బృందంగా మారారు. ఉద్యోగులకు ఏం మేలు చేశారని సీఎంని ఉద్యోగ సంఘ నాయకులు కీర్తిస్తున్నారు. 23 శాతం ఫిట్ మెంట్ ఇవ్వటం గొప్పా? 10 వ తేదీ దాటినా జీతాలు, ఫించన్లు ఇచ్చే పరిస్థితి లేదు. మీ స్వార్థం కోసం లక్షలాది మంది ఉద్యోగుల్ని మోసం చేయడానికి సిగ్గనిపించటం లేదా? ఉద్యోగ సంఘ నాయకులతో తీరును ప్రజలు అసహ్యించుకుంటున్నారు. గతంలో ప్రకటించిన డీఎ కార్యరూపం దాల్చలేదు, నాలుగేళ్లకు 16 విడతలుగా ఎరియర్స్ ఇస్తామంటే నమ్మి సీఎంని పొగుడుతున్నారంటే, పాలాభిషేకాలు చేస్తున్నారంటే చూడడానికి మాకే సిగ్గుగా ఉంది. ఉద్యోగ సంఘ నాయకులకు సిగ్గనిపించటం లేదా? సీపీఎస్ కి బదులు ఓపీఎస్ తప్ప జీపీఎస్ వద్దన్నవాళ్లు దాని గురించి ఎందుకు మాట్లాడటం లేదు? ఇన్ని డబ్బులు ఎక్కడ నుంచి తీసుకొస్తున్నారో అర్థం కావటం లేదంటూ బండి శ్రీనివాసరావు సీఎంని పొగుడుతున్నారు. మద్యంపై వచ్చే ఆదాయం, ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టి రుణాలు తెస్తున్న సంగతి వీళ్లకి తెలియదా? జీపీఎస్ నిధులు రూ.2 వేల కోట్లు లాక్కున్నారని ఉద్యోగ సంఘ నాయకులే చెప్పారు. నాడు పెడబొబ్బలు పెట్టిన బొప్పరాజు నేడు భజన చేయటం సిగ్గుచేటు. సీఎం ఏ చేసినా వెంకట్రామిరెడ్డి పెద్ద భజన చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు 43 శాతం ఫిట్ మెంట్ ఇస్తే ఏం గొప్ప అన్న సూర్యనారాయణ ఇప్పుడు నోరు మెదపటం లేదు, బయటకు ఎందుకు రావటం లేదు? 23 శాతం ఫిటమెంట్ ఆయన ఎందుకు మాట్లాడటం లేదు? వాళ్ల పొగడ్తలు చూసి ముఖ్యమంత్రి సైతం సిగ్గుపడుతున్నారు. ఎందుకంటే ఉద్యోగులకు తాను చేసిందేమీ లేదని ఆయనకూ తెలుసు. ఎన్నికల ముందు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందర్నీ రెగ్యులైజ్ చేస్తామని నేడు కేవలం 10 వేల మందినే రెగ్యులైజ్ చేయటం ఏంటి? మిగిలిన వాళ్లు ఏం పాపం చేశారు? 12 వ పీర్సీ ఇస్తామన్నందుకు చంకలు గుద్దుకుంటున్నారు. 11 వ పీర్సీ రిపోర్ట్ చూపించమని ఆందోళన చేసినా ఇంతవరకు ప్రభుత్వం దాన్ని బయటపెట్టలేదు. నాడు చంద్రబాబు నాయుడు 64 జీవోలిచ్చి ఉద్యోగులు ఏం అడిగితే అది చేశారు. కానీ నేడు వైసీపీ పాలనలో ఉద్యోగులకు ఒక్క రూపాయి అదనపు ప్రయోజనం జరిగిందా? రెగ్యులైజ్, కాంట్రాక్టు ఉద్యోగులకు రూ. 35 కోట్లు బకాయిలు చెల్లించాలి. ఇళ్ల స్థలాలు ఇస్తామని ఒక్కరికైనా ఒక్క సెంటు భూమి ఇచ్చారా? తోటి ఉద్యోగుల్ని జైల్లో పెడితే సంతోషిస్తున్నారు. నాడు నేడు పేరుతో కమీషన్లు దండుకోవటం జరిగిన అభివృద్ధి శూన్యం. ప్రవీణ్ ప్రకాశ్ లాంటి వ్యక్తులు టీచర్లను వేధిస్తున్నారు. ఈ ఏడాది 2 లక్షల మంది విద్యార్థులు డ్రాప్ అవుట్ అయ్యారు. చంద్రబాబు నాయుడు పాలన జగన్ పాలన ఉద్యోగులు బేరీజు వేసుకోవాలి. ఉద్యోగ సంఘ నాయకులు ప్రభుత్వ పెద్దలు ఇచ్చే టీ బిస్కెట్లు తిని తాగి జీహుజూర్ అనటం సిగ్గుచేటు. అసలు ఉద్యోగ సంఘ నాయకులుగా చెప్పుకోవడానికి మీకు అర్హత ఉందా?

ఇప్పటికైనా బీరాలు పలకటం మాని తమ చేతకాని తనాన్ని ఉద్యోగ సంఘ నాయకులు ఒప్పుకోవాలని సయ్యద్ రఫీ అన్నారు.

## CPS, GPS, OPS ప్రధాన వ్యత్యాసాలు

| Content | CPS | GPS | OPS |
|---|---|---|---|
| పెన్షన్ నిర్ణయించేది | షేర్ మార్కెట్ | చెప్పలేము | ప్రభుత్వం |
| పెన్షన్ గ్యారెంటీ | ఉండదు | ఉండదు | ఉంటుంది |
| మానసిక, భౌతిక వికలాంగులు, విడో పిల్లాలకు పెన్షన్ | ఉండదు | ఉండదు | ఉంటుంది |
| పీఆర్సీ | ఉండదు | ఉండదు | వర్తించును |
| డీఏ సౌకర్యం | ఉండదు | ఉండదు | వర్తించును |
| హెల్త్ కార్డు | ఉండదు | ఉండదు | వర్తించును |
| క్వాంటమ్ పెన్షన్ | ఉండదు | ఉండదు | వర్తించును |
| ఉద్యోగి దామాషా పెన్షన్ | చెల్లించాలి | చెల్లించాలి | అవసరం లేదు |
| పీ.ఎఫ్ అర్హత, లోన్ సౌకర్యం | అవకాశం | అవకాశం లేదు | అవకాశం ఉంది |
| కమ్యుటేషన్ | ఉండదు | ఉండదు | ఉంటుంది |
| మంత్లీ పెన్షన్ అమౌంట్ | చెప్పలేము | ఫిక్సిడ్ అమౌంట్ | బేసిక్ లో 50% |
| రిటైర్మెంట్ బెనిఫిట్స్ పై ఆదాయపన్ను | 30% IT+ సర్ ఛార్జ్ | 30% IT + సర్ ఛార్జ్ | No Tax |
| అంత్యక్రియల ఖర్చులు | ఉండదు | ఉండదు | రూ.25,000 |

### పెరిగిన కరెంటు చార్జీలకు నిరసనగా టీడీపీ ఆధ్వర్యంలో

# రాష్ట్ర వ్యాప్తంగా పత్రికా సమావేశాలు

పత్రికా సమావేశాలు నిర్వహించిన టీడీపీ అసెంబ్లీ ఇన్‌చార్జ్‌లు

రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారుల బాధలు వర్ణనాతీతంగా తయారయ్యాయని, ఓ వైపు విద్యుత్ కోతలు, మరో వైపు విద్యుత్ బిల్లుల బాదుడుతో ఉక్కిరి బిక్కిరౌతున్నారని రాష్ట్ర వ్యాప్తంగా తెదేపా ఇంఛార్జ్ లు వైకాపా ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. నాలుగేళ్లలో 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి, డిస్కంల పేరుతో అప్పులు తెచ్చి రూ.57 వేల కోట్లు భారాలు మోపిన జగన్ రెడ్డి ఇప్పుడు తాజాగా ఇంధన సర్దుబాటు ఛార్జీలను ఏనెలకానెల వేస్తూ మరింత భారం మోపుతున్నారు. చంద్రబాబు నాయుడు స్థాపించిన అతి తక్కువ రేటుకు వచ్చే సోలార్, విండ్ విద్యుత్ ఒప్పందాలను రద్దుచేసి జగన్ రెడ్డి ప్రభుత్వం కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్ లో అధిక ధరల పెట్టి రూ.12 వేల కోట్లకు విద్యుత్ కొనుగోళ్లు చేసి ఆ భారాలను ప్రజలపై మోపారు. షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ నుండి రూ.60వేలు విలువ చేసే ట్రాన్స్ ఫార్మర్ లను లక్షా 30 వేలకు కొనుగోలు చేసి ప్రజాధనాన్ని బినామీలకు దోచిపెట్టారు. నాసిరకం పరికరాల వల్లే ఇటీవల వీ.టీ.పీఎస్ థర్మల్ ప్లాంట్ లో బ్రేక్ డౌన్ సంభవించింది. బ్రేక్ డైన్ లను ప్రక్కదారి పట్టించేందుకు అసలు కారణాలను ప్రక్కన పెట్టి సాంకేతిక లోపంగా కలరింగ్ ఇస్తున్నారు. హిందుజా నుండి హైదరాబాద్ లోని 11 ఎకరాలు కొట్టేసి క్విడ్ ప్రోకోగా వారికి డిస్కంల ద్వారా రూ.2,800 కోట్ల ప్రజాధనాన్ని కట్టబెట్టి సొంతలాభం చూసుకున్నారు. రూ.18 వేల స్మార్ట్ మీటర్ ను రూ.30 వేలకు కొనుగోలు చేసి రూ.12 వేల కోట్లు కమీషన్ కొట్టేసేందుకు కుట్ర చేస్తున్నారు.

2014 లో 22.5 మి.యూ లోటుతో నవ్యాంధ్రప్రదేశ్ ప్రస్తానం మొదలైంది. నాడు పట్టణాల్లో 8 గం., గ్రామాల్లో 12 గం. కరెంటు కోతలు వుండేవి. 2014 లో 9 వేల మె.వా ను 2018 నాటికి 19,080 మెగావాట్లకు పెంచి మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చాం. ఇతర రాష్ట్రాలకు అమ్మే స్థాయికి ఎదిగాం. విద్యుత్ వినియోగదారులపై ఎటువంటి ఛార్జీలు పెంచలేదు. సౌర, పవన విద్యుత్ రంగంలో రూ.36 వేల కోట్ల పెట్టుబడులు పెట్టి, 4 అల్ట్రా మెగా సోలార్ పార్కులు(అనంతపురం-2, కడప, కర్నూలు) ఏర్పాటు చేశాం. రాయలసీమలో 13 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. నాడు దేశంలోనే మొట్ట మొదటిసారిగా, ఆసియాలోనే అతిపెద్ద అల్ట్రా మెగా సోలార్ పవర్ ప్లాంట్ ను(1000MW) కర్నూలులో స్థాపించాం. నాలుగేళ్లలో జగన్ రెడ్డి 1 యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి చేయలేదు. సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిలో జగన్ చేసింది సున్నా. సోలార్ పార్కులపై దాడులు చేయించారు. పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ప్రకటించారు. కరెంట్ కోతలు పెంచారు. విద్యుత్ రంగం కుదేలు చేశారు. టిడిపి ఐదేళ్లలో 36 లక్షల గృహ విద్యుత్ కనెక్షన్లు ఇస్తే జగన్ రెడ్డి నాలుగేళ్లలో కేవలం 8 లక్షలు మాత్రమే ఇచ్చారు. టిడిపి ఐదేళ్లలో 3.26 లక్షల మోటార్ కనెక్షన్లు ఇస్తే జగన్ రెడ్డి కేవలం లక్షా 17 వేలు ఇచ్చారు. చంద్రబాబు ఏర్పాటు చేసిన విద్యుత్ ప్లాంట్లను సరిగా వినియోగించుకుని ఉంటే ఈ బాధలు ఉండేవి. జగన్ రెడ్డికి పాలన చేతగాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ రంగం సంక్షోభంలో పడిందన్నారు.

చైతన్యరథం

# స్మార్ట్ మీటర్ల పేరుతో జగన్‌రెడ్డి నయా దోపిడీ

- స్మార్ట్ మీటర్ల పేరుతో రైతుల మెడలకు ఉరితాళ్లు బిగిస్తున్న జగన్‌రెడ్డి
- టెండర్లలో అధికధరకోట్ చేయించి రూ.9 వేల కోట్లు కొట్టేయడానికి సిద్ధమయ్యాడు
- అన్ని రాష్ట్రాలు ఒక్కో స్మార్ట్ మీటర్ ధర రూ.10వేలు ఉంటే... జగన్ మాత్రం రూ.37వేలు పెట్టాడు
- షిరిడీసాయిఎలక్ట్రికల్స్ కు దోచిపెట్టడానికి ప్రజల్ని రాబందుల్లా పీక్కుతింటున్నాడు
- స్మార్ట్ మీటర్ల టెండర్ ప్రక్రియ పారదర్శకంగా జరిగితే వివరాలు ఎందుకు బయటపెట్టరు?
- టెండర్లన్నీ నిబంధనలప్రకారమే వేస్తే, ఎల్-1, ఎల్-2 ఎవరు? ఏసంస్థ ఎంత కోట్ చేసిందనే వివరాల్ని ఎందుకు దాస్తున్నారు?
- మూడురోజుల్లో ముఖ్యమంత్రి స్మార్ట్ మీటర్ల టెండర్ల వివరాలు ప్రజలముందు ఉంచాలి
- అది చేతగాకపోతే 9వేల కోట్ల దోపిడీ చేస్తున్నట్లు అంగీకరించాలి
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జీ.వీ రెడ్డి

స్మార్ట్ మీటర్లపేరుతో భారతదేశంలో ఎక్కడా లేని విధంగా జగన్ ప్రభుత్వం పెద్ద కుంభకోణానికి తెరలేపిందని, పాలనలో పారదర్శకత, నిజాయితీ ఉండాలని పైకి చెప్పే ముఖ్యమంత్రి, రైతులమోటార్లకు, గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించే నెపంతో వేలకోట్లు కొట్టేయడానికి సిద్ధమ య్యాడని, దేశమంతా స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తుంటే, వాటివల్ల మేలుజరుగుతుందని జగన్, అతనిప్రభుత్వం చెప్పడం సిగ్గుచేటని టీడీపీ జాతీయఅధికారప్రతినిధి జీ.వీ.రెడ్డి స్పష్టంచేశారు.

తన నివాసం నుంచి శనివారం ఆయన జూమ్ ద్వారా విలేకరులతో మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే క్లుప్తంగా మీకోసం...!

" బీజేపీపాలిత రాష్ట్రాలుకూడా నిర్మోహమాటంగా వ్యతిరేకించిన స్మార్ట్ మీటర్లు జగన్‌కు ఎందుకు ముద్దుఅయ్యాయి? వ్యవసాయమోటార్లకు మీటర్లు పెడతాన ని చెప్పి, కేంద్రప్రభుత్వ అనుమతితో జగన్ ప్రభుత్వం రూ.5వేలకోట్ల అప్పుతెచ్చి ఆసొమ్ముని ఇష్టానుసారం దుబారాచేసింది. కేంద్రఒత్తిడితో ఇప్పుడు గత్యంతరం లేక రైతులు వినియోగించే విద్యుత్‌కు లెక్కకట్టడానికి మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెడుతున్నారు. రైతులకు ఇచ్చే విద్యుత్ సబ్సిడీని ప్రభుత్వమే బ్యాంక్ ఖాతాల్లో జమచేస్తుందని మాయమాటలుచెబుతూ, రైతుల్ని ఒప్పించేప్రయత్నాలు చేస్తున్నారు. కానీ జగన్ ప్రభుత్వం చేస్తున్న కుట్రఏమిటంటే, రైతులకు ఉచిత విద్యుత్ లేకుండా చేయడం. దానికోసమే వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెట్టడానికి సిద్ధమయ్యారు.

రాష్ట్రంలోని వ్యవసాయమోటార్లకు స్మార్ట్ మీటర్లు పెట్టడానికి అయ్యేఖర్చు రూ.2వేలకోట్లు. ప్రభుత్వం



షిరిడీసాయిసంస్థకోసం నిర్ణయించినధర రూ.6,800కోట్లు. మిగిలిన రూ.4,800కోట్లు జగన్ ఖజానాకి వెళ్తున్నాయా?

రాష్ట్రవ్యాప్తంగా 18,58,000 వ్యవసాయమోటార్లు ఉన్నాయి. వాటన్నింటికీ స్మార్ట్ మీటర్లు బిగించడంకోసం ప్రభుత్వం టెండర్లుపిలిచింది. టెండర్లలో ఎవరైతేఎక్కువ బిడ్ వేస్తారో వారికి టెండర్ కట్టబెడతారు? కానీ ఈ వ్యవహారంలో ఎల్ -1, ఎల్-2 ఎవరోతేల్చకుండా, పూర్తివివరాలు ప్రజలముందు ఉంచకుండా, ప్రభుత్వం ఏకప క్షంగా రూ.6,800కోట్లతో కడపకు చెందిన విశ్వేశ్వరెడ్డి సంస్థఅయిన షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ సంస్థకు టెండర్లు ఖరారుచేశారు. ఆసంస్థ సామర్థ్యం, గతానుభవం ఏవీ ప్రభుత్వం పట్టించుకోలేదు. 18,58,000 మీటర్లకు రూ.6,800కోట్లతో టెండర్ ఖరారుచేసిన ప్రభుత్వం ఒక్కోస్మార్ట్ మీటర్ ఖరీదు, మరియు నిర్వహణకు కలిపి రూ.37వేలధర నిర్ణయించింది. విద్యుత్ వాడకాన్ని లెక్కించే మీటర్ ధర ఎక్కడై నా ఇంతఉంటుందా? ఇదే మీటర్లధరను అనేకరాష్ట్రాలు రూ.10వేలు, అంతకంటే తక్కువకే నిర్ధారించాయి. ఉత్తరప్రదేశ్ లో స్మార్ట్ మీటర్లు బిగించడానికి అదానీ సంస్థ టెండర్లువేసి ఒక్కో మీటర్ ధరను రూ.10వేలుగా కోట్ చేసింది. ఎక్కడ రూ.10వేలు..ఎక్కడరూ.37వేలు? ఇంతవ్యత్యాసంతో ధరలునిర్ణయించి, రైతుల్ని గృహవినియోగదారుల్ని దోచుకోవడానికే జగన్ అతనిప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. ఒక్కోమీటర్ ధర రూ.10వేలలెక్కన వేసినా రాష్ట్రంలోని వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగిస్తే మొత్తంగా అయ్యేఖర్చు రూ.2వేలకోట్లు మాత్రమే. మరి ఈప్రభుత్వం రూ.6,800 కోట్లుగా టెండర్లు ఎందుకుఖరారుచేసింది? మిగిలిన రూ.4,800కోట్లు ముఖ్యమంత్రి ఖజానాకి వెళ్తున్నాయా..లేక ప్రభుత్వపెద్దల జేబుల్లోకి వెళ్తున్నాయా?

ప్రతిటెండర్‌పై తమప్రభుత్వం జ్యుడీషియల్ ప్రివ్యూ నిర్వహిస్తుందని చెబుతున్న ముఖ్యమంత్రి స్మార్ట్ మీటర్లటెండర్లలో ఆపనిఎందుకు చేయలేదు? ప్రివ్యూ నిర్వహిస్తే ఆ వివరాలుఎందుకు బయటపెట్టలేదు?

రైతుల మోటార్లకు మీటర్లుపెట్టడమే పెద్దతప్పుఅయితే, దానిలోకూడా మరలా వారికే శఠగోపంపెట్టేలా ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటు. ప్రభుత్వం రైతులకు గృహవినియోగదారులకు నిజంగా మేలుచేస్తే స్మార్ట్ మీటర్ల టెండర్ల వివరాల్ని ఎం దుకు బహిర్గతంచేయడంలేదు? ప్రతి టెండర్ పై జ్యుడీషియల్ రివ్యూ చేయిస్తామ న్న ముఖ్యమంత్రి, స్మార్ట్ మీటర్లటెండర్లపై ఎందుకు ఆ పనిచేయించలేదు? ఎల్-1, ఎల్-2గా ఏసంస్థలు నిలిచాయో, ఏసంస్థ ఎంతధర కోట్ చేసిందనే వివరాల్ని ఎందుకు బయటపెట్టరు? ఇవేవీచెప్పకుండా ప్రజలసొమ్ముని నేరుగా కొట్టేస్తారా? పోలవరంవిషయంలో రివర్స్ టెండర్లు వేసి, ప్రభుత్వసొమ్ము మిగిల్చామంటున్న పెద్దలు, స్మార్ట్ మీటర్ల వ్యవహారంలో ఎందుకు రివర్స్ టెండర్లు పిలవరు? ప్రతిప క్షాలు, ప్రజలుభావిస్తున్నట్లు స్మార్ట్ మీటర్ ధర, నిర్వహణకు రూ.37వేలుకాదు, అన్నిరాష్ట్రాలమాదిరే రూ.10వేలుఅంతకంటే తక్కువే అవుతుందని ముఖ్యమంత్రి ఎందుకు చెప్పరు? మేంలేవనెత్తే సందేహాలపై మీడియాముందుకొచ్చి, ఎందుకు వాస్తవాలుచెప్పరు? స్మార్ట్ మీటర్ల వ్యవహారంపై పూర్తివాస్తవాలతో ప్రభుత్వం ఎం దుకు శ్వేతపత్రం విడుదలచేయదు? స్మార్ట్ మీటర్ల టెండర్లు రద్దుచేసి, మరలా టెండర్లుపిలిస్తే ఒక్కో మీటర్ని రూ.10వేలు, అంతకంటే తక్కువకే ఇవ్వడానికి చాలాసంస్థలు సిద్ధంగాఉన్నాయి.

గృహాలకు బిగించే స్మార్ట్ మీటర్లలో రూ.4వేలకోట్ల దోపిడీ.. స్మార్ట్ మీటర్ల కాంట్రాక్ట్ దక్కించుకున్న షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ సంస్థ యజమాని విశ్వేశ్వర్‌రెడ్డి ముఖ్యమంత్రికి బంధువు.

గృహవినియోగదారుల స్మార్ట్ మీటర్లకు సంబంధించి ప్రభుత్వం రూ.9వేలకోట్లకు టెండర్లు పిలిచింది, వాటిలో రూ.4వేలకోట్లవరకు ప్రభుత్వం కొట్టేయనుంది. గృహ వినియోగదారులనుంచి ప్రతినెలా రూ.130వరకు కాజేయడానికి సిద్ధమయ్యారు. ఇప్పటికే 8సార్లు విద్యుత్ ఛార్జీలుపెంచినప్రభుత్వం, మరలా ఒక్కోగృహవినియోగ దారుడినుంచి అదనంగా నెలకు రూ.130వసూలుచేయడం దారుణంకాదా? స్మార్ట్ మీటర్ల టెండర్లు కట్టబెట్టిన షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ సంస్థ యజమాని విశ్వే శ్వర్ రెడ్డి ముఖ్యమంత్రికి బంధువు. అతనితో తనకుఎలాంటి బంధుత్వంలేదని జగన్మోహన్ రెడ్డి చెప్పగలడా? బంధువులకు మేలుచేయడంకోసం స్మార్ట్ మీటర్లపేరుతో ప్రజల్ని రాబందుల్లా దోచుకుంటారా? మేం చెప్పిందంతా అబద్ధమ ని ప్రభుత్వంభావిస్తే, తక్షణమే స్మార్ట్ మీటర్ల టెండర్లు, ఇతరవివరాల్ని 3 రోజుల్లో ప్రజల ముందుఉంచాలి." అని జీ.వీ.రెడ్డి డిమాండ్ చేశారు.

# టిడిపి ఎంపవర్మెంట్ సెంటర్ ద్వారా 12 మందికి ఉద్యోగాలు

ఎన్ఆర్ఐ టిడిపి ఆధ్వర్యంలోని ఎంపవర్మెంట్ సెంటర్ ద్వారా శిక్షణ పొందిన 12 మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందారు. డిజిటల్ మార్కెట్ కోర్సులో శిక్షణ పొందిన ఎన్ దీప్తి, పి రామతులసి, ఎన్ నాగమనోజ్ కుమార్, ఎస్ వి విజయ్ కుమార్, పి సమీర్, హరికృష్ణారెడ్డి, చైతన్య కృష్ణ కీర్తి మంగళగిరిలోని వీవర్స్ సెంటర్‌లో ఉద్యోగ నిమిత్తం ఎంపికయ్యారు. అదే విధంగా పైతాన్ కోర్సు లో శిక్షణ పొందిన షేక్ షబీనా, విజయ్ కుమార్ కూడా వెల్ఫ్యార్ సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ విద్యార్థులకు శనివారం ఇక్కడ మంగళగిరి పార్టీ కార్యాలయంలొ జరిగిన కార్యక్రమంలో శాసనమండలి సభ్యుడు పి అశోక్ బాబు, ఎన్ఆర్ఐ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ వేమూరు రవికుమార్, టిడిపి బ్రాహ్మణ సాధికారత సమితి స్టేట్ ఆర్డినేటర్ కె బుచ్చిరాంప్రసాద్, టిడిపి ఎంపవర్మెంట్ సెంటర్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ పెండ్యాల యామిని తదితరులు పాల్గొని వారికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు.



ఈ సందర్భంగా వారు విద్యార్థులను అభినందించారు. ఈ విద్యార్థులకు ఎన్ఆర్ఐ టిడిపి ఆధ్వర్యంలోని ఎంపవర్మెంట్ సెంటర్ ఉచితంగా శిక్షణ అందించడమే కాకుండా ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించింది.

చైతన్యరథం

# మసీద్ మీనార్‌పై వైసీపీ బెలూన్లా?

- మతాన్ని అవమానించిన ముఖ్యమంత్రి ముస్లింలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి
- అధికారబలం, రౌడీయిజం, పోలీసులతో ఏమైనా చేయవచ్చనుకుంటున్న వారి ఆటలు ఎల్లకాలం సాగవు
- పవిత్రమైన మతాన్ని అగౌరవపరిచిన వారు ముమ్మాటికీ క్షమార్హులుకారు
- మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ మండిపాటు



మంగళగిరిసమీపంలోని నంబూరులో మదర్సా కమిటీ హజ్ యాత్రకు వెళ్లేవారికి ఏర్పాట్లు చేసిందని, కమిటీవారి ఆహ్వానంతో టీడీపీ అధినేత చంద్రబాబు అక్కడికి వెళ్లి, హజ్ యాత్రకువెళ్లేవారికి శుభాకాంక్షలు చెప్పారని, కానీ అక్కడి మసీదుని, ఆ వాతావరణాన్ని వైసీపీవారు తమపార్టీ కార్యక్రమంగా మార్చేశారని, ఆఖరికి మసీదు మీనార్‌కు వైసీపీ బెలూన్లుకట్టి ఇస్లాంను అగౌరవపరిచారని టీడీపీనేత, మాజీఎమ్మెల్యే జలీల్ ఖాన్ ఆగ్రహం వ్యక్తంచేశారు.

మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో శనివారం ఆయన టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే క్లుప్తంగా మీకోసం...!

చంద్రబాబు నంబూరులో ముస్లింమతపెద్దల ఆశీస్సులుతీసుకొని, హజ్ యాత్రికులతో ప్రేమగా మాట్లాడి, వారికి స్వీట్ ప్యాకెట్లు పంచారు. కానీ జగన్ మొక్కుబడిగా వచ్చి, దూరంనుంచే హాజీలకు చేతులూపి 2నిమిషాలు మాత్రమే అక్కడుండి వెళ్లిపోయారు.

"నంబూరులో మసీదుని వైసీపీనేతలు తమపార్టీకార్యాలయంగా మారిస్తే, అక్కడికి వెళ్లిన టీడీపీనేతల్ని, ఇతర ముస్లింపెద్దల్ని లోపలికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. హజ్ కమిటీ ఆహ్వానంపై అక్కడికెళ్లిన టీడీపీఅధినేత గౌరవమర్యాదలతో వ్యవహరించి, ముస్లింమతపెద్దల ఆశీస్సులుతీసుకొని, కమిటీసభ్యుల్ని, హజ్ యాత్రకువెళ్లేవారిని ప్రేమతో పలకరించి, వారికి శుభాకాంక్షలుచెప్పి, యాత్రకు వెళ్లేవారికి స్వీట్ ప్యాకెట్లుఇచ్చి తిరిగొచ్చారు. ఆయన వెళ్లిపోయాక టీడీపీతరుపున మేంకూడా హజ్ యాత్రకు వెళ్లేవారికి అవసరమైన వస్తువులతో కూడిన కిట్లు పంపిణీ చేశాం. చంద్రబాబు అక్కడికి వెళ్లే సమయానికి హజ్ యాత్రికులు అక్కడ ఉండకూడదని వారిని అటురండి... ఇటురండి అని మైకుల్లో చెప్పించారు.

కానీ జగన్మోహన్‌రెడ్డి దూరంనుంచే హాజీలకు చేతులూపి వెళ్లిపోయారు. ముఖ్యమంత్రిగా ఉన్నవ్యక్తి హజ్ యాత్రకు వెళ్లేవారికి అరలీటర్ మంచినీళ్ల బాటిల్ కూడా ఇవ్వలేదు. కేవలం 2 నుంచి 3నిమిషాలు మాత్రమే అక్కడున్న జగన్, ఏదో మొక్కుబడిగా వచ్చాననిపించి, వెళ్లిపోయాడు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ జగన్ ముస్లింలపై వివక్ష చూపుతున్నాడు. చంద్రబాబు ముస్లిం మైనారిటీల కోసం ప్రకటించిన అనేకపథకాల్ని నిర్దాక్షిణ్యంగా రద్దుచేశాడు.

చంద్రబాబు కడపలో, హైదరాబాద్‌లో హజ్ హౌస్‌లు నిర్మించారు. విజయవాడలో రూ.140కోట్లతో హజ్ హౌస్ నిర్మాణంప్రారంభించారు. రాజధానిలో ఇస్లామిక్ సెంటర్ నిర్మాణానికి 20ఎకరాలు కేటాయించారు.

చంద్రబాబు ముఖ్యమంత్రిగాఉన్నప్పుడు విజయవాడలో 5ఎకరాల్లో హజ్ హౌస నిర్మాణాన్ని ప్రారంభించారు. రూ.140కోట్లుకేటాయించి, పనులుకూడా ప్రారంభిం చారు. హజ్ హౌస్‌తో పాటు మస్క్ నిర్మాణానికి కూడా శంఖుస్థాపనచేశారు. ఉమ్మడిరాష్ట్రంలో చంద్రబాబుహయాంలోనే హైదరాబాద్ లో హజ్ హౌస నిర్మాణం చేపట్టారు. విభజనానంతరం ఏపీకి ముఖ్యమంత్రి అయ్యాక కడపలో హజ్ హౌస్ నిర్మించారు. రాజధాని అమరావతిలో హజ్ హౌస్ నిర్మించాలని 5ఎకరాల్లో పను లు ప్రారంభించారు. అమరావతిలో ఇస్లామిక్ సెంటర్ నిర్మాణానికి 20ఎకరాలు కేటాయించారు. దానినమూనాగా చైనాలో అత్యాధునికహంగులతో నిర్మించిన ఇస్లామిక్ సెంటర్‌ను ఎంపికచేశారు. ఇమామ్, మౌజమ్ లకు చంద్రబాబు నెలనెలా ఆర్థికసహా యం చేశారు. చంద్రబాబుపుణ్యమా అని రాష్ట్రంలోని చాలా ఖబరిస్తాన్ లు ఉద్యాన వనాలుగా మారిపోయాయి. చుట్టూప్రహరీలుకట్టి, ఖబరిస్తాన్ లను కబ్జాల నుంచి కాపాడారు. హజ్ యాత్రికులకు సబ్సిడీ ఇచ్చారు. రంజాన్ తోఫాపేరుతో రంజాన్ పండుగకి ముస్లింలకు పండుగసరుకులు అందించారు. ముస్లింయువతీయువకు లు విదేశాలకు వెళ్లిచదువుకోవడానికి ఒక్కొక్కరికి రూ.10లక్షలసాయం చేశారు. దుల్హన్పథకంకింద ముస్లిం ఆడబి డ్డలకు పెళ్లిసమయంలో రూ.50వేలు అందించారు. దుకాన్-మకాన్ పథకంకింద ముస్లింయువత ఆర్థికంగా నిలదొక్కుకొని వారికాళ్లపై వారునిలబడేలా ఆర్థికసాయం చేశారు. వేలాదిమంది యువతకు స్వయంఉపాధి రుణాలు అందిం చారు.

ఇలాచంద్రబాబు ముస్లిం మైనారిటీలకు చేసినసంక్షేమం చాలానేఉంది. చంద్రబాబు ఉమ్మడిరాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్ లో జరిగే మతకలహాలను అరికట్టి, భాగ్యనగరాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధిచేశారు.

జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రయ్యాక ఒక్కరోజైనా ముస్లింసంక్షేమంపై, చంద్రబాబు హయాంలో వారికిఅందినపథకాలు, అభివృద్ధిపై సమీక్షచేశాడా?

జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక చంద్రబాబుహయాంలో ప్రారంభమైన హజ్ హౌస్ నిర్మాణపనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. 4ఏళ్లలో ఒక్కరోజు కూడా జగన్, ముస్లింలపథకాలపై, చంద్రబాబుహయాంలో నిర్మించిన షాదీఖా నాలు, ఖబరిస్తాన్ లు, హజ్ హౌస నిర్మాణాలపై సమీక్షచేయలేదు. ఆఖరికి సిగ్గు లేకుండా మసీదులపై వైసీపీజెండాలు, బెలూన్లుకట్టే దుస్థితికివచ్చారు. నంబూరు లోని మసీదు మీనార్ కి వైసీపీబెలూన్లు కట్టడాన్ని ముస్లింసమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఉమ్మడికడపజిల్లాలోని ముస్లింలను ఆర్థికంగా, సామాజికంగా ఎదగనీయకుండా చేసిన జగన్, వారిని తనగులాములుగా మార్చుకున్నాడు. 4ఏళ్లలో జగన్ ఒక్క ముస్లింయువకుడికైనా స్వయంఉపాధి రుణం ఇచ్చాడా?

మసీదుమీనార్‌కు వైసీపీబెలూన్లుకట్టి, ముస్లిం మతాన్ని అగౌరవపరిచినందుకు ముస్లింలకు ముఖ్యమంత్రి బహిరంగక్షమాపణలు చెప్పాలి. సభ్యత, సంస్కారం, సిగ్గు, లజ్జ ఉంటే ఇస్లాంను అవమానించేలా ఇలాంటివి చేస్తారా?

వైనాట్ 175 అంటున్న జగన్ కు వచ్చేఎన్నికల్లో 17స్థానాలుమాత్రమే వస్తాయి. వైసీపీఓడిపోయే అసెంబ్లీల్లో మొట్టమొదటిది విజయవాడ పశ్చిమస్థానమే. జగన్ ఏంచేసినా, ఆఖరికి తలకిందులుగా తపస్సుచేసినా ప్రజలుఆయనకు ఓట్లేసే పరిస్థితిలేదు. మసీదుమీనార్ పై వైసీపీబెలూన్లు కట్టినందుకు తప్పుఒప్పుకొని జగన్మోహన్ రెడ్డి ముస్లింసమాజానికి క్షమాపణచెప్పాలి. ముఖ్యమంత్రికి ఏమాత్రం ఇస్లాంపై గౌరవం, ప్రేమఉన్నా వెంటనే ఆయన ముస్లిం సమాజానికి క్షమాపణ చెప్పాల్సిందే. సభ్యత, సంస్కారం, సిగ్గు, లజ్జఉంటే ఇలాంటిపనిచేస్తారా? ముస్లిం లకు మంచిచేయకపోయినా వారుసహిస్తారుగానీ, ఇలాంటి వెధవపనులు చేస్తేమాత్రం క్షమించరు. పవిత్రమైన మతాన్ని అగౌరవపరిచిన మీరు ముమ్మా టికీ క్షమార్హులుకారు. రౌడీయిజంతో, పోలీస్ బలంతో ఏమైనాచేయవచ్చు అను కుంటే, మీఆటలు సాగవని, ఎన్నాళ్లు, ఎంతమందిపై తప్పుడుకేసులు పెడతారో చూ స్తాం." అని జలీల్ ఖాన్ హెచ్చరించారు.

## జూన్ 13న మాదిగల ఆత్మీయ సమావేశం

**రాష్ట్రం నలుమూలల నుంచి సమావేశంలో పాల్గొననున్న మాదిగ సోదరులు: ఎం.ఎస్ రాజు**



మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఈ నెల 13 న 'మాదిగల ఆత్మీయ సమావేశం' నిర్వహిస్తున్నాం. రాజమండ్రిలో జరిగిన మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రాబోయే ఎన్నికల్లో సీట్ల కేటాయింపులో, తర్వాత ఏర్పడబోయే ప్రభుత్వ పదవుల్లో మాదిగలకు పెద్ద పీట వేస్తానని, జిల్లాల ప్రాతిపదికన జనాభా దామాషా ప్రకారం జీవో నెం.25 ను నూటికి నూరు శాతం అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞత తెలిపేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నాం. సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పార్టీ అధ్యక్షులు శ్రీ కింజారపు అచ్చెన్నాయుడుతో పాటు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర పార్టీ నాయకులు పాల్గొంటారు. సమావేశానికి రాష్ట్రం నలుమూల నుంచి మాదిగ సోదరులు సమావేశానికి హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాం.

## మా బాలయ్య బంగారం

**పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన**
**టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు**



టాలీవుడ్ టాప్ హీరో, టీడీపీ ఎమ్మెల్యే బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ శనివారం తన పుట్టినరోజు జరుపుకున్నారు. బాలయ్య పుట్టిన రోజు సందర్భంగా అభిమానులు రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ కార్యక్రమాలు చేపడుతున్నారు. పలు చోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే నందమూరి, నారా కుటుంబ సభ్యులు బాలయ్యకు విభిన్న రీతుల్లో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తన ట్విట్టర్ ద్వారా బాలయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. విభిన్న పాత్రల్లో రాణిస్తున్న బాలయ్య నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. " నటుడిగా కళాసేవ... ఎమ్మెల్యేగా ప్రజా సేవ... ఆసుపత్రి నిర్వహణతో సమాజ సేవ చేస్తున్న మా బాలయ్యకు పుట్టిన రోజు శుభాకాంక్షలు. మంచి మనసుతో ఎందరో అభిమానులను సంపాదించుకున్న మీరు... నిండు నూరేళ్లూ ఆనందంతో, ఆరోగ్యంతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను." అని చంద్రబాబు తన ట్విట్టర్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు.

చైతన్యరథం

## ముఖ్యమంత్రిగారూ.. మీ ఇసుక పాలసీపై

# ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పండి

### పోలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు

అక్రమార్జనే ధ్యేయంగా వైసీపీ నాయకులు నదీ గర్భాల్లో ఇసుక దోపిడీకి పాల్పడుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వాల్టా చట్టాలను, హైకోర్టు ఆదేశాలను, ఎన్జీటీ తీర్పును సైతం లెక్కచేయకుండా విలువైన ఇసుకను ఎక్కువ ధరకు, ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ ప్రజలను దోచుకుంటున్నారు. వైసీపీ ఇసుకాసురుల దోపిడీ పథకానికి సామాన్య ప్రజలు బలవుతున్నారు. సహజ వనరులను లూటీ చేస్తూ భవిష్యత్ తరాలకు తీరని ద్రోహం చేస్తున్న ఇసుక అక్రమాలపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి.



1. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు ప్రతి జిల్లాలో వైసీపీ నేతలు సిండికేట్లుగా మారి నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు చేస్తూ.. ప్రభుత్వం చెబుతున్న దానికంటే అధికంగా ఇసుకను విక్రయిస్తున్నారు.
2. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడుసార్లు ఇసుక పాలసీని ఎందుకు మార్చారు? ఎవరి ప్రయోజనాల కోసం?
3. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇసుక రీచ్‌లన్నింటినీ మొదట జేపీ సంస్థకు అప్పగించి అక్కడ నుంచి టర్న్ కీకి. ఆ తర్వాత బ్రాక్‌స్టన్ ఇన్‌ఫ్రా, కేకేఆర్ ఇన్‌ఫ్రా సంస్థలకు ఆ తర్వాత మరో సంస్థకు బదలాయించాల్సిన అవసరం ఏమిటి? వీరందరినీ అడ్డు పెట్టి వైసీపీ నేతలే ఇసుక క్వారీలు నిర్వహించడం లేదా?
4. రాష్ట్రంలో జేపీ సంస్థ ఇసుక వ్యాపారం చేస్తుందా? లేదా? అని ఎందుకు సమాధానం చెప్పడం లేదు?
5. ఇసుక రీచ్‌ల వద్ద కంప్యూటర్ బిల్స్ ఇవ్వకుండా ఆన్‌లైన్ డిపాజిట్లు తీసుకోకుండా చేతి బిల్లులు ఇస్తూ కేవలం నగదు లావాదేవీలే ఎందుకు నిర్వహిస్తున్నారు.
6. ఇసుక రీచ్‌ల్లో వసూలైన నగదును వైసీపీ పెద్దల నుండి తాడేపల్లి ప్యాలెస్ పెద్దల వరకు చేర్చేందుకు మాత్రమే నగదు తీసుకుంటున్న విషయం జగమెరిగిన సత్యం కాదా?
7. కొవ్వూరుకు చెందిన ప్రేమ్‌రాజ్ వద్ద రూ.25 కోట్లు డిపాజిట్‌గా తీసుకుని ఇసుక కాంట్రాక్టు ఇవ్వకుండా వేధించి డబ్బు డిపాజిట్ కూడా తిరిగి ఇవ్వకుండా ఆయన ప్రాణాలు బలిగొన్న సంఘటనపై కూడా ప్రభుత్వం సమగ్ర విచారణ జరపకుండా వాస్తవాలు సమాధి చేయడం నిజం కాదా?
8. తెలుగుదేశం పార్టీ హయాంలో ఇచ్చిన ఉచిత ఇసుక విధానాన్ని రద్దు చేసి వైసీపీ నేతలు సిండికేట్లుగా మారి రూ.10 వేలు ఉన్న లారీ ఇసుకను రూ.80 వేల నుంచి రూ.1 లక్షల వరకు చేసి సామాన్యులను దోచుకోవడం నిజం కాదా?
9. ప్రభుత్వం చెబుతున్న టన్ను ధర రూ.475 రాష్ట్రంలో ఎక్కడైనా అమలవుతోందా? ప్రతిరోజూ విక్రయ ధర అంటూ పత్రికల్లో పెద్దపెద్ద అడ్వర్‌టైజ్‌మెంట్లు ఇస్తున్న గనుల శాఖ అది క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదన్న విషయాన్ని ఎందుకు గుర్తించడం లేదు?
10. దేశంలో అత్యంత అరుదైన ఖనిజంగా పేరు పొందిన నెల్లూరు జిల్లా సిలికా శాండ్ గనులన్నింటినీ వైసీపీ నేతలు ఆధీనంలోకి తీసుకుని అసలు యజమానులకు టన్నుకు రూ.100 ఇచ్చి వైసీపీ నేతలు టన్ను రూ.1400 నుంచి రూ.2000 వరకు అమ్ముకుంటూ రూ.3 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారు.
11. పొరుగు రాష్ట్రాలకు ఇసుక సరఫరా చేయడం లేదని గనుల శాఖ ఒకవైపు చెబుతున్నా మరోవైపు ఆంధ్రప్రదేశ్ ఇసుక లారీలను తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ అడ్డుకుని సీజ్ చేసి నెల రోజులు గడుస్తున్నా నేటికీ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?
12. నిబంధనలకు విరుద్ధంగా బ్యారేజ్‌లు, వంతెనల వద్ద లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను తవ్వేస్తున్న గనులశాఖ, విజిలెన్స్, రెవెన్యూ, ఎస్ఈబీలు చర్యలు తీసుకోవడానికి ఎందుకు భయపడుతున్నారు?
13. ఒక మీటర్ తవ్వాల్సిన చోట 10 నుంచి 20 మీటర్ల మేర అక్రమంగా ఇసుక తవ్వకాలు చేస్తూ నాలుగేళ్లలో 96 మంది ప్రాణాలను వైసీపీ ఇసుక మాఫియాకు బలి కాలేదా?
14. రాష్ట్రంలో ఇసుక తవ్వకాలకు సంబంధించి జేపీ వెంచర్స్‌తో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం 13 మే 2023కి ముగుస్తున్నా మళ్లీ టెండర్లు పిలవకుండా సబ్ కాంట్రాక్టులిచ్చి బాధ్యతల నుంచి తప్పుకున్న అదే సంస్థకు మరో ఏడాది పొడిగించడం వెనుక ఆంతర్యం ఏమిటి?
15. ఇసుక రీచ్‌ల స్టాక్ పాయింట్లలో ఆన్‌లైన్ బిల్లులు ఉండకపోవడంతో వాస్తవ విక్రయాలకు లెక్కలు ఉండడం లేదు. వైసీపీ నేతలు చెప్పిన దొంగ లెక్కలనే ప్రభుత్వ అధికారులు పరిగణనలోకి తీసుకోవలసిన దుస్థితి నెలకొన్న విషయం వాస్తవం కాదా?
16. కొన్ని రీచ్‌లలో ఇస్తున్న బిల్లులు స్కాన్ చేస్తే ఎటువంటి సమాచారం రావడం లేదన్న విషయం బట్టబయలైనా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వ అధికారులు ఎందుకు వెనుకాడుతున్నారు?
17. ఇసుక రీచ్ కేటాయిస్తామంటూ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి సమీప బంధువు రూ.81 లక్షలు తీసుకుని రీచ్ ఇవ్వకుండా. తీసుకున్న డబ్బు తిరిగి ఇవ్వకుండా వేధించి ఆత్మహత్యకు పాల్పడేలా చేసింది వాస్తవం కాదా? దీనికి జగన్ రెడ్డే బాధ్యుడు కాదా?
18. రాష్ట్రంలో ఇసుక దొరకడం లేదని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలే బహిరంగంగా ప్రభుత్వాన్ని తప్పు పడుతున్న విషయం వాస్తవం కాదా?
19. ఆన్‌లైన్ ట్రాకింగ్, ఆన్‌లైన్ బిల్లులు, వాహనాలకు జీపీయస్, చెక్‌పోస్టులు ఏమీ లేకుండా యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుంటే ముఖ్యమంత్రి ఒక్కరోజు కూడా స్పందించకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటి?
20. రాష్ట్ర ప్రభుత్వం అస్తవ్యస్త ఇసుక విధానంతో బోట్స్‌మెన్ ఇసుక సొసైటీలు, ఇసుక కూలీలు రోడ్డున పడ్డారు.
21. ఏడాదికి రూ.2 కోట్ల టర్నోవర్‌కు పైగా ఇసుక అమ్మకాలు జరుగుతాయని టన్నుకి రూ.475 చొప్పున ధర నిర్ణయించి రూ.765 కోట్లు ప్రభుత్వానికి రూ.128 కోట్లు నిర్వహణా ఖర్చులకు, రూ.72 కోట్లు జేపీ సంస్థకు అని టెండర్లు కట్టబెట్టారు. కానీ కోట్ల టన్నుల ఇసుక తవ్వకాలు జరిగినా ప్రభుత్వ ఖజానాకు మాత్రం నామమాత్రపు ఆదాయం చూపించారు.

# ఏపీని మిగులు విద్యుత్ రాష్ట్రంగా చంద్రబాబు మార్చారు

### నాలుగేళ్లలో 8 సార్లు ఛార్జీలు పెంచిన పాపం జగన్ రెడ్డీదే : మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ



ఏపీని మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత చంద్రబాబుకు దక్కితే... నాలుగేళ్లలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి జనంపై రూ.57 వేల కోట్ల భారాలు మోపిన ఘనత జగన్మోహన్ రెడ్డికే చెల్లిందని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. టీడీపీ హయాంలో ఒక్కసారి కూడా కరెంట్ చార్జీలు పెంచలేదని, జగన్ తన అసమర్థతతో లోటు విద్యుత్ రాష్ట్రంగా మార్చేశారని మండిపడ్డారు. విద్యుత్ పరికరాల కొనుగోలులో భారీ అవినీతికి పాల్పడి... నాసిరకం విద్యుత్ పరికరాలు కొని ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. స్మార్ట్ మీటర్ల పేరుతో అవినీతికి పాల్పడుతున్న వైసీపీ ప్రభుత్వం... రైతులకు 9 గంటల విద్యుత్ ఇస్తామని మోసం చేసిందని ధ్వజమెత్తారు. శనివారం సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని సత్తెనపల్లి రూరల్ మండలం లోని వెన్న దేవి గ్రామంలో నందమూరి అభిమానులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని కేక్ కట్ చేసి బాలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

చైతన్యరథం

# పోలవరం ప్రాజెక్టును ఎప్పటికైనా పూర్తి చేసేది చంద్రబాబే

- చంద్రబాబు హయాంలోనే 80 శాతం పనులు పూర్తయ్యాయి
- కమీషన్లకు కక్కుర్తిపడి పోలవరాన్ని నాశనం చేశారు
- పోలవరం ప్రాజెక్టును పరిశీలించడానికి వెళ్తామంటే వైసీపీ ప్రభుత్వం భయపడుతోంది
- డయాఫ్రమ్ వాల్ సహా మిగతా విషయాలు బయటి ప్రపంచానికి తెలుస్తాయనే భయపడుతున్నారు
- పోలవరం సందర్శనకు వెళ్లిన టీడీపీ నేతలను అడ్డుకున్న పోలీసులు
- పోలీసుల తీరుపై మండిపడ్డ నేతలు



ఉదయం పోలవరం ప్రాజెక్టు సందర్శించేందుకు వెళ్తున్న టీడీపీ నేతల బృందాన్ని పోలీసులు అడ్డుకోవడం ఉద్రిక్తతకు దారి తీసింది. తెలుగుదేశం నేతలు మాజీ మంత్రి దేవినేని ఉమ, నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జులు బడేటి చంటి, ముద్దిపాటి వెంకటరాజు, గన్ని వీరాంజనేయులు, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తదితరులు పోలవరం ప్రాజెక్ట్ వద్దకు బయలుదేరారు. అయితే గోపాలపురం మండలం కొవ్వూరు పాడు శివారులో టీడీపీ బృందాన్ని గోపాలపురం పోలీసులు అడ్డుకున్నారు. అయితే పోలవరం సందర్శనకు వెళ్లి తీరుతామని టీడీపీ నేతలు స్పష్టం చేశారు. ఈ క్రమంలో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చివరకు టీడీపీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమ పోలీసుల కన్నుగప్పి మోటార్ సైకిల్‌పై పోలవరం ప్రాజెక్ట్ సందర్శనకు వెళ్లారు. అదుపులోకి తీసుకున్న నాయకులను గోపాలపురం పోలీస్‌స్టేషన్‌కు పోలీసులు తరలించారు. మరోవైపు పోలీసుల కళ్లు గప్పి పోలవరంకు చేరుకున్న దేవినేని ఉమాను పోలవరం ప్రధాన ద్వారం వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు ఎమ్మెల్యే నిమ్మలతో పాటు గన్ని, రాధాకృష్ణ, వెంకటరాజును గోపాలపురం పోలీస్ స్టేషన్కు తరలించారు. తమ పార్టీ నేతలను అడ్డుకున్న విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి జవహర్ సైతం పోలవరం ప్రాంతానికి వస్తుండగా.. మార్గం మధ్యలో కన్నాపురం అడ్డరోడ్డు వద్ద పోలీసులు అడ్డుకుని బుట్టాయగూడెం స్టేషన్కు తరలించారు. టీడీపీ నేతల అరెస్టు విషయాన్ని తెలుసుకున్న ఆ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున గోపాలపురం పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి ఆందోళనకు దిగారు. తమ నాయకులను విడిచిపెట్టాలంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గోపాలపురం పోలీస్ స్టేషన్ నుంచి ఎమ్మెల్యే నిమ్మలతో పాటు గన్ని, రాధాకృష్ణ, వెంకటరాజును బయటకు తీసుకువచ్చిన పోలీసులు మరో చోటికి తరలించే క్రమంలో అక్కడా ఉద్రిక్తత నెలకొంది. తమ నాయకులను ఎక్కడికి తరలిస్తున్నారో చెప్పాలంటూ ఆ పార్టీ శ్రేణులు పోలీసు వాహనాలను అడ్డుకోగా.. పోలీసులు వారిని బలవంతంగా పక్కకు నెట్టేసి వాహనాలను ముందుకు పోనిచ్చారు. వాహనంలోకి ఎక్కించుకున్న టీడీపీ నేతలను కొద్దిసేపు జాతీయ రహదారిపై అటూ ఇటూ తిప్పి.. నిమ్మలను పెనుమంత్ర పోలీసులకు అప్పగించారు. మిగిలిన వారిని తిరిగి గోపాలపురం స్టేషన్కు తీసుకువచ్చారు. మధ్యాహ్నం తర్వాత తెలుగుదేశం పార్టీ నాయకులందరినీ వారి వారి ఇళ్ల వద్ద పోలీసులు విడిచిపెట్టారు. పోలీసుల తీరుపై టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కమిషన్ల కక్కుర్తితో పోలవరం ప్రాజెక్టకును జగన్ నాశనం చేస్తున్నాడు**

కమిషన్ల కక్కుర్తితో పోలవరం ప్రాజెక్టును సీఎం జగన్ నాశనం చేశారని టీడీపీ నేతలు మండిపడ్డారు. ఈ ప్రాజెక్టులో వైఫల్యాలు బయటపడతాయనే తమను అడ్డుకుంటున్నారని, చంద్రబాబు హయాంలో లక్షలాది మంది ప్రజలు ప్రాజెక్టును సందర్శించారని గుర్తుచేశారు. ప్రాజెక్టు సందర్శనకు వెళ్తామంటే వైసీపీ సర్కార్ ఎందుకు భయపడుతుందని టీడీపీ నేతలు ప్రశ్నించారు. ప్రాజెక్టులోని లోపాలను బాహ్య ప్రపంచానికి తెలుస్తాయనే ఉద్దేశంతో టీడిపి నాయకుల పర్యటనలపై ఆంక్షలు విధిస్తున్నారని మండిపడ్డారు. కేవలం ధన దాహం కారణంగానే ప్రాజెక్టును గోదావరిలో కలిపేశారని ఇక్కడున్న విలువైన ఖనిజ సంపదపై ముఖ్యమంత్రి కన్నుపడిన కారణంగానే ప్రజాప్రతిధులను సైతం ప్రాజెక్టు సందర్శనకు అనుమతించని పరిస్థితులు నెలకొన్నాయని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టును ఎప్పటికైనా పూర్తి చేసేది చంద్రబాబు నాయుడేనన్నారు. సీఎం జగన్ డయాఫ్రమ్ వాల్ వద్ద ఇసుక పూడ్చే నెపంతో రూ.వేల కోట్లు దోచుకుంటున్నారని ఆక్షేపించారు.ఎ





# చంద్రబాబుపై మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యలు మంత్రి మండలికే సిగ్గుచేటు

**మంత్రి జోగి రమేష్‌కు ఏ మాత్రం నైతిక విలువలున్నా చంద్రబాబుకు క్షమాపణలు చెప్పాలి: వర్ల రామయ్య**

చదువు, సంధ్య, సభ్యత, సంస్కారం శూన్యం. ఉచ్చ నీచాలు తెలియవు. పెద్ద, చిన్నా తేడా లేదు. అయినా... జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిత్వంలో శాసన సభ్యులవుతారు. మంత్రులవుతారు. అధికారగణాన్ని ఆదేశిస్తారు, శాసిస్తారు. రాజ్యాంగాన్ని విస్మరిస్తారు. ప్రజాస్వామ్యాన్ని కాల తన్నుతారు. అయినా చట్టం, పాలనా యంత్రాంగం పనికిమాలిన వీళ్లకు జీ హుజూర్ అంటున్నది. ఇందుకు తాజా ఉదాహరణ గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ఈ రోజు పత్రికా సమావేశంలో వాడిన భాష. ఈ రాష్ట్రానికి 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసి భారతదేశ రాజకీయ యవనికపై తన కంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న చంద్రబాబుని " అడ్డగాడిద %--% నిలువు గాడిద" అని ఉచ్ఛరించటం మంత్రి సంస్కార హీనత్వానికి నిదర్శనం. అసభ్య పదజాలాన్ని, అశ్లీల పద ప్రయోగాన్ని ఉపయోగించే మంత్రులన్నా, శాసనసభ్యులన్నా.. ఎందుకో మరి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అత్యంత ఇష్టం. ఈ ఇష్టానికి కారణం ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలి." అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.



జోగిరేమష్ వ్యాఖ్యలను ఖండిస్తూ శనివారం ప్రతికా ప్రకటన విడుదల చేశారు. "అశ్లీల పదజాలాన్ని, అసభ్య పదప్రయోగాన్ని ఆస్వాదిస్తున్న, ఆస్వాదించిన ముఖ్యమంత్రి మరొకరు లేరు, కానరారు. వీరికి అంటే ఈ ముఠాకి పెద్దలంటే గౌరవం లేదు. సభ్య సమాజం ఈసడించుకుంటుందన్న ఆలోచన లేదు. వారి వారి కుటుంబాలలోని మహిళా సభ్యుల పరిస్థితి తలుచుకుంటే జాలి వేయక మానదు. ప్రశ్నించే గొంతుకలను నొక్కాలని, మంత్రుల అవినీతి వెల్లడించకూడదని అలా చేస్తే బూతులతో దాడి చేస్తామని ప్రతిపక్షాలకు తెలియజేయటం దారుణాతి దారుణం. రాజకీయంలో సీనియర్ నాయకులైన చంద్రబాబుని రాజకీయ అజ్ఞాని అయిన మంత్రి జోగి రమేష్ అసభ్య పదజాలంతో తూలనాడటం రాష్ట్ర మంత్రి మండలికే సిగ్గుచేటు. ఒక బూతుల మంత్రి పోయాడులే అని సమాజం కాస్త ఊపిరి పీల్చుకునేలోపు అతనిని తలదన్నేలా మరో బూతుల మంత్రి తయారవటం ముఖ్యమంత్రి అలసత్వానికి, అప్రయోజకత్వానికి, ఆ పార్టీ విష సంస్కృతికి నిదర్శనం. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కళ్లు తెరచి తన మంత్రుల ప్రవర్తనను గమనించి, వారిపై క్రమ శిక్షణా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. మంత్రుల అశ్లీల, అసభ్య పద ప్రయోగాలు ముఖ్యమంత్రి నాయకత్వ లేమిని సూచిస్తాయని, ఆయన నాయకత్వానికి మాయని మచ్చగా మిగులుతాయని గ్రహించాలి. ఏ మాత్రం నైతిక విలువలున్నా తన తండ్రి వయసున్న చంద్రబాబు నాయుడుకి మంత్రి జోగి రమేష్ క్షమాపణలు చెప్పాలి." అని రామయ్య తనలేఖలో డిమాండ్ చేశారు.

చైతన్యరథం

# క్యాన్సర్‌తో పోరాడుతున్న చిన్నారుల మధ్య బాలయ్య జన్మదిన వేడుకలు






**బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో ఘనంగా నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలు**

నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలను బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్స్టిట్యూట్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ క్యాన్సర్‌తో పోరాడుతున్న చిన్నారుల సమక్షంలో భారీ కేక్‌ను కట్ చేశారు. చిన్నారులకు కేక్‌ను తినిపించారు. అనంతరం హాస్పిటల్‌లో క్యాన్సర్ చికిత్స అందుకొంటున్న చిన్నారులకు తన పుట్టిన రోజును పురస్కరించుకొని ప్రత్యేక కానుకలు అందజేశారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన సిబ్బంది, వైద్యులు, రోగులు, అభిమానులనుద్దేశించి మాట్లాడుతూ... ప్రతి పుట్టిన రోజు తనకున్న బాధ్యతలను గుర్తు చేస్తుందన్నారు. ఈ భూమి మీద అందరూ పుడుతారు కాని మహానుభావులు కాలేరని కొందరు మాత్రమే మనం ఎందుకు పుట్టాం, ఎలా సమాజానికి ఉపయోగపడుతాం అని ఆలోచించి పని చేస్తారని, వారు మాత్రమే మహానుభావులుగా పిలువబడుతారన్నారు. ఈ కోవకు చెందిన వారే స్వర్గీయ నందమూరి తారక రామారావుని అన్నారు. నటుడిగా, ముఖ్యమంత్రిగా, ఆసుపత్రి వ్యవస్థాపకునిగా ఎన్నో మంచి పనులు చేయగలిగారని... తాను కూడా అలానే ముందుకు సాగాలని భావిస్తున్నట్లు చెప్పారు. మనం ఎప్పుడైతే మన శరీరాన్ని మనస్సు ఆధీనంలోనికి తీసుకోగలుగుతామో.... వయస్సును మరచి మేధస్సుతో చురుకుగా పని చేయడాన్ని నాన్న నుండి నేర్చుకొన్నా దానినే అనుకరిస్తానని చెప్పారు. అందుకే నేను 63 సంవత్సరాలను 36 సంవత్సరములుగా భావిస్తూ ముందుకు సాగుతున్నానని చమత్కరించారు. తన తండ్రి పేద వారికి అందుబాటైన ధరలలో నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో నెలకొల్పిన ఈ ఆసుపత్రి ఎందరికో ఎటువంటి లాభాపేక్ష లేకుండా కేవలం సేవా దృక్పథంతో సేవలు అందిస్తోందని అంటూ భవిష్యత్తులోనూ నిరంతరాయం ఈ సేవలు అందించేందుకు కృషి చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమాలలో నందమూరి బాలకృష్ణ, ఛైర్మన్, బిఐఏసీఎచ్ అండ్ ఆర్ఐతో పాటూ జెయస్ ఆర్ ప్రసాద్, ట్రస్టు బోర్డు సభ్యులు, బిఐఏసీఎచ్ అండ్ ఆర్ఐ డా. ఆర్.వి ప్రభాకరరావు, సీఈవో బిఐఏసీఎచ్ అండ్ ఆర్ఐ డా. కస్పనా రఘునాథ్, అసోసియేట్ డైరెక్టర్, అకడమిక్స్ మరియు యాడ్ లైఫ్, బిఐఏసీఎచ్ అండ్ ఆర్ఐ డా. ఫణి కోటేశ్వరరావు, మెడికల్ సూపరింటెండెంట్, బిఐఏసీఎచ్ అండ్ ఆర్ఐ డా. సెంథిల్ రాజప్ప, హెడ్, మెడికల్ ఆంకాలజీ విభాగం, బిఐఏసీఎచ్ అండ్ ఆర్ఐ డా. వీరయ్య చౌదరి, హెడ్, రేడియాలజీ విభాగం, బిఐఏసీఎచ్ అండ్ ఆర్ఐ శ్రీమతి హరిత, హెడ్, సోషల్ వర్కర్స్ విభాగం, బిఐఏసీఎచ్ అండ్ ఆర్ఐ లతో పాటూ పలువురు వైద్యులు, నర్సింగ్ మరియు పారా మెడికల్ సిబ్బంది, రోగులు, వారి కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

# టీడీపీ మినీ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లాలి

## నూజివీడు నియోజకవర్గ టీడీపీ విస్తృతస్థాయి సమావేశం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న గద్దె అనురాధ



అంపశయ్యపై ఉన్న ఆంధ్రప్రదేశ్‌ని కాపాడాల్సిన బాధ్యత తెలుగుదేశం పార్టీపై ఉందని కృష్ణ జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ గద్దె అనురాధ అన్నారు. నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. భారతదేశంలో సంక్షేమ పాలన మొట్టమొదట ప్రారంభించింది తెలుగుదేశం పార్టీ అన్నారు. నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా జనతా వస్త్రాలు, రెండు రూపాయలకు కిలో బియ్యం, నివేశన గృహాలను ఇచ్చి దేశానికి ఆదర్శవంతంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దారన్నారు. తదనంతరం ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబునాయుడు హైదరాబాదును మణి కిరీటంగా తీర్చిదిద్ది ఈనాడు దేశంలో మహా నగరంగా రూపొందించారని ఆమె పేర్కొన్నారు. కానీ జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీసీ,ఎస్సీ, ఎస్టీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. బీసీ నాయకులు కొల్లు రవీంద్ర, అచ్చం నాయుడులపైన కేసులు బనాయించిందంటే సాధారణ ప్రజల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చునన్నారు. బీసీ రక్షణ చట్టాన్ని చంద్రబాబు తీసుకురాబోతున్నారని తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోతో వైసిపి నాయకుల్లో భయం ప్రారంభమైందన్నారు. ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీలో చదివిన నారా లోకేష్ ఎండనక వాననక యువగళం పాదయాత్ర చేస్తున్నారన్నారు ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్త సైనికులు లీల పనిచేసి ప్రతి ఎన్నికలోను విజయం సాధించేలా కృషి చేయాలి అన్నారు.

నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ టీడీపీ మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని పేర్కొన్నారు. మహాశక్తి, తల్లికి వందనం,దీపం,ఉచిత బస్సు ప్రయాణం,ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు,యువ గళం నిధి,అన్నదాత, ఇంటింటికి సురక్షిత తాగునీరు,పూర్ టు రిచ్, బీసీలకు రక్షణ చట్టం పథకాలపై విస్తృతంగా గ్రామాల్లో ప్రచారం చేపట్టాలన్నారు. అదేవిధంగా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేపట్టిన వివిధ పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దు చేయడం వల్ల ప్రజలకు జరిగిన నష్టాన్ని గ్రామాలలో వివరించాలన్నారు. ఈ సందర్భంగా నూజివీడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను ముద్దరబోయిన వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి

ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు

వైసీపీ ప్రభుత్వం అడ్డ దిడ్డంగా పెంచిన విద్యుత్ చార్జీలతో పేద, మధ్య తరగతి ప్రజల బ్రతుకు కుదేలైపోతుందని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండపేట టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో విద్యుత్ రంగం నిర్వీర్యం అవుతుందని, విద్యుత్ కోతలతో రైతులు అల్లాడుతున్నారని అన్నారు. 2014లో 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ లోటు ఉందని, 2019 నాటికి మిగులు విద్యుత్ సాధించిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 2022లో పవర్ హాలిడే ప్రకటించారు. రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ హామీలో విఫలమయ్యారు. విద్యుత్ కోతలతో రైతులు అల్లాడుతున్నారు. షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ నుంచి నాసిరకం పరికరాలు కొనుగోలు చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపుతో 1.47 కోట్ల కుటుంబాలపై భారం పడుతుందని, టీడీపీ ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలు ఒక్క రూపాయి కూడా పెంచలేదు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొత్తం 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచడంతో పాటుగా, ట్రూఅప్ ఛార్జీల పేరుతో వైసీపీ రూ.3,669 కోట్ల భారాన్ని మోపిందని జోగేశ్వరరావు ధ్వజమెత్తారు. పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించకపోతే టీడీపీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటం చేస్తామని ప్రభుత్వన్ని హెచ్చరించారు.

చైతన్యరథం

# గుంటూరు డొంకరోడ్డులో ఘనంగా బాలయ్య జన్మదిన వేడుకలు

తెలుగుదేశం పార్టీ కంచుకోటైన గుంటూరు నగరంలోని డొంకరోడ్డులో నటసింహం, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ 63వ జన్మదిన వేడుకలను టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్ ను టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ స్టేట్ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, కార్పొరేటర్ గోళ్ల ప్రభాకర్, నందమూరి బాలకృష్ణ అభిమానులు పులివర్తి కార్తీక్, ధనియాల రాజా, ఏనుగంటి రవి, పులివర్తి శ్రీను, పత్తిపాటి వెంకటేశ్వరరావు, మేడసాని తిరుపతి, వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ గెలుపే... రాష్ట్ర ప్రగతికి మలుపు

## అధికార పార్టీ వైఫల్యాల కారణంగా ప్రజలు విసిగిపోయారు


## తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు నరసింహా యాదవ్




టీడీపీ గెలుపే రాష్ట్ర ప్రగతికి మలుపు అని, అధికార పార్టీ వైఫల్యాల కారణంగా ప్రజలు విసిగిపోయారని తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు నరసింహా యాదవ్ వ్యాఖ్యానించారు. శనివారం తిరుపతి జిల్లా పిచ్చాటూరులోని యంకెటి కళ్యాణ మండపంలో సత్యవేడు ఇన్‌ఛార్జ్ డాక్టర్ హెలెన్ ఆధ్వర్యంలో భవిష్యత్ కు గ్యారంటీ.. చర్చా వేదిక నిర్వహించారు. ఈకార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్ష్యుడు నరసింహాయాదవ్, మాజీ ఎమ్మెల్యే హేమలత, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్‌కు తెలుగుదేశం పార్టీ మాత్రమే గ్యారంటీ ఇస్తుందన్న ఆయన, తెలుగుదేశం పార్టీ గెలుపు రాష్ట్ర ప్రగతికి మలుపుగా నిలుస్తుందన్నారు. ప్రజల సంక్షేమం దిశగా అధినేత చంద్రబాబు నాయుడు లక్ష్యాలను నిర్దేశించి ప్రణాళిక బద్ధంగా కార్యచరణ చేపట్టడం జరిగిందన్నారు.అధికార వైకాపా పార్టీ వైఫల్యాలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న విషయాలను వివరిస్తూ తెదేపా విజయాన్ని ప్రజలు కాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గిరిబాబు, ప్రవీణ్ కుమార్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, రామాంజు నేయులు సుధాకర్ నాయుడు, శ్రీనివాసులు, ఇలాగోవ రెడ్డి, గోపి రెడ్డి, భాష, వరదంమ్, నరేంద్ర, తులసి, పృథ్వి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ నిలిపిన ఘనత జగన్‌దే

## వైసీపీ ప్రభుత్వంపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మండిపాటు



రాష్ట్రానికి రాజధాని లేకుండా నిలిపిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే చెల్లిందని, ఏపీ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోవడమే కాకుండా... ల్యాండ్ స్కామ్, లిక్కర్ స్కామ్, మైనింగ్ స్కామ్‌లతో దోచుకునే పనిలో బిజీబిజీగా గడుపుతోందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మండిపడ్డారు. ఏపీలో అభివృద్ధి నిలిచిపోయిందని ధ్వజమెత్తారు. శనివారం శ్రీకాళహస్తిలో నిర్వహించిన బీజేపీ సంపర్క్ అభియాన్ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... ఏపీలో జరిగేవి అన్నీ స్కామ్ లేనని ఆరోపించారు. ఏపీలో అత్యంత అవినీతి ప్రభుత్వం ఉందని దుయ్యబట్టారు. శాంతిభద్రతల విషయంలో చేతులు ఎత్తేశారని, చట్టాన్ని అమలు చేయాల్సిన వ్యవస్థ పనిచేయటం లేదని తప్పుబట్టారు. వైసీపీ డబ్బు సంపాదనలో బిజీగా ఉందని, వైసీపీని తుదముట్టించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. రాయలసీమను వైసీపీ నిర్లక్ష్యం చేస్తోందని ధ్వజమెత్తారు. అనేక ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ఇవ్వడం లేదు కాబట్టే... రాష్ట్రంలో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయన్నారు. ఏపీ అభివృద్ధికి మోదీ సర్కారు ఎంతో కృషి చేసిందన్న ఆయన... ఒక్క ఛాన్స్ బీజేపీకి ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామన్నారు. తమకు ప్రజలు అవకాశం ఇస్తే రాయలసీమను ప్రగతిపథం వైపు మళ్లిస్తామని నడ్డా స్పష్టం చేశారు.

# విద్యుత్ చార్జీలు దిగిరావాలంటే జగన్‌రెడ్డి దిగిపోవాలి

## మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య




విద్యుత్ ఛార్జీలు దిగి రావాలంటే జగన్ రెడ్డి దిగి పోవాలని, పెరిగిన విద్యుత్ ఛార్జీలను నిరసిస్తూ నందిగామ పట్టణం కాకాని నగర్ నందు మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీల మోతతో సామాన్యుడి నడ్డి విరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరును ఆమె ఖండించారు. సీఎం ఇచ్చే ప్రతీ మాట, హామీ ప్రజల్ని మోసం చేయడమేనని, పేద ప్రజల నడ్డివిరిచేలా విద్యుత్ ఛార్జీలు పెం చారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం పెంచుకుంటూ పోతున్న విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో లోటు విద్యుత్ రాష్ట్రంగా ఉన్న ఏపీని మిగులు విద్యు త్ రాష్ట్రంగా చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడికి దక్కితే... నాలు గేళ్ల పాలనలో ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి దోచుకున్న వైనం జగన్‌దేనన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

## పోలవరం చూడాలంటే,

# వీసా కావాలా?

## తెలుగుదేశం బృందాన్ని అరెస్ట్ చేయడం దుర్మార్గం

## టీడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



పోలవరం ప్రాజెక్టు ఏమైనా నిషేధ ప్రాంతమా? పోలవరాన్ని సందర్శించే అర్హత ప్రతిపక్షాలకు లేదా? పోలవరాన్ని చూడాలంటే ఏమైనా వీసా కావాలా ? తెలుగుదేశం పార్టీ నాయకులను అరెస్ట్ చేయటం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... జగన్ ప్రభుత్వంలో పోలవరాన్ని ప్రజాప్రతినిధులు కూడా చూసే పరిస్థితి లేదని, చంద్రబాబు హయాంలోనే 74% ఈ శాతం పనులు పూర్తి చేశారని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పోలవరాన్ని పూర్తి చేసినందుకు చంద్రబాబు ప్రతి సోమవారం పోలవరంలో భాగంగా సమీక్షలు చేసేవారని చంద్రబాబుతో అప్పటి మంత్రి దేవినేని ఉమా కూడా అక్కడే ఉండి, పనులను సమీక్షించే వారిని ఆయన తెలిపారు. పోలవరాన్ని జగన్ ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టును పరిశీలించడానికి వెళుతున్నా తెలుగుదేశం పార్టీ నాయకులు దేవినేని ఉమామహేశ్వరరావు, నిమ్మల రామానాయుడు, జవహర్ మరి కొందరు టిడిపి నాయకులను పోలీసులు అడ్డగించి, అక్రమ అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

చైతన్యరథం

# కమీషన్ల కోసం రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తిని చంపేస్తున్న జగన్

- మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

తమ కమిషన్ల కోసం, ఒక యూనిట్ రూ.4.75 విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రభుత్వ రంగంలోని విద్యుత్ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి, ప్రైవేటు రంగంలో యూనిట్ రూ. 16 కొనుగోలు చేసి ఆ భారాన్ని వినియోగదారుని పై వేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత తన అసమర్థత,కమిషన్ల కక్కుర్తి తో విద్యుత్ రంగాన్ని భ్రష్టు పట్టించారు. అధిక రేటుకు కరెంటు కొనుగోలు చేశామని,ఆ భారాన్ని ట్రుఅఫ్ చార్జీల పేరుతో వినియోగదారుని పై వేయడమే కాకుండా, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 2014-19 మధ్య వాడుకున్న విద్యుత్ కు కూడా ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో ఇప్పుడు వసూలు చేస్తున్నారన్నారు.

**జగన్మోహన్ రెడ్డి పాలనలో ఒక వైపు కరెంటు కోతలు - మరోవైపు బిల్లుల షాకులు**

2014 లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యే సమయానికి రాష్ట్రంలో 22 మిలియన్ల విద్యుత్ లోటు ఉండి, రోజుకు 9 నుండి 12 గంటలు విద్యుత్ కోతలు ఉండేవి. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన రెండు నెలల్లోనే తన అనుభవంతో విద్యుత్ కోతలే లేకుండా చేయడమే కాకుండా రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా చేశారని కొల్లు రవీంద్ర అన్నారు. చంద్రబాబు సమర్థతకు జగన్మోహన్ రెడ్డి అసమర్థతకు నిలువెత్తు నిదర్శనం రాష్ట్రంలోని విద్యుత్ రంగం. టిడిపి ఏపీని మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చింది. కొత్తగా పైసా చార్జీలు పెంచలేదు. తొమ్మిది వేల మెగావాట్ల ఇన్ స్టాల్డ్ కెపాసిటీ ని 19 వేల మెగావాట్లకు పెంచాం. ఈ నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం అదనంగా ఒక్క మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి చేసింది లేదు అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని



చెప్పి అధికారం లోకి వచ్చిన తరువాత ఏడు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.18093 కోట్లు భారం మోపిన జగన్మోహన్ రెడ్డి. నాసిరకం బొగ్గు కొని విద్యుత్ ఉత్పత్తి చేయడం వల్ల థర్మల్ కేంద్రాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి అన్నారు. విద్యుత్ టారిఫ్ కాకుండా అదనంగా ట్రుఅఫ్ ఛార్జీలు,ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో ప్రతి యూనిట్ కు అదనంగా 90 పైసలు బిల్లు లో వేస్తున్నారు. అదేవిధంగా గత టిడిపి హయాంలో కస్టమర్ ఛార్జీలు ఒక్కొక్క వినియోగ దారుని నుండి రూ.30 మాత్రమే వసూలు చేస్తే నేడు కిలోవాట్ కు రూ. 75 వంతున వసూలు చేస్తుండ టంతో ఇది పేద వారికి కూడా నెలకు రూ.150 భారం మోపారు. టారిఫ్ ప్రకారం అయ్యే బిల్లు ఎంత వస్తోందో ఇవి అన్ని కలిపి అంత వస్తుంది. ఇప్ప టికైనా ప్రభుత్వం వివిధ రూపాల్లో వేస్తున్న విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గిం చడం తో పాటు,విద్యుత్ కోతలు లేకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

# మేనిఫెస్టోలో అంశాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలి

- మాజీ మంత్రి దేవినేని ఉమమహేశ్వరరావు

నందిగామలో జరిగిన భవిష్యత్తుకు గ్యారెంటీ నియోజకవర్గ చర్చావేదిక, విస్తృతస్థాయి సమావేశంలో తెదేపా శ్రేణులు, నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్యతో కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తుకు గ్యారంటీ అంటూ తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోను బలంగా ప్రతీ ఇంటికీ తీసుకు వెళ్ళాలన్నారు. మేనిఫెస్టోలో అంశాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించి , ఈ ప్రభుత్వం వారిని ఎలా మోసం చేస్తుందో తెలియజేయాలి. జగన్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలు, వ్యవస్థలకూ నష్టం కలిగిందన్నారు. మహిళలను శక్తి వంతులను చేయడం.. తల్లికి వందనం. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు.. రైతుల సమస్యలు.. బీసీ లకు రక్షణ పై తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టో ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యతను టీడీపీ శ్రేణులు స్వీకరించాలి. ఒక సైకో, ఉన్మాది, ఫ్యాక్షనిస్టుతో 4సంవత్సరాలు పోరాడామన్నారు. నాడు చంద్రబాబు తెచ్చిన డ్వాక్రా పథకాలతో మహిళ ఈ రోజు కుటుంబానికి అండగా నిలబడింది.



పేదవాళ్లని ధనవంతులుగా తీర్చిదిద్దే కార్యక్రమానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. మీ పరిపాలన మాకొద్దు అంటూ మైలవరం దోపిడీ దారులను.. నందిగామ వసూల్ బ్రదర్స్ ను మూడు నెలల్లోనే ప్రజలు తిరస్కరించారన్నారు. ఎవరైతే పార్టీకి కష్టకాలంలో ఉన్న ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రైతులకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదు వేల కోట్లతో చింతలపూడి ఎత్తిపోథకం తెచ్చి 4వేల కోట్లు ఖర్చుపెడితే.. 4సంవత్సరాలుగా మూలన పడేసారు. కొండలు, చెరువులు దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజలకు మంచినీరు ఇవ్వడంలో మైలవరం ఎమ్మెల్యేకు లేదని దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ 70శాతం పూర్తిచేసిన కేతవేరునిపాడు ఎత్తిపోతల పదకం ఏమయ్యింది? నాలుగేళ్ళలో ఎందుకు పూర్తిచేయలేక పోయారని దేవినేని ఉమా ప్రశ్నించారు.

# మహాశక్తి పథకం మహిళలకు ఆలంబనం : నర్రా క్రాంతి

టీడీపీ మహానాడులో పార్టీ అధినేత చంద్ర బాబునాయుడు మేనిఫెస్టోలో ప్రకటించిన మహాశక్తి పథకం రాష్ట్ర మహిళ లకు అన్ని విధాలుగా అలంబనగా నిలుస్తుందని టీడీపీ మహిళా విభాగం నేత, యూనిట్ ఇన్చార్జి నర్రా క్రాంతి పేర్కొ న్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు సూచనల మేరకు శనివారం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి శివారు జక్కంపూడి కాలనీలో ఇంటింటికి తిరిగి టీడిపి మేనిఫెస్టో పై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మహిళకు రూ.1500 ఆర్థిక సహాయం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం పథకాలు విని వైసీపీ నాయకుల



గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. ఖచ్చితంగా ఈ పథకాలు రాష్ట్ర మహిళా లోకాన్ని ఆకట్టుకుంటాయని, టీడీపీని అధికారంలోకి తీసుకొస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా నేతలు సుందర లక్ష్మి కళ్యాణి, నీలం లక్ష్మి, షేక్ షబీనా, హసీనా, గుండాల కళావతి, కౌసల్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సైకో జగన్ విద్యుత్ ఛార్జీలతో రాష్ట్ర ప్రజల నడ్డివిరుస్తున్నారు

- మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ



ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే గౌరవ శ్రీమతి కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో.. ఆలూరు పట్టణం తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ప్రస్తుతం జగన్ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి రాష్ట్ర ప్రజల నడ్డివిరుస్తున్న విషయంపై మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. సుజాతమ్మ మాట్లాడుతూ ముఖ్యంగా అన్ని విధాలుగా ఈసైకో జగన్ రాష్ట్ర ప్రజలను దోచుకుంటున్న విషయం ఓటుహక్కుఉన్న ప్రతి వ్యక్తికి తెలుసన్నారు.కాబట్టి రాబోయే అసెంబ్లీ ఎలెక్షన్స్ లో జగన్ పాలనకు ప్రజలు తమ ఓటుహక్కుతో బుద్ధిచెప్పి ఇంటికి సాగనంపడానికి రెడీగా ఉన్నరన్నారు. ఈకార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గ వివిధమండలాల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,వివిధ హెూదాలలో ఉన్న టిడిపి నాయకులు,కార్యకర్తలు మరియు టిడిపి మహిళా సంఘాల నాయకులు యూత్ లీడర్స్, టిఎన్టియూసీ, ఐటీడిపి, టిఎన్ఎస్ఎఫ్ యూత్, నందమూరి ఫ్యాన్స్ కోట్ల అభిమానులు, టిడిపి అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగింది.



మదనపల్లె నియోజకవర్గంలో నీరుగట్టువారిపల్లి అన్నా క్యాంటీన్ వద్ద నందమూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా కేక్ కట్టింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మదనపల్లె సీనియర్ బాలకృష్ణ అభిమానులకి సన్మానం చేసి, అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన మదనపల్లె మాజీ శాసనసభ్యులు. పెద్ద ఎత్తున బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

# షాక్ కొడుతున్న కరెంట్ ఛార్జీలు

- ⇦ ఉచిత విద్యుత్ హామీ అమలులో విఫలమైన జగన్
- ⇦ ఆర్థిక లోటును పూడ్చడానికి ప్రజలపై పడుతున్న భారం
- ⇦ నాసిరకం పరికరాల కొనుగోలే విద్యుత్ కోతలు, లో ఓల్టేజికి కారణం
- ⇦ ఈ రాష్ట్రానికి ప్రణాళికలతో పనిచేసే ప్రభుత్వం అవసరం
- ⇦ విద్యుత్‌చార్జీల పెంపు, ఇబ్బందులపై స్పందించిన మాజీ మంత్రి అమర్



ఆంధ్రప్రదేశ్ లో కరెంట్ చార్జీలు షాక్ కు గురి చేస్తున్నాయని మాజీమంత్రి అమర్నాథ్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో నెలకొన్న విద్యుత్ ఛార్జీల పెంపు మరియు ప్రజలు పడుతున్న ఇబ్బందులపై స్థానిక కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్ చార్జీలను ఒక్క రూపాయి కూడా పెంచలేదని అలాంటిది జగన్ అధికారం లోకి వచ్చిన నాటి నుంచి నేటికి ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెరిగాయన్నారు. కరెంటు కోతలతో రైతులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తక్కువ వోల్టేజ్ విద్యుత్ సరఫరా కారణంగా చేనేత కార్మికులు, ఆక్వా రైతులుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామన్న జగన్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయడంలో విఫలమయ్యారని రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కనీసం మూడు నాలుగు గంటలు కరెంటు కూడా అందడం లేదన్నారు. వైయస్ అవినాష్ రెడ్డికి చెందిన షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ నుంచి రూ.2624 కోట్లు ఖర్చు చేసి నాసిరకం విద్యుత్ పరికరాలను ఈ ప్రభుత్వం కొనుగోలు చేయడంతోనే విద్యుత్ కోతలు, లో వోల్టేజీ తదితర సమస్యలు ఏర్పడ్డాయి అన్నారు. ఇక డిస్కమ్ లు ఎదుర్కొంటున్న ఆర్థిక లోటును పోర్చడానికి జగన్ సర్కార్ ప్రజలపై భారం మోపుతూనే ఉందని, విద్యుత్ చార్జీల పెంపు కారణంగా 1.47 కోట్ల కుటుంబాలపై భారం పడుతుంద న్నారు. ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని జగన్ హామీ ఇచ్చి, నేడు ఆ మాట తప్పి కేవలం ఎస్సీ ఎస్టీ కాలనీలకు మాత్రమే పరిమితం చేశారన్నారు. ఇక రైతులకు సకాలంలో ప్రత్యక్ష నగదు చెల్లింపులు చేయకుండా స్మార్ట్ మీటర్ల పేరుతో ఈ ప్రభుత్వం దోపిడీ చేయాలనుకుంటున్నద న్నారు. కేంద్రం తీసుకునే రైతు వ్యతిరేక నిర్ణయాలను తెలంగాణ ప్రభుత్వం బల్లగుద్ది మరి వ్యతిరేకించిందని కానీ జగన్ రెడ్డి మాత్రం తనపై ఉన్న కేసుల నుంచి బయటపడేందుకు కేంద్రం తీసుకున్న నిర్ణయాలకు వంత పాడుతున్నారన్నారు. చంద్రబాబు హయాంలో మిగులు విద్యుత్ ను సాధించి దక్షిణ భారతదేశంలో ఏపీ మొదటి స్థానంలో ఉండేదని, నీతి ఆయోగ్ ఎనర్జీ ఎఫిషియన్సీ ప్రిపేర్డ్ నెస్ ఇండెక్స్ లో అగ్రగామి లో నిలచి, ప్రపంచ బ్యాంకు ఎనర్జీ ఎఫిషియన్సీ ఇంప్లిమెంటేషన్ రెడ్నెస్ లో రాష్ట్ర మొదటి స్థానంలో నిలిచిందన్నారు. రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలు రావడానికి జనాభా నుండి పెరుగుతున్న డిమాండ్ ను తీర్చడానికి మరియు ఆర్థిక నిర్వహణ కోసం ఆంధ్రప్రదేశ్ కు మరిన్ని పునరుత్పాదక ఇందన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడా నికి 10 సంవత్సరాల ప్రణాళికలతో పనిచేసే ప్రభుత్వం అవసరం అన్నారు. పునరుత్పాదక ఇందనాన్ని కలపడానికి సరైన ప్రణాళికతో, 10 సంవత్సరాల కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మొత్తం 76వేల కోట్లు ఆదా చేయవచ్చని ఏ దిశగా తగిన చర్యలు తీసుకోవడంలో టిడిపికి మంచి చరిత్ర ఉందని, ఇప్పుడు అటువంటి పాలనను టిడిపి మాత్రమే ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు అందించగలదని ఆయన పేర్కొన్నారు.

## కందుకూరు నియోజకవర్గంలో ఇంటింటికి కార్యక్రమంలో పాల్గొన్న ఇంటూరి



కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటింటికి మీ ఇంటూరి కార్యక్రమాన్ని కందుకూరు మండలంలోని మహదేవపురం గ్రామంలో శనివారం ప్రారంభించారు. గ్రామంలోని అంకమ్మ తల్లి దేవస్థానంలో, ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం,నియోజకవర్గ పరిశీలకురాలు కె. కుసుమ కుమారి, ఇతర నాయకులు పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు. మీడియాతో మాట్లాడిన అనంతరం శ్రీనివాస కాలనీలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఇటీవల మహానాడులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన 6 అంశాలను వివరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టా హరికృష్ణ, పార్టీ నాయకులు ఓరుగంటి వెంకట్రావు, ఓరుగంటి శేషారావు, గుళ్ళా సుధాకర్, కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎటపాక మండలం పురుషోత్తపట్నం పంచాయతీ శ్రీరామ నగర్ కాలనీ గ్రామంలో వైఎస్ఆర్సిపిని వీడి 28 కుటుంబాలు టిడిపిలో చేరినారు. టిడిపి కండువా కప్పి ఆహ్వానించిన రంపచోడవరం నియోజవర్గం టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే శ్రీ మతి వంతల రాజేశ్వరి రంపచోడ నియోజవర్గం పరిశీలకులు ఎర్ర వేణుగోపాల్ రాయుడు, టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు.

## పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలి

- నాణ్యమైన విద్యుత్‌ను అంతరాయం లేకుండా సరఫరా చేయాలి
- ప్రత్తిపాడు టీడీపీ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా డిమాండ్



ప్రత్తిపాడు మండలం, పెదశంకర్లపూడిలో మీడియాతో మాట్లాడిన సత్యప్రభరాజా గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు ఒక్కసారి కూడా విద్యుత్‌చార్జీలు పెంచ లేదు. జగన్ ప్రభుత్వం వచ్చాక ఇప్పటికే 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు. జగన్‌ప్రభుత్వంలో కూడా గత నెల విద్యుత్ బిల్లులకి ఈ నెల విద్యుత్ బిల్లులు తీవ్ర వ్యత్యాసం ఉందని ఆరోపించారు. మాట తప్పను.. మడమ తిప్పను అని చెప్పే జగన్ పేదల కు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అని చెప్పి మాట తప్పాడు.ఈ విధంగా విద్యుత్ చార్జీలు పెంచడం దారుణం అన్నారు. ప్రస్తుత రోజుల్లో ఈ ప్రభుత్వం విద్యుత్ విషయంలో చేస్తున్న ఆర్థిక దోపిడీని ప్రజలలో ప్రచారం చేయాలి అని ఈ సందర్భంగా ఆమె కోరారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## జగన్ స్వార్థంతో విద్యుత్ రంగం కుదేలు

- అప్రకటిత కోతతో ఏపి అంధకారం
- టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు



ముఖ్యమంత్రి జగన్ స్వార్థం తో విద్యుత్ రంగం కుదేలు అయిపోయిందని, అప్రకటిత కోత తో ఆంధ్రప్రదేశ్ అంధకారంగా మారిందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు అన్నారు. తన స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం లో మాట్లాడారు. ప్రజల పై భారం మోపుతూ విద్యుత్ ఛార్జిలు నాలుగేళ్ల లో అరుసార్లు పెంచరన్నారు. అవినాష్ రెడ్డి, విజయసాయి రెడ్డిల కంపెనీ లకు లాభం చేకూర్చే విధంగా ప్రజల సొమ్ము దోచేస్తున్నారని రమణబాబు అన్నారు. స్మార్ట్ మీటర్లు పెద్ద స్కామ్, పదివేలు ఖరీదు లేని ఈ మీటర్లు 31 వేల రూపాయలకు అమ్మడం చాలా దారుణం అన్నారు. సైకో ప్రభుత్వాన్ని సాగ నాంపకపోతే రాష్ట్ర మరింత అదోగతి పాలవుతుందని ఆయన అన్నారు. అల్లాడ స్వామి నాయుడు మాట్లాడుతూ ఆక్వా రైతు లను నట్టేట ముంచేసారన్నారు.ఈ సమావేశం లో నల్లా స్వామి, పెచ్చేట్టి విజయలక్ష్మి, కర్రి దత్తుడు, మాకినేడి అన్నపూర్ణ, బొర్రా చిట్టిబాబు, పచ్చిగోళ్ళ నల్సిబాబు, పెదిరెడ్డి నాయుడు, చింతల పూడి సత్తిబాబు, ఆశెట్టి అదిబాబు, వల వల శివరావు, భాస్కర్ల రామకృష్ణ, జయంతి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# పేదలపై విద్యుత్ ఛార్జీల భారం మోపిన పెత్తందారీ ప్రభుత్వం

- అసలు ఛార్జీలు కంటే కొసరు ఛార్జీలే ఎక్కువ
- పెంచిన ఛార్జీలు తగ్గించక పోతే ఎ.పి.ఎస్.ఇ.బి. డి.ఇ.ఇ. కార్యాలయాన్ని ముట్టడిస్తాం
- గూడూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ వెల్లడి



సామాన్య పేద,మధ్యతరగతి ప్రజలపై భారం మోపుతూ తొమ్మిదో సారి విద్యుత్ ఛార్జీలు పెంచిన ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని గూడూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపి గూడూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ టిడిపి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో అప్పుడు ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న నేటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఊరూరా తిరుగుతూ అప్పుడు సీఎంగా ఉన్న చంద్రబాబు నాయుడు విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలు, పెట్రోల్ చార్జీలు బాదుడే బాదుడు అంటూ తప్పుడు ప్రచారం చేశారని , ఇప్పుడు జగన్ ముఖ్యమంత్రి అయి అధికారంలో వచ్చినప్పటి నుంచి అదే విద్యుత్ చార్జీలు ,ఆర్టీసీ చార్జీలు ,పెట్రోల్, డీజిల్ ధరలు నిత్యావసర ధరలు ఇంటి పన్నులు, చెత్త పన్నులతో ప్రజలను బాదుడే బాదుడు అని విమర్శించారు. ఈ సందర్భంగా గతంలో జగన్మోహన్ రెడ్డి భాధుడే బాదుడు అంటూ ప్రచారం చేసిన మాటలను ఆయన విలేకరులకు వినిపించి అప్పుడు చంద్రబాబు మీద ప్రచారం చేసిన అబద్ధాలను ఇప్పుడు జగన్ నిజం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. వెంటనే ఈ అదనపు చార్జీలు వసూళ్ళు ఎత్తివేయాలని లేనిచో విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన నిర్వహిస్తా మన్నారు. ఈ మీడియా సమావేశంలో పట్టణ అధ్యక్షుడు పులిమి శ్రీనివాసరావు, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి జిల్లు చెంచు రామయ్య, తిరుపతి పార్లమెంటు క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, మాజీ కౌన్సిలర్ వాటంబేటి శివకుమార్, నియోజకవర్గ ఎస్.సి. సెల్ అధ్యక్షుడు ఏసుపాక పెంచలయ్య, తెలుగు యువత నాయకులు వేముల సునీల్, గుండాల సందీప్, నాయకులు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# టిడిపితోనే ప్రజలు భవిష్యత్తు గ్యారెంటీ : పాలకుర్తి తిక్కారెడ్డి



రాష్ట్రంలో ప్రజలు జగన్ మోహన్ రెడ్డి ని నమ్మే పరిస్థితిలో లేరు అని తెలుగు దేశం పార్టీ తోనే భవిష్యత్తుకు గ్యారంటీ అని కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మంత్రాలయం నియోజకవర్గం టిడిపి ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. వారు మంత్రాలయం లో హెచ్చ్ ఆర్ బి కళ్యాణ్ మండపంలో మండల కన్వీనర్ పన్నాగ వెంకటేశప్పస్వామి అధ్యక్షతన తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు భవిష్యత్తుకు - గ్యారంటీ కార్యక్రమం పై నియోజకవర్గం స్థాయి చర్చా వేదిక కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన లో పూర్తిగా విఫలం అయింది అని తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మహానాడు లో ప్రజలు కోసం ప్రకటించిన మ్యానిఫెస్ట్, మహాశక్తి, యువగళం, అన్నదాత, ఇంటింటికి నీరు, బిసిలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్ అనేక ప్రయోజనాలు బడుగు బలహీన వర్గాలు కోసం అద్భుతమైన పాలన అదించండానికి మళ్లీ మన రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని మంత్రాలయం నియోజకవర్గంలో ప్రతి గ్రామ, మండల, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర నాయకులు కార్యకర్తలు అందరు కలిసి మంత్రాలయం నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరవేయడానికి కష్టపడి పని చేయాలి. నారా చంద్రబాబు నాయుడు ఏ ఆదేశాలకు పిలుపునిచ్చిన కష్టపడి పని చేయాలని మహానాడులో ప్రకటించిన మ్యానిఫెస్ట్ ను ప్రతిఒక్కరికీ తెలియచేయాలని జగన్ రెడ్డి పని అయిపోయిందని వచ్చేది టిడిపిదే అధికారమని రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారు మంత్రాలయం నియోజకవర్గంలో పాలకుర్తి తిక్కారెడ్డి ఎమ్మెల్యే అవుతారని టిడిపి జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి,తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప డేని,తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి, ఐటిడిపి బృందం, తెలుగు యువత,టి యన్ యస్ ఎఫ్ నాయకులు, అన్ని గ్రామాలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో ఘనంగా బాలయ్య జన్మదిన వేడుకలు



హిందుపురం శాసనసభ్యులు, నటరత్న నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు గుంటూరు జిల్లా టిడిపి కార్యాలయంలో 52వ డివిజన్ అధ్యక్షులు మర్రిపాటి శ్రీను ఆధ్వర్యంలో టీడీపీ నేతలు ఘనంగా నిర్వహిం చారు. ముందుగా కేక్ కట్ చేసి బాలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... ఒక నటుడిగానే కాకుండా, ప్రజా సేవ చేస్తూ క్యాన్సర్ ఆసుపత్రిని స్థాపించి ఎంతో మందికి వైద్య సేవలు అందిస్తున్న గొప్ప వ్యక్తి నందమూరి బాలకృష్ణ అని కొనియాడారు. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకొని నిత్యం ప్రజా సేవ చేస్తూ ఉండాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డేగల ప్రభాకర్, మద్దిరాల మ్యాని, కసుకుర్తి హనుమంతరావు, ముత్తినేని రాజేష్, అడక శ్రీను, ఈరంటి వరప్రసాద్, మస్తాన్ వలి, దాసరి రమణ, దాసరి జ్యోతి, గుంటుపల్లి శేషగిరిరావు, కొత్తూరి వెంకట్, యాకోబు, దయారత్నం, మణికుమారి, పాలడుగు రత్నకుమారి, ఉప్పతల్లా సాంబశివరావు, పోపూరి నరేంద్ర, ఉప్పుటూరి పేరయ్య, కన్నసాని బాజీ, కొండెపు శేఖర్ బాబు, వకుళాదేవి, కంచర్ల సాంబశివరావు, ప్రమీల, రమాదేవి, తదితర ముఖ్య నాయకులు, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాటి ఫౌండేషన్ 'అన్న క్యాంటీన్' వద్ద బాలయ్య పుట్టినరోజు వేడుకలు

నందమూరి బాలకృష్ణ పుట్టినరోజును పురస్కరించుకుని చిలకలూరిపేట గడియార స్తంభం సెంటర్ లోని ప్రత్తిపాటి ఫౌండేషన్ 'అన్న క్యాంటీన్' వద్ద స్టేట్ వైడ్ నందమూరి అభిమాన సంఘం ఆధ్వర్యంలో నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. బాలకృష్ణ జన్మదినం సందర్భంగా హ ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ వద్ద ఎన్టీఆర్ రఫీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 12వ రోజు అన్న క్యాంటీన్ వద్ద 600 మందికి పైగా నిరుపేదలకు, కార్మికులకు భోజనాలు సరఫరా చేశారు. అన్న క్యాంటీన్ వద్ద నందమూరి అభిమానాల సంఘం ప్రతినిధులు స్వచ్ఛందంగా సేవలు అందించారు. కార్యక్రమంలో నందమూరి అభిమానులు, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.



చైతన్యరథం

# అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని అఖిలపక్షాల భేటీ

- అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశాలు
- టీడీపీ అధికారంలోకి వచ్చాక అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను పరిష్కరిస్తాం
- అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను పరిష్కరించడంలో జగన్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు
- నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట సిపిఐ పార్టీ కార్యాలయం లో అగ్రి గోల్డ్ బాధితులు,ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని రాజకీయ పార్టీలతో కలిపి అఖిల పక్షబేటీ నిర్వహించారు. నరసరావుపేట సిపిఐ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో నరసరావుపేట నియోజక వర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చదలవాడ మాట్లాడుతూ.. సంవత్సరా లుగా అగ్రిగోల్డ్ బాధితులకు అండగా నిలబడి పోరాటం చేస్తున్న సిపిఐ నాయకులను డాక్టర్ చదలవాడ అరవింద బాబు అభినందించారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తుంటే ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న జగన్ రెడ్డి అడ్డగించారని చదలవాడ ఆరోపించారు. జగన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి రాగానే అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకుంటామని అబద్ధపు హామీలతో అధికారం లోకి వచ్చి అధికారంలోకి వచ్చాక అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రిగోల్డ్ బాధితులకు సమస్యలు విని మేము చేసిన రూ. 5000, రూ.10,000 ఆర్థిక సాయం చాలా చిన్న మొత్తం అని టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడు తో మాట్లాడి అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు దాచుకున్న అగ్రి గోల్డ్ ప్రీమియం 3000 కోట్లు తిరిగి చెల్లించడం ప్రభుత్వానికి పెద్ద విషయం కాదని అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పై జగన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బాధితులకు పరిహారం అందించాలని డాక్టర్ చదలవాడ అరవింద బాబు డిమాండ్ చేశారు. 93 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులు ఇబ్బందులు పడు తుంటే జగన్ రెడ్డి కనీసం చీమకుట్టినట్టు కూడా లేదని జగన్ రెడ్డి,ఎమ్మెల్యేలు మాఫియాతో ప్రజాధనాన్ని దోచుకోవడంలో బిజీగా ఉన్నారని డా??చదలవాడ ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, నరసరావుపేట కాంగ్రెస్ ఇన్-ఛార్జ్ అలెగ్జాండర్,నవతరం పార్టీ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం,సిపిఐ జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు,శ్రీకృష్ణ చైతన్య విద్యా సంస్థల అధినేత కొల్లి బ్రహ్మయ్య, పట్టణ మాజీ కౌన్సిలర్ కొర్నెపాటి సంజీవ్ రావు పాల్గొన్నారు.

## ఘనంగా బాలయ్య జన్మదిన వేడుకలు



సినీ నటుడు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నందమూరి బాలకృష్ణ జన్మదినాన్ని నగర నియోజకవర్గ ఇన్చార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను... కార్యక్రమానికి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఆనం రామనారాణరెడ్డి, జేసీ జనార్ధన్ రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, మాలెపాటి సుబ్బా నాయుడు,బొమ్మి సురేంద్ర, జెన్నీ రమణయ్య,బుల్లెట్ రమణ ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్న బీద రవిచంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి జిల్లాలో బాలకృష్ణ జన్మదిన వేడుకలు



సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలో గల టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కె.ఈరన్న ఆధ్వర్యం లో తండ్రికి తగ్గ తనయుడిగా పేదల పక్షాన నిలబడుతోన్న గొప్ప నాయకుడు, సినిమా పరిశ్రమలో ఏ మాత్రం తగ్గని చరిష్మాతో ప్రేక్షకులను అలరిస్తోన్న నట సింహం హిందూపురం శాసనసభ్యులు బాలకృష్ణ జన్మదినం సందర్భంగా పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధ్య కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కె.ఈరన్న జన్మదిన వేడుకలు సంబరంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు, రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ పాండురంగప్ప, మాజీ ఎంపీపీలు ఆదినారాయణ, అశ్వత్థామ ప్ప,మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్,టి.డి. పల్లి మంజునాథ్, ఈశ్వరప్ప, మాజీ వైస్ మున్సిపల్ చైర్మన్ పరమేష్, పత్తి కుంట నరేష్, ఈశ్వర్ సాగర్, అచ్చం పల్లి రమేష్, మూర్తి నాయక్,కరియన్న, శివానద, చెన్నయ్య,శ్రీనివాసులు,అంజి, రమేష్,శంకర్,శివప్ప,బాలు, మరియు నాయకులు కార్యకర్తలు బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లులతో షాక్

- మొహమ్మద్ నసీర్




గత నాలుగు సంవత్సరాల నుండి విద్యుత్ ఛార్జిలా పేరుతో, సర్దుబాటు ఛార్జిల పేరుతో, కాషన్ డిపాజిట్ పేరుతో, సర్చారిగిలా పేరుతో, ఏడు సార్లు విద్యుత్ బిల్లును పెంచారు. సామాన్య మధ్య తరగతి ప్రజల పై 31,700 కోట్ల భారాన్ని మోపారని, కరెంటు బిల్లు ముట్టుకుంటే షాక్ కొట్టె పరిస్థితులు ఉన్నాయని విద్యుత్ బిల్లులు కట్టలేక ఇబ్బందులు పడ్తున్నారని, ప్రజా వ్యతిరేకతను ప్రజా బ్యాలెట్ ద్వారా ప్రభుత్వాన్ని తట్టి లేపడం జరుగుతుందని. శనివారం స్థానిక పొన్నూరు రోడ్డు పై నసీర్ ప్రజాబ్యాలట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, మైనారిటీ అధ్యక్షులు జమీర్ ఖాన్, రెహ్మాన్, గాలి సతీష్, సూరే శ్రీనివాసరావు, గోళ్ళ ప్రభాకర్, ఎల్లావుల అశోక్, అబ్దుల్ సలీం, మురళి, ఖలీల్, ఖాసీం, ఖాదర్ పాల్గొన్నారు.



ప్రియతమ శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ 63వ జన్మదిన సందర్భంగా హిందూపురం టౌన్ 5 వ క్లస్టర్ ఇన్‌చార్జ్ మద్దిపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రేమసదన్ నందు పిల్లలచే ప్రార్థన చేసి వారి సమక్షంలో కేక్ కటింగ్ చేశారు.
అనంతరం ప్రేమసధన్ పిల్లలకి పుస్తకాలు పెన్నులు అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది.

చైతన్యరథం

# నిత్యం విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు

## గురుజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



వైసీపీ ప్రభుత్వ హయాంలో నిత్యం విద్యుత్తు కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో దేశంలోనే ఏపీలో మిగులు విద్యుత్ రాష్ట్రంగా చంద్రబాబు మార్చారని. వైసీపీ అధికారంలోకి వచ్చాక కరెంటు కోతలతో ప్రజలు, రైతులు, అన్ని వర్గాల వారు ఇబ్బందులు పడుతున్నారని పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఏపీలో మిగులు విద్యుత్తు ఉండగా, జగన్ అధికారంలోకి వచ్చాక పవర్ హాలిడే ప్రకటించారు. 2022 నుండి ప్రతిరోజు 40 నుండి 50 మిలియన్ల విద్యుత్తు కొరత ఏర్పడుతున్నది. రైతులకు తొమ్మిది గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తు అందిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన వైఎస్ జగన్ ఇప్పుడు రోజుకు మూడు నాలుగు గంటలు కూడా రైతులకు కరెంటు అందించలేని స్థితిలో ఉన్నాడు. జగన్ తమ్ముడైన అవినాష్ రెడ్డికి చెందిన "షిరిడి సాయి ఎలక్ట్రికల్" నుండి 2624 కోట్లు ఖర్చు చేసి నాసిరకం విద్యుత్ పరికరాలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసింది. నాసిరకం విద్యుత్ పరికరాల వలన నిత్యం "లో వోల్టేజి" విద్యుత్ కోతలు ఏర్పడి ప్రభుత్వానికి భారీగా నష్టం వస్తున్నా, విద్యుత్తు పరికరాలు విక్రయించే అవినాష్ రెడ్డి కంపెనీకి మాత్రం రెండితల ఆదాయం పెరిగింది.అదీ ఎస్సీ. ఎస్టీ కుటుంబానికి రెండు వందల యూనిట్లు ఉచిత విద్యుత్తు అందిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి, నేడు మాట తప్పి ఎస్సీ,ఎస్టీ కాలనీలకు మాత్రమే పరిమితం చేశారు. కాలనీలలో కాకుండా ఎస్సీ. ఎస్టీ లకు ఉచిత విద్యుత్తు అందటం లేదు. 2016 నాటికి గుజరాత్ తర్వాత గ్రామీణ ప్రాంతాలకు 100% విద్యుత్ సరఫరా చేసిన ఘనత ఏపీలో చంద్రబాబు నాయుడు నిలిపాడు. టీడిపి అధికారంలో ఉన్నప్పుడు 36 లక్షల కొత్త విద్యుత్ కనెక్షన్లు ఇస్తే వైసిపి ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో ఎనిమిది లక్షలు కనెక్షన్లతో సరిపెట్టింది. 73 ఏళ్ల రాష్ట్ర చరిత్రలో 20 మంది ముఖ్యమంత్రులు 22 వేల మెగా వాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేస్తే, ఒక చంద్రబాబు నాయుడు 15 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేలా చేశాడు. టీడిపి అధికారంలో ఉన్నప్పు డు విద్యుత్ ఛార్జీలు ఒక్క రూపాయి కూడా పెంచలేదు. అలాంటిది ఈ సైకో జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఏడు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచాడు. టీడిపి హయాంలో 50 యూనిట్ల వరకు రూ.1.45 పైసలు విద్యుత్ ధర ఉండగా, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 75 యూనిట్లకు మూడు రూపాయలు చొప్పన వసూలు చేస్తున్నాడు. రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల లో చార్జీల పేరుతో వైసీపీ ప్రభుత్వం రూ.3669 కోట్ల రూపాయల భారాన్ని 1.47 కోట్ల కుటుంబాలపై, వాణిజ్య ,పారిశ్రామిక రంగాల కనెక్షన్ లపై మోపడం జరిగింది. అంతేకాకుండా అదనపు లోడ్ చార్జీల పేరుతో వినియోగదారులపై సుమారు రూ.5000 వేల రూపాయల భారాన్నిమోపుతుందన్నారు. రైతులకు సకాలంలో ప్రత్యక్ష నగదు చెల్లింపులు చేయకుండా స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రభుత్వం కొత్త దోపిడీని ప్రజలు ఒప్పుకునే పరిస్థితిలో లేరు. కస్టమర్ చార్జీల పేరుతో ప్రభుత్వం రైతుల నుంచి నెలకు ?30 రూపాయలు దోచుకుంటు ంది. కేంద్రం తీసుకునే రైతు వ్యతిరేక నిర్ణయాలను తెలంగాణ ప్రభుత్వం మాకు వద్దని వ్యతిరేకిస్తున్నా, జగన్ మాత్రం తనపై ఉన్న కేసుల నుంచి బయటపడేం దుకు కేంద్రం తీసుకున్న నిర్ణయాలకు వంత పాడుతున్నాడు. టీడిపి ప్రభుత్వం 2017 నుండి 2019 వరకు రాష్ట్రంలో విద్యుత్ అవసరాల కోసం దాదాపు 20.246 కోట్ల రూపాయల ఖర్చు చేయ గా. వైసిపి ప్రభుత్వం 2019 నుండి 2023 మధ్యకాలంలో ప్రజల నుండి భారీ విద్యుత్తు టారిఫ్. జరిమా నాలు వసువులు చేసినా కూడా 25.367 కోట్లు ఖర్చు చేయటం జరిగింది. వైయస్ అవినాష్ రెడ్డికి సంబంధించి షిరిడి సాయి ఎలక్ట్రికల్ లిమిటెడ్ కంపెనీకి 30 వేల విలువ చేసే ఒక్కో ట్రాన్స్ఫార్మర్ 60 వేల రూపాయలకు కొనుగోలు చేసి అవినాష్ రెడ్డి కుటుంబా నికి చెందిన కంపెనీకి వైసిపి ప్రభుత్వం బాగా లబ్ధి చేకూర్చింది. 1.67 లక్షల మెగావాట్ల విలువైన రే న్యువబుల్ ఎనర్జీకి సంబంధించిన ఎంఓయూ లను సాకుగా చూపుతూ 9.57 లక్షల పెట్టుబడి పేరుతో నిస్సహా య రైతుల నుండి 10 లక్షల ఎకరాల భూమిని సేకరించారు. దీనికి క్యాబినెట్ నుంచి ఆమోదం రావటం కూడా గమనార్హమన్నారు. వ్యవసాయ, గృహ రంగాల కోసం ఒక్కో స్మార్ట్ మీటర్ 18 వేల రూపాయలు చెల్లించి మరీ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. ఈ కొనుగోలులో మొత్తం 17వేల కోట్ల రూపాయల కుంభకోణం జరుగుతుంది. దీనిలో ఆదాని కి కమీషన్ రూపంలో 12 వేల కోట్లు అందనున్నది . హైదరాబాదు లోని హిందూజా గ్రూప్ నుండి 11 ఎకరాలు భూమిని తీసుకొని సమస్త ఒక యూనిట్ కరెంటు ప్రభుత్వానికి ఇవ్వక పోయినా హిందూజా సంస్థకు 2,834 కోట్ల రూపాయల ఆర్డర్లను ఇచ్చింది. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీ 2014 జూన్ నుంచి జాతీయ పాదక జాతీయ విద్యుత్ పునరుర్ధదక ఇంధనం కోసం ఏపీ లో 36.304 కోట్ల రూపాయలు కేటాయించారు. ఇది ప్రధానంగా కరువు పీడిత రాయలసీమ మండలాలలో 13 వేల మందికి ఉపాధి కల్పిస్తోంది. టీడిపి అధికారంలోకి వస్తేనే వ్యవసాయ, గృహ, వాణిజ్య పరిశ్రమల రంగాలకు అన్ని రాయితీలతో కూడిన నాణ్యమైన విద్యుత్తు అందించబడుతుంది.

## పేదలపై రూ.57వేల కోట్ల విద్యుత్ భారాలు మోపిన జగన్

- కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు విద్యుత్ కొనుగోళ్లు
- బినామీలకు దోచిపెట్టేందుకు షిర్డీ సాయికి అధిక ధరలకు టెండర్లు
- మన్నవ మోహనకృష్ణ



రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారుల బాధలు వర్ణనాతీతంగా తయారయ్యా యని, ఓ వైపు విద్యుత్ కోతలు, మరో వైపు విద్యుత్ బిల్లుల బాదుడుతో ఉక్కిరిబిక్కిరౌతున్నారు. నాలుగేళ్లలో 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి, డిస్కంల పేరుతో అప్పులు తెచ్చి రూ.57 వేల కోట్లు భారాలు మోపిన జగన్‌రెడ్డి.... తాజాగా ఇంధన సర్దుబాటు ఛార్జీలను ఏనెలకానెల వేస్తూ మరింత భారం మోపుతున్నారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకుడు మన్నవ మోహనకృష్ణ ధ్వజమెత్తారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ.... పార్టీ ఆదేశాల మేరకు శనివారం గుంటూరులో పత్రికా ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబునాయుడు స్థాపించిన అతి తక్కువ రేటుకు వచ్చే సోలార్, విండ్ విద్యుత్ ఒప్పందాలను రద్దుచేసి జగన్‌రెడ్డి ప్రభుత్వం కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్‌లో అధిక ధరల పెట్టి రూ.12 వేల కోట్లకు విద్యుత్ కొనుగోళ్లు చేసి ఆ భారాలను ప్రజలపై మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ నుండి రూ.60వేలు విలువ చేసే ట్రాన్స్ ఫార్మర్ లను లక్షా 30 వేలకు కొనుగోలు చేసి ప్రజాధనాన్ని బినామీలకు దోచిపెట్టారు. నాసిరకం పరికరాల వల్లే ఇటీవల వీ.టీ.పీఎస్ థర్మల్ ప్లాంట్‌లో బ్రేక్ డౌన్ సంభవించింది. బ్రేక్ డౌన్‌లను ప్రక్కదారి పట్టించేందుకు అసలు కారణాలను ప్రక్కన పెట్టి సాంకేతిక లోపంగా కలరింగ్ ఇస్తున్నారు. హిందుజా నుండి హైదరాబాద్‌లోని 11 ఎకరాలు కొట్టేసి క్విడ్ ప్రోకోగా వారికి డిస్కంల ద్వారా రూ.2,800 కోట్ల ప్రజాధనాన్ని కట్టబెట్టి సొంతలాభం చూసుకున్నారు. రూ.18 వేల స్మార్ట్ మీటర్‌ను రూ.30 వేలకు కొనుగోలు చేసి రూ.12 వేల కోట్లు కమీషన్ కొట్టేసేందుకు కుట్ర చేస్తున్నారు. 2014లో 22.5 మి.యూ లోటుతో నవ్యాంధ్రప్రదేశ్ ప్రస్తానం మొదలైంది. నాడు పట్టణాల్లో 8గంటలు, గ్రామాల్లో 12 గంటలు కరెంటు కోతలు వుండేవి. 2014లో 9 వేల మె.వాను 2018 నాటికి 19,080 మెగావాట్లకు పెంచి మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చాం. ఇతర రాష్ట్రాలకు అమ్మే స్థాయికి ఎదిగాం. విద్యుత్ వినియోగదారులపై టీడీపీ ప్రభుత్వం ఎటువంటి ఛార్జీలు పెంచలేదు. కానీ జగన్‌రెడ్డి నాలుగేళ్లలో ఒక్క మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి చేయకపోగా ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల్ని దోచుకుంటున్నారు. విద్యుత్ రంగాన్ని సంక్షోభంలో పడేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే చెల్లింది" అని మన్నవ తన లేఖలో ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.

## కృతివెన్ను సబ్ స్టేషన్‌వద్ద పెరిగిన విద్యుత్ ఛార్జీలకు నిరసన : కాగిత



పెరిగిన విద్యుత్ చార్జీలకు నిరసనగా పెడన నియోజవర్గం కృత్తివెన్ను మండలం కృత్తివెన్నుసబ్ స్టేషన్ నందు పెడన నియోజవర్గ ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. మీడియాతో కాగిత మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారులకు వచ్చిన దగ్గరనుంచి కరెంటు చార్జీలు విపరీతంగా పెంచుకుంటూ ట్రూ అప్ చార్జీలు ప్రజలపై భారం మోపుతూ అధిక చార్జీలు వసూలు చేయుడం జరుగు తోంది..కరెంట్ కోతలు ఎక్కువ ఇస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. విద్యుత్ ఛార్జీలు ఆక్వా రంగానికి విపరీతం గా పెంచుట వలన ఆక్వా రంగం పూర్తిగా నష్టపోతోంది . గృహ అవసరాలకు ఇచ్చే కరెంటును నాణ్యమైన కరెంటు ఇచ్చి గృహదారులకు కరెంటు సమస్య లేకుండా చేయాలని ఆక్వా రైతులకు పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించా లని అలాగే బంటుమిల్లి కృత్తివెన్ను మండలాలకు సంబంధించిన 132/133 కెవి పునరుద్ధించాలని ఇది పునరుద్దిచడం వలన కరెంటు సప్లై పూర్తిగా ఉండి ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని ఇన్చార్జి కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసీరావు, ప్రధాన కార్యదర్శి పిన్నేంట్టి రత్తయ్య టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో విద్యుత్ వ్యవస్థ కుప్పకూలే పరిస్థితి

**- ఈ ముఖ్యమంత్రి అసమర్థత వల్లే ... జ్యోతుల నెహ్రూ**



జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో ఈ ప్రభుత్వ అస్తవ్యస్త విధానాల వల్ల విద్యుత్ వ్యవస్థ కుప్పకూలే పరిస్థితి ఉందని దీనికి కారణం ఈ ప్రభుత్వం మేనేజ్మెంట్ లోపమే కారణమని అన్నారు. ఈ ప్రభుత్వం విద్యుత్ పై 58 వేల 188 కోట్లు అప్పులు చేశారని తన సోదరుడు అవినాష్ రెడ్డి కి చెందిన షిరిడి సాయి ట్రాన్స్ఫరల్ కంపెనీ నుండి క్విడ్ ప్రో ద్వారా 30 వేల రూపాయలు ట్రాన్స్ఫర్మర్లు 60,000 రూపాయలకు కొనుగోలు చేయడం, 7వేల రూపాయలు స్మార్ట్ మీటర్లు 37000 వసూలు చేయడం వంటి కారణాలతో విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. గత టీడిపి ప్రభుత్వంలో ఒక రూపాయి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచకుండా వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ అందించే వారిని ఇప్పుడు ఈ ప్రభుత్వంలో 4 గంటలు కూడా వ్యవసాయానికి విద్యుత్ అందించలేని పరిస్థితిలో ఉందన్నారు. విభజన రాష్ట్రంలో గత ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థవంతమైన మేనేజ్మెంట్ వల్ల 2019 నాటికి మిగులు విద్యుత్తు తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా ఉండేదని ఇప్పుడు రాష్ట్రం విద్యుత్ సమస్యలతో వెనుకబడి పోయిందని అన్నారు.

ఈ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలలో తొమ్మిది సార్లు ప్రజలపై విద్యుత్ చార్జీలు పెంచిందని చంద్రబాబు 2014 నుండి 19 వరకు ఒక్కసారి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం విద్యుత్ సక్రమంగా అందించి పరిశ్రమ లను ప్రజలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పల రాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహన రావు, కొత్త కొండబాబు, దాపర్తి సీతారామయ్య, కుంచే రామకృష్ణ, వేములకొండ జోగారావు, బొల్లంరెడ్డి రామకృష్ణ, కొండ్రోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహాలను లబ్ధిదారులకు కేటాయించాలి

- టిడ్కో ఇళ్లకు రంగులు వేయడం కాదు... తాడేపల్లి ప్యాలెస్‌కు బులుగు రంగులు వేయండి
- గుంటూరులో తెలుగుయువత ఆధ్వర్యంలో నిరసన



"తెలుగుదేశం ప్రభుత్వంలో కట్టిన టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు పంపిణీ చేయకుండా వాటికి రంగులు వేసుకుంటున్న ప్రభుత్వం ముందుగా తాడేపల్లిలో ముఖ్యమంత్రి ప్యాలెస్‌కు, వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లకు వేసుకుంటే మంచిదని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ వ్యాఖ్యానించారు. పేదలు సైతం గేటెడ్ కమ్యూనిటీ భవనాల్లో జీవించాలనే తలంపుతో నాడు చంద్రబాబు ఎంతో పటిష్టంగా నిర్మించిన టిడ్కో ఇళ్లకు వైసీపీ రంగులు వేసుకోవడం దివాళాకోరుతనమన్నారు. వైసీపీ రంగులు చెరిపేసి ప్రజామోదయోగ్యమైన రంగులు వేసి లబ్దిదారులకు వెంటనే ఇవ్వాలని లేకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. టిడ్కో ఇళ్లకు వైసీపీ బులుగు రంగులు వేసుకుంటూ కళావిహీనంగా తయారు చేయటాన్ని ఖండిస్తూ... శనివారం గుంటూరులో తెలుగుయువత ఆధ్వర్యంలో టిడ్కో గృహ సముదాయాల వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. చంద్రబాబు కష్టాన్ని తమ ఖాతాలో వేసుకునే కుట్రలో భాగంగా వైకాపాకు సంబంధించిన బలుగు రంగులతో టిడ్కో గృహాలను మార్చేశారని, కోర్టులు రంగులు వేయవద్దు అని చివాట్లు పెట్టిన అదే పని చేయటం ద్వారా ఎటువంటి సందేశం ఇస్తున్నారు అని దుయ్య బట్టారు. ఇలా కళావిహీనంగా బులుగు రంగులతో నింపిడం దారుణమని, ప్రజామోద యోగ్య మైన రంగులు వేసి అర్హులైన వారికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఒక్క గుంటూరు నగరంలోనే ఏడువేల ఆరువందల ఇల్లు ఉండగా గడచినా నాలుగేళ్లుగా వాటిని పాడుబెట్టారని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చేసి అడవిని తలపించేలా తయారు చేశారని మండిపడ్డారు. ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో వైసీపీ రంగులతో ఎదో తాము కట్టించి ఇచ్చినట్లు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జగన్‌రెడ్డి చేస్తున్నారని ఈ కుట్రను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని అన్నారు. రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ.... ఆంధ్ర రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన పేద మధ్యతరగతి కుటుంబాలను లక్ష్యంగా చేసుకొని అనేక రకాలు పన్ను వారిపై భారంగా వేయడం ద్వారా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం వారి నుండి ఆదాయాన్ని మాత్రమే ఆశిస్తూ వారి సంక్షేమాన్ని మరిచిందని తద్వారా వారు కనీసం ఇంటి అద్దె కూడా కట్టుకోలేని స్థితిలో ఉన్నారని అలాంటి పరిస్థితుల్లో తెలుగుదేశం హయాంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల కోసం కట్టించిన టిట్కో గృహాలను వారికి వెంటనే ఈ వైఎస్ఆర్ ప్రభుత్వం అప్పచెప్పాలని లేదంటే తెలుగు యువత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం ఆధ్వర్యంలో ఘనంగా బాలయ్య జన్మదిన వేడుకలు



నందమూరి బాలకృష్ణ 63వ జన్మదినాన్ని పురస్కరించుకుని నెల్లూరు గుప్తా పార్క్ సెంటర్ వద్ద నగర అధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు 47వ డివిజన్ మాజీ కార్పోరేటర్ ధర్మవరం సుజాతరావు ఆధ్వర్యంలో టీడీపి కార్యకర్తలు, నందమూరి అభిమానుల సమక్షంలో డివిజన్ ఇన్‌వార్డ్ ధర్మవరం గణేష్ కుమార్ కేక్ కట్ చేసి, స్వీట్స్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముద్దుల మామయ్యగా... రాయలసీమ నరసింహ నాయుడుగా... హిందూపురం పెద్దన్నయ్యగా.... తన స్థానాన్ని లజండ్‌గా అఖండగా... పదిలం చేసుకున్నటివంటి మా నటసింహ నందమూరి బాలయ్య.... క్యాన్సర్ ఆస్పత్రి చైర్మన్ గా నిత్యం ప్రజా సేవకుడిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారని నాయకులు కీర్తించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ అసమర్థత వల్లే విద్యుత్ కోతలు

**- ఏలూరు టిడిపి ఇంచార్జి బడేటి చంటి**



రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ అసమర్థత కారణంగా కరెంట్ కోతలతో రైతులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జీ బడేటి చంటి ఆరోపించారు. ఏలూరు లో శనివారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో లోఓల్టేజ్ కారణంగా చేనేత కార్మికులు, ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతులకు 9 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పిన జగన్మోహన్ రెడ్డి ఆ హామీని అమలుచేయడంలో పూర్తిస్థాయిలో విఫలమైయ్యారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కనీసం మూడు, నాలుగు గంటలు కూడా విద్యుత్ సరఫరా జరగడంలేదన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి కి చెందిన షిర్డి సాయి ఎలక్ట్రికల్స్ నుంచి 2624 కోట్ల రూపాయలు ఖర్చుచేసి, నాశిరకం విద్యుత్ పరికరాలు కొనుగోలు చేయడం వల్ల విద్యుత్ రంగంలో ఎన్నో సమస్యలు ఎదురవుతున్నా యన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఒక్క రూపాయి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని. అయితే సైకో జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచడం వల్ల కోటి 47 లక్షల కుటుంబాలపై భారం పడిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రభుత్వం చేయాలనుకుంటున్న దోపిడీని ప్రజలు ఒప్పుకునే స్థితిలో లేరన్న విషయం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గుర్తించాలని బడేటి చంటి హితవు పలికారు.

# యథేచ్ఛగా రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘన

అమెరికా డిపార్ట్ మెంట్ ఆఫ్ స్టేట్ 2021-22 సంవత్సరాల్లో ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన నివేదిక విడుదల చేసింది. ఏయే దేశాల్లో మానవ హక్కులు ఉల్లంఘిస్తున్నారో అనే అంశంపై ప్రతి ఏడాది ఒక నివేదికను విడుదల చేస్తుంది. భారతదేశంలో మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన అనేక ఆసక్తికరమైన అంశాలను వెల్లడించింది. దేశంలో అనేక చోట్ల మతహింస, రాజ్యహింస, మానవ హక్కుల ఉల్లంఘన యథేచ్ఛగా జరుగుతున్నట్లు ఆ నివేదికలో వెల్లడించారు. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ లో ఎలాంటి పాలన ఉంది? ప్రజల స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ఎలా హరిస్తున్నారనే అంశాలను ఈ నివేదికలో ప్రత్యేకంగా పొందుపర్చారు. పాలకపక్షం పోలీసు వ్యవస్థను ఎలా దుర్వినియోగం చేస్తున్నదీ, వారి ద్వారా ప్రతిపక్షాలను, ప్రశ్నించే వారిని, మీడియాను ఎలాంటి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నది ఇందులో ప్రస్తావించారు. ముఖ్యంగా దళితులు, మహిళలపై జరుగుతున్న దాడులు పొందుపర్చారు. విశాఖలో మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్ ను చంపేశారు. మాస్క్ పెట్టుకోలేదని చీరాలలో కిరణ్ అనే యువకుడిని పోలీసులు కొట్టి చంపారు. అక్రమ ఇసుక దందాను ప్రశ్నించిన వరప్రసాద్ అనే దళిత యువకుడికి పోలీస్ స్టేషన్ లోనే శిరోముండనం చేశారు. విశాఖలో ఎల్జీ పాలిమర్స్ గ్యాస్ లీకేజీ ఘటనలో 11 మంది అమాయకులు చనిపోయారు. దీనికి ప్రభుత్వ వైఫల్యమే కారణమంటూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన 68 ఏళ్ల రంగనాయకమ్మపై కేసులు నమోదు చేశారు. గంజాయి, జూదం వంటి అక్రమ కార్యకలాపాలను వెలుగులోకి తెచ్చారనే నెపంతో జర్నలిస్ట్ చెన్నకేశవులను పొడిచి చంపారు. భావప్రకటనా స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛ, మానవ హక్కులు ఉల్లంఘిస్తూ అతి క్రూరమైన చట్టాలతో హింసిస్తున్నారని తెలిపారు. ఇలాంటి దారుణాలు 150కి పైగా గుర్తించడం జరిగిందన్నారు. సొంత పార్టీ పార్లమెంట్ సభ్యుడు రఘురామకృష్ణం రాజును పోలీసులు విచక్షణారహితంగా కొట్టడాన్ని కూడా ఇందులో ప్రస్తావించారు. ప్రజలపై అనేక రూపాల్లో అధికార పక్షం నాయకులు, పోలీసులు భౌతిక దాడులకు పాల్పడుతున్నారు. ప్రపంచంలో అనేక దేశాల్లో మానవ హక్కులు, పౌర హక్కులు హరించివేస్తున్నారని ఆలోచిస్తున్నాం. కానీ ఆంధ్రప్రదేశ్ లో అసలు జీవించే హక్కునే కాలరాస్తున్నారు. మొత్తం ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టి రాజ్యాంగ విలువలను అపహాస్యం పాలుచేస్తూ రాజ్యహింసకు పాల్పడుతున్నారు. పత్రికా స్వేచ్ఛకు ఆంక్షలు విధిస్తున్నారు. అన్యాయంగా అరెస్టులు చేస్తున్నారు. పాత్రికేయుల్ని ప్రాసిక్యూట్ చేస్తున్నారు. ఇంటర్నెట్ స్వేచ్ఛపైనా ఆంక్షలు విధిస్తున్నారు. ఇలాంటి ఎన్నో ఉల్లంఘనలు చోటు చేసుకుంటున్నాయి. ప్రభుత్వాన్ని ఎవరు ప్రశ్నించినా వారిని నేరస్థులుగా పరిగణించి వారిపై దేశద్రోహం లాంటి నేరాలు మోపుతూ వేధిస్తున్నారు. ఫ్యాక్షన్ పడగనీడలో భావ ప్రకటనా స్వేచ్ఛకు ఇనుపసంకెళ్లు వేసి ఖాకీల క్రౌర్యం రాజ్యమేలుతోంది. ఆంధ్రప్రదేశ్ లో పాలపక్షం వికృత క్రీడలను కొన్నింటిని మాత్రమే ఇందులో పొందుపర్చారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ప్రభుత్వం విధానాలపై ప్రశ్నించే, నిరసన తెలిపే హక్కు ఉంటుంది. గతంలో చాలా మంది ముఖ్యమంత్రులు రాష్ట్రాన్ని పరిపాలించారు. కానీ ఈ విధమైన కక్ష సాధింపులతో, పగ, ప్రతీకారంతో ఏ ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రి వ్యవహరించలేదు. బ్రిటీష్ వారి పాలనలో కూడా లేని నిర్బంధ కాండ కొనసాగుతుంది. పోలీసులు రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి. పోలీసులు ప్రజల, ప్రతిపక్షాల హక్కులు, స్వేచ్ఛను కూడా కాపాడాలి. ఈ నాలుగేళ్లలో ఎంత మంది పోలీస్ అధికారులు హైకోర్టు మెట్లెక్కి దిగారో చెప్పనక్కరలేదు. పలుమార్లు డీజీపీ స్వయంగా హైకోర్టు ముందు హాజరు అయి వివరణ ఇచ్చుకోవాల్సి దుస్థితి. పోలీసు వ్యవస్థ వ్యవహరిస్తున్న తీరుపై హైకోర్టు, సుప్రీంకోర్టులు తూర్పార పట్టాయి. ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రతిపక్షాలను, కొన్ని టీవీ ఛానళ్లను, పత్రికలను వేధించడం జగన్ ప్రభుత్వానికి ఒక వికృత క్రీడగా మారింది. నాలుగేళ్లుగా ఈ తరహా నిర్బంధ కాండ సాగుతూనే వుంది. అధికార పార్టీ నాయకులు ఎంత ఉన్మాదంగా చెలరేగిపోతున్నా పోలీసులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రజావ్యతిరేక చర్యలు ప్రశ్నించడం ప్రతిపక్షం, మీడియా బాధ్యత అని పోలీసులు గుర్తించాలి. రాష్ట్రంలో 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా చేసి, 13 ఏళ్ళు ప్రతిపక్ష నాయకుడుగా వున్న చంద్రబాబును తన సొంత నియోజకవర్గంలో తిరగనివ్వలేదు. నారా లోకేష్ యువగళం పాదయాత్రకు సైతం అనేక అడ్డంకులు సృష్టిస్తున్నారు. సొంత పార్టీ పార్లమెంట్ రఘురామకృష్ణంరాజు, మరికొంతమంది దళితులపై పోలీసులు వ్యవహరించిన తీరు ఆ వ్యవస్థకు మాయనిమచ్చగా మిగిలిపోయింది. ఎంపీపై జరిగిన దౌర్జన్యం ఒక ఎత్తయితే పార్లమెంట్ సభ్యునిగా తన సొంత నియోజకవర్గంలో తిరిగే స్వేచ్ఛ, రక్షణ కూడా కరువయ్యాయి అంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటి? నెల్లూరు కోర్టులో ఫైల్స్ మాయమైన సంఘటన మొదలు బూతు వీడియోల వరకు పోలీసు ఉన్నతాధికారులు ఇచ్చిన వివరణ ఆ వ్యవస్థపై ఉన్ననమ్మకాన్ని పోగొట్టింది. అధికారపక్షంలో ఉన్న వాళ్ళు కళ్ళుపీకి, కుళ్ళబొడిచినా, కాళు విరిచి కత్తులతో పొడిచినా, శిరోముండలాలు చేసినా పట్టించుకొనే దిక్కులేదు. అధికార పార్టీ నేతల ఆదేశాలతో నిందితులను బాధితులుగా, బాధితులను నిందితులుగా మారుస్తున్నారు. సొంతబాబాయి హత్యకేసు నిష్పక్షపాతంగా దర్యాప్తుచేస్తున్న సిబిఐ అధికారి రామ్ సింగ్ పైనా పోలీసులు కేసులు పెట్టారు. ఎస్పీలపై సైతం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడుతున్నారు. అమరావతి రాజధాని రైతులపై వేధింపులకు ఇక అంతే లేదు. అక్రమ కేసులకు ఆంధ్రప్రదేశ్ సిఐడి కార్యాలయం అడ్డాగా మారింది. సీఐడీ వారు పెడుతున్న కేసులన్నిటిలో కోర్టుల్లో భంగపాటు ఎదురవుతున్నా, చీవాట్లు పెడుతున్నా సీఐడీ తీరుమారడం లేదు. బ్రిటిష్ కాలంలో కానీ ఎమర్జెన్సీలో కానీ ఇలాంటి నిర్బంధాలు చూడలేదు. పోలీసుల పని తీరుకు, వారు అనుసరిస్తున్న అధికార పార్టీ పక్షపాత ధోరణిని ఎన్సీఆర్బీ నివేదిక తూర్పార పట్టింది. గతంలో పోలీస్ వ్యవస్థను ఏ ప్రభుత్వం ఇంత నీచంగా వాడుకున్న పరిస్థితి లేదు. శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అరాచకం, విధ్వంసం, దాడులు వదిలేసి అధికారపార్టీ నాయకుల రాజకీయ కక్ష సాధింపు చర్యలకు మాత్రమే పరిమితమవుతున్నారు. ప్రజలు, ప్రతిపక్షాలు వైకాపా ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆదారపడి జీవించాల్సిన పరిస్థితులు కల్పిస్తున్నారు. మాకు ఎదురు రావడమే మహానేరం అన్న విధంగా పరిపాలన సాగిస్తున్నారు. సోషల్ మీడియా పోస్టుల కేసుల విషయంలో చట్టం అధికారంలో వున్న వారికే అండగా ఉంటుంది. అధికారపార్టీ పిర్యాదులపైనే పోలీసులు స్పందిస్తున్నారు. ప్రతిపక్ష నేతలు సభలు, సమావేశాలు నిర్వహించకుండా అడ్డుకునేందుకు బ్రిటీష్ కాలం నాటి చట్టాలను అమల్లోకి తీసుకువస్తున్నారు. దానికి ప్రతిరూపమే జీవో నెం.1. రాష్ట్రంలో రాజద్రోహం కేసులు పెరిగాయి. జగన్ పాలనలో ప్రభుత్వాన్ని ఎవరు ప్రశ్నించినా దేశద్రోహం కేసు పెట్టడం పోలీసులకు ఆనవాయితీగా మారింది. సుప్రీంకోర్టు కూడా తప్పు బట్టిన సెక్షన్ 124 కేసులు దేశంలోనే అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ లో నమోదుకావడం జగన్ రాచరిక పాలనకు అద్దం పడుతుంది. అమెరికా విదేశాంగ శాఖ రూపొందించిన మానవ హక్కుల నివేదికల్లో గడచిన నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్ లో కొన్నింటిని మాత్రమే అగ్రరాజ్యం ప్రస్తావించింది. ఇతర రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు కీర్తి, ప్రతిష్టలు తీసుకురాలేకపోయినా అరాచకం, అణచివేతల్లో రాష్ట్రానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. ఆంధ్రప్రదేశ్ లో పోలీసుల పనితీరు, పాలకపక్ష నియంతృత్వ, పైశాచిక ధోరణులను యూఎస్ డిపార్ట్ మెంట్ ఆఫ్ స్టేట్ తన నివేదికల్లో స్పష్టం చేసింది. అంతర్జాతీయ వేదికగా జగన్ సర్కార్ గత నాలుగేళ్లలో చేసిన పగ, ప్రతీకారం, అహంకారపూరిత, రాజ్యహింసను బట్టబయలు చేసింది. అమెరికా విదేశాంగ శాఖ రూపొందించిన మానవ హక్కుల నివేదికల్లో వీటిని ప్రముఖంగా ప్రస్తావించిన తర్వాత కూడా ప్రభుత్వ వైఖరిలో మార్పు వచ్చినట్లు లేదు. ఇంకా చట్టవ్యతిరేక కార్యకలాపాలు కొనసాగుతూనే ఉన్నాయి. చట్టం వైసీపీ చుట్టంగా మారింది. వివేకానందరెడ్డి హత్య కేసులోని కుట్ర కోణం వెలుగులోకి రాకుండా సాక్షాత్తూ ముఖ్యమంత్రే అడ్డుకుంటున్నాడు. బాబాయి హత్య కేసు సమగ్ర విచారణ జరిగితే తన మెడకు కూడా చుట్టుకుంటుందని భయపడుతున్నాడు. జగన్ రెడ్డి నిజస్వరూపం ప్రపంచ వేదికపై బహిర్గతమైంది. ఇకనైనా కక్షసాధింపు, పగ, ప్రతీకారాలకు స్వస్తి చెప్పాలి. హింసకు తావులేని శాంతియుత పాలన కొనసాగాలి. మానవ హక్కులకు, పౌర హక్కులకు ప్రాధాన్యత ఇవ్వాలి. రాజ్యాంగాన్ని గౌరవించి ప్రజాస్వామ్యయుతంగా పాలన చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.



**మన్నవ సుబ్బారావు,**
గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్

# దగాపడ్డ దళితుడా మేలుకో...

## ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు

చంద్రన్న : రూ.46 వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు అమలు (92 శాతం వ్యయం)

జగన్ : రూ.33 వేల కోట్లు నిధులు దారిమళ్లింపు. (50 శాతం వ్యయం)

నష్టం : దళిత సాధికారతపై వేటు




## భూమి కొనుగోలు పథకం

చంద్రన్న: 5,386 ఎకరాలు కొని దళితులకు పంపిణీ.

జగన్ : 12 వేల ఎకరాల అసైన్డ్ భూములు దళితుల నుండి బలవంతపు స్వాధీనం.

నష్టం : భూమి కోల్పోయి రోజువారి కూలీలుగా మారిన దళితులు





## దళితులపై దాడులు

చంద్రన్న : పున్నయ్య కమిటీ 42 సిఫారసులు అమలు.

జగన్ : 6 వేలకు పైగా దళితులపై దాడులు. 64 మంది హత్య

నష్టం : చట్టబద్ధ హక్కులు కోల్పోయిన దళితులు



## బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు

చంద్రన్న : 2015 నుంచి 2019 వరకు 15,520 మంది ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు కార్పొరేట్ విద్యతో లబ్ధి

జగన్ : పథకం రద్దు

నష్టం : దళిత పిల్లలకు దూరమైన కార్పొరేట్ విద్య.



## అంబేద్కర్ విదేశీ విద్య

చంద్రన్న : 440 మంది

జగన్: 4 ఏళ్లలో 16 మంది మాత్రమే.

నష్టం : డాలర్లు సంపాదించే అవకాశం కోల్పోయిన దళితుల బిడ్డలు - అంబేద్కర్ పేరు తొలగించి జగనన్న విదేశీ విద్యగా మార్పు చేశాడు.



## దళిత వాడల్లో రోడ్లు

చంద్రన్న : దళితవాడల్లో 5,476 కి.మీ రోడ్లు

జగన్ : 4 ఏళ్లలో కిలోమీటర్ కూడా వేయలేదు

నష్టం : మురికి కూపాలుగా మారిన దళిత పల్లెల రోడ్లు




## ఎస్సీ కార్పొరేషన్లు

చంద్రన్న : 4 లక్షల మందికి స్వయం ఉపాధిలోన్లు

జగన్ : 4 ఏళ్లలో 4గురికి కూడా లోన్లు ఇవ్వలేదు

నష్టం : స్వయం ఉపాధి కోల్పోయిన దళిత యువత

# ధరలు ఆకాశంలో... పేదల బతుకులు పాతాళంలో



**బియ్యం**
చంద్రన్న .... 40
జగన్ రెడ్డి... 55
పెరిగిన భారం. 15



**వంట నూనె**
చంద్రన్న .... 89
జగన్ రెడ్డి. 165
పెరిగిన భారం. 76



**కందిపప్పు**
చంద్రన్న .... 87
జగన్ రెడ్డి. 146
పెరిగిన భారం. 69



**పెసర పప్పు**
చంద్రన్న .... 86
జగన్ రెడ్డి. 150
పెరిగిన భారం. 64



**మినప పప్పు**
చంద్రన్న .... 79
జగన్ రెడ్డి. 162
పెరిగిన భారం. 83



**పంచదార**
చంద్రన్న .... 26
జగన్ రెడ్డి... 50
పెరిగిన భారం. 24



**వేరుశనగపప్పు**
చంద్రన్న .... 80
జగన్ రెడ్డి. 160
పెరిగిన భారం. 80



**చింతపండు**
చంద్రన్న .. 122
జగన్ రెడ్డి. 310
పెరిగిన భారం 188




**ఫైబర్ నెట్**
చంద్రన్న .. 149
జగన్ రెడ్డి. 350
పెరిగిన భారం 201



**మద్యం**
చంద్రన్న .... 60
జగన్ రెడ్డి. 160
పెరిగిన భారం 100



**పెట్రోల్**
చంద్రన్న .... 76
జగన్ రెడ్డి. 112
పెరిగిన భారం. 36



**డీజిల్**
చంద్రన్న .... 68
జగన్ రెడ్డి. 100
పెరిగిన భారం. 32



**గ్యాస్**
చంద్రన్న .. 746
జగన్ రెడ్డి 1175
పెరిగిన భారం 429



**విద్యుత్ ఛార్జీలు**
చంద్రన్న .. 500
జగన్ రెడ్డి 1500
పెరిగిన భారం1000




**చెత్త పన్ను**
చంద్రన్న ...... 0
జగన్ రెడ్డి. 120
పెరిగిన భారం120




**ఇంటిపన్ను**
చంద్రన్న .. 200
జగన్ రెడ్డి. 800
పెరిగిన భారం 600



**ఇసుక (లారీ)**
చంద్రన్న .. 10 వేలు
జగన్ రెడ్డి.. 50వేలు
పెరిగిన భారం40వేలు




**సిమెంట్**
చంద్రన్న .. 220
జగన్ రెడ్డి. 410
పెరిగిన భారం 190

చైతన్యరథం

https://www.telugudesam.org/



నాడు రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ ఇస్తానని జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయడంలో నేడు విఫలమయ్యారు.

– కోళ్ల లలిత కుమారి, మాజీ ఎమ్మెల్యే

# మోటార్లకు మీటర్లను ఉపసంహరించు కోవాలని డిమాండ్

**- శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి -**



తెలుగుదేశం పార్టీ అధిష్టాన ఆదేశాల మేరకు శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి లక్కవరపుకోటలో వారి నివాసం వద్ద రాష్ట్రంలో కరెంట్ కోతలు, విద్యుత్ ఛార్జీల పెంపులపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక్క రూపాయి కూడా పెంచింది లేదు. అలాంటిది ఈ సైకో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నటి నుంచి నేటికీ 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని ఆరోపించారు. టీడీపీ హయాంలో ఏపీని లోటు విద్యుత్ నుంచి మిగులు విద్యుత్ రాష్ట్రంగా చంద్రబాబు మార్చారని అన్నారు. కానీ 2022 నుండి విద్యుత్ లోటు కనిపిస్తుంది. కరెంటు కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత 2022లో మొదటిసారిగా పవర్ హాలిడే ప్రకటించారు. 2022 ఏప్రిల్ లో రోజుకు 40-50 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఏర్పడింది. ఈ కరెంటు కోతలతో రైతులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తక్కువ వోల్టేజ్ విద్యుత్ సరఫరా కారణంగా చేనేత కార్మికులు, ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నాడు రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ స్తానని జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని నేడు అమలు చేయడంలో విఫలమయ్యారని తెలిపారు. రాష్టంలోని పలు ప్రాంతాల్లో అయితే కనీసం 3-4 గంటల కరెంట్ కూడా అందడం లేదని అన్నారు. వై.ఎస్.అవినాష్ రెడ్డికి చెందిన షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ నుండి రూ.2.624 కోట్లు ఖర్చు చేసి నాసిరకం విద్యుత్ పరికరాలను కొనుగోలు చేసింది. ఈ అవినీతి ప్రభుత్వం. దీని వల్ల విద్యుత్ కోతలు, లో-వోల్టేజ్ విద్యుత్ సరఫరా లాంటి సమస్యలు ఏర్పడ్డాయి. ఈ కొనుగోలు ప్రక్రియతో కంపెనీ ఆదాయం 2022లో రెండింతలు పెరిగి రూ.1.350 కోట్లు చేరిందని అన్నారు. రైతులకు సకాలంలో ప్రత్యక్ష నగదు చెల్లింపులు చేయకుండా స్మార్ట్ మీటర్లు పేరుతో ప్రభుత్వం చేయాలనుకుంటున్న దోపిడీని ప్రజలు ఒప్పుకునే పరిస్థితి లేదని అన్నారు. డిస్కమ్‌లు, జెన్‌కోలకు బకాయిలు పెండింగ్‌లో ఉన్నందున రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభాన్ని నివారించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోలేకపోతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వం 2015-2019 వరకు రాష్ట్రంలో విద్యుత్ అవసరాల కోసం దాదాపు రూ.20.246 కోట్ల బడ్జెట్ కేటాయించి ఖర్చు చేయగా, ఈ వైసీపీ ప్రభుత్వం 2019-2023 మధ్యకాలంలో ప్రజల నుంచి భారీ విద్యుత్ టారిఫ్‌లు, జరిమానులు వసూలు చేసిన కూడా కేవలం రూ.25.367 కోట్లు మాత్రమే బడ్జెట్ కేటాయించడము జరిగిందని అన్నారు. అంతేకాకుండా విద్యుత్ కోతలు లేని కరెంటు ఇవ్వాలని, విద్యుత్ కొనుగోలు అవినీతి పైన, ఒప్పందాల పైన విచారణ సంఘం ఏర్పాటు చేయాలని, పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని, అవినీతి కోసం పెడుతున్న మోటార్లకు మీటర్లను ఉపసంహరించు కోవాలని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి డిమాండ్ చేశారు. మరిన్ని పరిశ్రమలు రావడానికి, జనాభా నుండి పెరుగుతున్న డిమాండ్ ను తీర్చడానికి, ఆర్థిక నిర్వహణ కోసం, ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడానికి 10 సంవత్సరాల ప్రణాళికతో పనిచేసే ప్రభుత్వం అవసరం. ఈ దిశలో తగిన చర్యలు తీసుకోవడంలో టీడీపీకి మంచి గత చరిత్ర ఉందని, ఇప్పుడు టీడీపీ మాత్రమే అటువంటి పాలనను ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అందించగలదని ఆమె తెలిపారు.

## వైసిపి పాలనలో సామాన్యుడు బ్రతకలేని దుస్థితి

**- కోవెలమూడి రవీంద్రకుమార్ -**



రాష్ట్ర విభజన సమయంలో లోటు విద్యుత్‌లో ఉన్న రాష్ట్రాన్ని చంద్రబాబునాయుడు మిగులు విద్యుత్ ఉన్న రాష్ట్రంగా తీర్చిదిద్దారని, నాలుగున్నరేళ్ల జగన్‌రెడ్డి పాలనలో జగన్ అసమర్ధత కారణంగా రాష్ట్రం లోటు విద్యుత్ రాష్ట్రంగా మార్చేశారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర కుమార్ మండిపడ్డారు. గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జగన్‌రెడ్డి బటన్ నొక్కుడుకు వచ్చే డబ్బులు కంటే ప్రజల నుంచి విద్యుత్‌పై వసూలు చేసే డబ్బులే అధికం. రాష్ట్ర ప్రజలపై రూ.57 వేల కోట్లు విద్యుత్ ఛార్జీల భారం పడటానికి జగన్‌రెడ్డి అవినీతి పాలనే కారణమని ధ్వజమెత్తారు. 2014 నుంచి 2019 మధ్య రాష్ట్రంలో ప్రజలు ఒక్కో కుటుంబం ఎంత కరెంట్ బిల్లు చెల్లించారో. వైసిపి పాలన నాలుగేళ్లలో ఒక్కో కుటుంబం ఎంత చెల్లింస్తోందో ప్రభుత్వం సమాదానం చెప్పాలి. నాలుగేళ్లలో 7 సార్లు విద్యుత్‌చార్జ్‌లు పెంచిన ఘనత జగన్‌రెడ్డిది. విద్యుత్ చార్జ్‌ల పెంపు కాకుండా ట్రూ అప్ చార్జ్ లు, ఇందన సర్ చార్జీలంటూ రకరకాల పేర్లతో సామాన్యులను దోచుకుంటున్నారు. ప్రజలు విద్యుత్ వాడకం పెరగలేదు కానీ విద్యుత్ చార్జీలు మాత్రం విపరీతంగా పెరిగాయి. తన బినామీ కంపెనీలకు దోచిపెట్టేందుకు నాసిరకం విద్యుత్‌ను అధిక ధరకు కొనుగోలు చేసి అప్పులు పాలు చేస్తున్న పరిస్థితి. సామాన్యుడు వైసిపి పాలనలో బ్రతకలేని దుస్దితికి వచ్చారు. గతంలో విద్యుత్ తీగలు పట్టుకుంటే షాక్ కొట్టేది. వైసిపి పాలనలో కరెంట్ బిల్లులు చూస్తూ కళ్లు తిరిగి పడి పోయే పరిస్దితి ఉందని విమర్శించారు. ఈ దోపిడి చాలదన్నట్లు వ్యవసాయ మోటార్‌లకు మీటర్లు బిగించే స్కాంకు సిద్దమయ్యారని, దీనితో రైతులు మరింత అప్పుల పాలై అవకాశం ఉందన్నారు. ఇక రాబోయే ఎన్నికలలో ఈవిఎం బటన్ నొక్కి జగన్‌రెడ్డిని, వైసిపి పార్టీను బంగాళాఖాతంలో కలిపేందుకు రాష్ట్ర ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్,నాయకులు లాల్ వజీర్, దాసరి జ్యోతి, వల్లంశెట్టి వీరయ్య, ఉప్పుటూరి పేరయ్య పాల్గొన్నారు.

## గుంటూరులో ఘనంగా బాలయ్య జన్మదిన వేడుకలు



హిందుపురం శాసనసభ్యులు, నటరత్న నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 52వ డివిజన్ అధ్యక్షులు మద్రిపాటి శ్రీను ఆధ్వర్యంలో టీడీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి బాలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఒక నటుడిగానే కాకుండా, ప్రజా సేవ చేస్తూ క్యాన్సర్ ఆసుపత్రిని స్థాపించి ఎంతో మందికి వైద్య సేవలు అందిస్తున్న గొప్ప వ్యక్తి నందమూరి బాలకృష్ణ అని కొనియాడారు. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకొని నిత్యం ప్రజా సేవ చేస్తూ ఉండాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డేగల ప్రభాకర్, మద్దిరాల మ్యాని, కసుకుర్తి హనుమంతరావు, ముత్తినేని రాజేష్, అడక శ్రీను, ఈరంటి వరప్రసాద్, ముస్తాన్ వలి, దాసరి రమణ, దాసరి జ్యోతి, గుంటుపల్లి శేషగిరిరావు, కొత్తూరి వెంకట్, యాకోబు, దయారత్నం, మణికుమారి, పాలడుగు రత్నకుమారి, ఉప్పతల్లా సాంబశివరావు, పోపూరి నరేంద్ర, ఉప్పుటూరి పేరయ్య, కన్నసాని బాజీ, కొండెపు శేఖర్ బాబు, వకుళాదేవి, కంచర్ల సాంబశివరావు, ప్రమీల, రమాదేవి, తదితర ముఖ్య నాయకులు, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

## కోడెల శివరాం ఆధ్వర్యంలో ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు



నందమూరి తారక రామారావు ముద్దుల తనయుడు, హిందూపూర్ శాసనసభ్యులు, యువరత్న నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు డాక్టర్ కోడెల శివప్రసాదరావు కార్యాలయంలో అట్టహాసంగా జరిగాయి. తమ అభిమాన నాయకుడి జన్మదిన వేడుకలను సత్తెనపల్లి టిడిపి నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరాం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, బాలకృష్ణ అభిమానుల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా విచ్చేసిన యువనేత డాక్టర్ కోడెల శివరాం మాట్లాడుతూ డాక్టర్ కోడెల శివప్రసాదరావు నేతృత్వంలో నిర్మించిన, ఎన్టీఆర్ మానస పుత్రిక అయిన బసవతారకం క్యాన్సర్ కేర్ ఆస్పత్రి చైర్మన్ బాలకృష్ణ బాధ్యతలు చేపట్టిన నాటినుండి పేద ప్రజలకు అందుబాటులో వైద్యాన్ని అందిస్తూ సేవా గుణాన్ని అలవర్చుకున్న గొప్ప వ్యక్తి అని యువనేత డాక్టర్ కోడెల శివరాం కొనియాడారు. సినిమా రంగంలో, వైద్య రంగం లోనే కాక, రాజకీయ, సేవా రంగంలో కూడా తనదైన శైలిలో బాలకృష్ణ చేస్తున్న సేవలు మరిచిపోలేనివని యువనేత డాక్టర్ కోడెల శివరాం తెలిపారు. కార్యక్రమంలో కోడెల వెంట టిడిపి నాయకులు కార్యకర్తలు బాలకృష్ణ, ఎన్టీఆర్, డాక్టర్ కోడెల శివప్రసాదరావు అభిమానులు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



2022 - 2023లో దేశవ్యాప్తంగా 300 యూనిట్లు వరకు విద్యుత్ ఛార్జీలు సగటు రూ. 5.91 ఉంటే సైకో పాలనలో అత్యధికంగా విద్యుత్ టారిఫ్ 8.71గా చేరింది.

- భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, టీడీపి ఎమ్మెల్సీ

# ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి నందమూరి బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలిపిన మంగళగిరి నియోజకవర్గ తెలుగు యువత



మంగళగిరి పట్టణంలోని అన్నా క్యాంటీన్ వద్ద శనివారం ఉదయం నందమూరి నట సింహం, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను మంగళగిరి నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నందమూరి బాలకృష్ణకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించా రు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ సినీ నటుడిగా కళామతల్లికి, కాన్సర్ హాస్పటల్ చైర్మన్‌గా సమాజానికి, శాసనసభ్యునిగా ప్రజలకు సేవ చేస్తూ అందరి మన్ననలు పొందుతున్న నటసింహం నందమూరి బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నిండు నూరేళ్ళ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతుని కోరుకున్నారు. నందమూరి బాలకృష్ణ స్వర్గీయ ఎన్టీఆర్ నట వారసుడిగా సినీరంగ ప్రవేశం చేసి, అతి తక్కువ కాలంలోనే తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును, అభిమాన గణాన్ని సంపాదించుకుని, గత నాలుగు దశాబ్దాలుగా నందమూరి నట వారసత్వాన్ని కొనసాగిస్తున్నారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ టీడీపీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, మండల తెలుగుయువత అధ్యక్షులు ఈపూరి జయకృష్ణ, నియోజకవర్గ టీఎన్‌టీయూసీ కార్యకర్వాహక కార్యదర్శి చింతా వెంకటేశ్వరరావు, పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సింహాద్రి రామారావు, పట్టణ బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి వడిశా నరేష్, పట్టణ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శులు గంటా దుర్గా ప్రసాద్, వంగర హనుమాన్, తోట గౌరి శంకర్, తెలుగు యువత నాయకులు వల్లభనేని భార్గవ్, భీమినేని సురేంద్ర, సీనియర్ నాయకులు కొత్త శ్రీనివాసరావు, దాసరి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుల ఏపీని చీకటి ఏపీగా మార్చిన ఘనత జగన్‌కే దక్కుతుంది

## - విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేసిన దాసరి శ్యామ్ చంద్ర శేషు -



2014 నుంచి 19 వరకు విద్యుత్ కోతలు లేకుండా ఒక్క రూపాయి కూడా బిల్లులు పెంచకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసి వెలుగుల ఆంధ్ర ప్రదేశ్‌గా దక్షిణాదిలోనే మొదటి స్థానంలో నిలిచిన ఏపీని, జగన్‌రెడ్డి అండ్ కో మాత్రం కోతల ఆంధ్ర ప్రదేశ్‌గా అత్యధిక బిల్లుల ఏపీగా మార్చేసి, రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామచంద్ర శేషు ఆగ్రహం వ్యక్తం చేశారు. 100% గ్రామాల్లో విద్యుత్ సరఫరా చేసిన రాష్ట్రాల జాబితాలో గుజరాత్ సరసన చేరి దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నాడు ఏపీని నిలిపిన ఘనత చంద్రబాబుదేనన్నారు. వేసవిలో మండే ఎండలు కంటే ఈ ప్రభుత్వంలో వచ్చే బిల్లులే అత్యధిక షాక్ తగులుతున్నాయని, షిర్డీ సాయి కంపెనీకి గంపగుత్తగా అన్ని కంట్రాక్టులు అప్పజెప్పి రాష్ట్ర ప్రజలను దోచుకుంటున్నారని అన్నారు. 57వేల కోట్ల రూపాయల భారాన్ని ఈరాష్ట్ర ప్రజలపై మోపరని ఇప్పుడు మళ్లీ స్మార్ట్ మీటర్ల పేరుతో మరో దోపిడీకి తెర తీశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగుయువత కార్యదర్శి గంటా శ్రీను, మాజీ మండల అధ్యక్షుడు ముళ్ళపూడి శ్రీను, మండల ఎస్సిసెల్ అధికార ప్రతినిధి తాళ్లూరి వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు మొక్కపాటి నాగ సుబ్రహ్మణ్యం, కార్యదర్శి అందుగుల మోహన్ రావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల పెంపుతో ప్రజలపై మోయలేని ఆర్థిక భారాన్ని మోపుతున్న వైకాపా ప్రభుత్వం

## - ధ్వజమెత్తిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు -



వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ఎనిమిదిసార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై అధిక భారాన్ని మోపుతుందని పొన్నూరు నియోజకవర్గ టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పొన్నూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో ఒక్కరూపాయి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, కానీ జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సామాన్యుల్ని దోచుకుంటున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో 50 యూనిట్ల వరకు యూనిట్‌కు 1.45 రూపాయలు ఉండగా, వైకాపా ప్రభుత్వంలో 75 యూనిట్లకు మూడు రూపాయలు వసూలు చేస్తున్నారని, 2022 - 2023 ఏడాదికి గాను దేశవ్యాప్తంగా 300 యూనిట్లు వరకు విద్యుత్ ఛార్జీలు సగటు రూ. 5.91 ఉంటే సైకో పాలనలో మాత్రం అత్యధికంగా విద్యుత్ టారిఫ్ 8.71 గా ఉన్నదన్నారు. స్మార్ట్ మీటర్లు, కస్టమర్ చార్జీల పేరుతో ప్రజల నుండి అధికంగా చార్జీలను వసూలు చేయాలని కేంద్ర ప్రభుత్వ విధానాలను పక్క రాష్ట్రాల వ్యతిరేకించినప్పటికీ జగన్మోహన్‌రెడ్డి మాత్రం తనపై ఉన్న కేసుల భయంతో కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్నారని తీవ్ర స్థాయిలో ఆరోపించారు. చంద్రబాబు హయాంలో నాణ్యమైన విద్యుత్తు ప్రజలకు, రైతులకు అందిస్తూ మిగులు విద్యుత్ సాధించిన దక్షిణ భారతదేశంలో ఏపీ మొదటి స్థానంలో ఉండగా, జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలను పెంచడంలో నాణ్యమైన విద్యుత్ ప్రజలకు అందించలేకపోవడంలో ఏపీ మొదటి స్థానంలో నిలిచిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ మరియు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్ మరియు బండ్లమూడి బాబురావు, పొన్నూరు నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ మాదల వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, పొన్నూరు నియోజకవర్గం మైనార్టీ మరియు ఎస్సీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్ మరియు ఎద్దు సోంబాబు, గుంటూరు జిల్లా పార్లమెంటరీ మైనార్టీ అధికార ప్రతినిధి బాజీ సాహెబ్, మాజీ కౌన్సిలర్స్ ఆకుల సాంబశివరావు, అనిశెట్టి వీరబాబు, ఎండి. గౌస్, పొన్నూరు మండల పార్టీ ఉపాధ్యక్షులు గనిపిశెట్టి రామకృష్ణ, నాయకులు చలంశెట్టి సీతారామయ్య, మండవ గౌతమ్ ,మున్నంగి సుబ్బారెడ్డి, తమనం రవి, కలీముల్లా బాజీ, మధు, లాడెన్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్ల కుంభకోణంపై సిబిఐ విచారణ జరిపించాలి

## - టీడీపీ రాష్ట్ర అధికారప్రతినిధి సప్తగిరి ప్రసాద్ డిమాండ్ -



జగన్మోహన్ రెడ్డి బినామీ కంపెనీ షిరిడిసాయి ఎలక్ట్రికల్స్‌కి భారీగా లాభం చేకూర్చి ఆ వచ్చిన డబ్బుతో 2024 ఎన్నికల్లో ఓట్లు కొనుగోలు చేయాలని సీఎం జగన్మోహన్ రెడ్డి చూస్తున్నాడని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం చిత్తూరులో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 18 లక్షల 50 వేల పైచిలుకు ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు అమర్చడానికి జగన్ బినామీ కంపెనీ షిరిడి సాయి ఎలక్ట్రికల్స్‌కు రూ.6,888 కోట్ల భారీ కాంట్రాక్ట్ కట్టబెట్టి ఆ వచ్చిన కమిషన్‌తో 2024 ఎన్నికలలో పంచడానికి జగన్మోహన్‌రెడ్డి సిద్ధపడుతున్నారని ధ్వజమెత్తారు. ఒక్కొక్క స్మార్ట్ మీటర్ కి 6000/- రూపాయలు, నిర్వహణ ఖర్చు 5 సంవత్సరాలకు గాను మొత్తం 35,000/- అవుతుందని పత్రికలు గోషిస్తే, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కాదు! కాదు కేవలం 14,450/- రూపాయలు మాత్రమే అవుతుందని ప్రకటించారు. స్మార్ట్ మీటర్ల కుంభకోణంపై, సిబిఐ విచారణకి రాష్ట్ర ప్రభుత్వం, జగన్మోహన్‌రెడ్డి, పెద్దిరెడ్డి రామచందర్ రెడ్డి సిద్ధంగా ఉన్నారా? అని ప్రశ్నించారు. పొరుగు రాష్ట్రాల్లో కంటే మన రాష్ట్రంలో ఒక్కొక్క స్మార్ట్ మీటర్ ధర రెండింతలు, మూడింతలు అధికంగా ఉండటం దేనికి సంకేతం! అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేషక్, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సునీల్ చౌదరి, జిల్లా క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షుడు గిరి, చిత్తూరు మండలం ఎస్సి సెల్ జనరల్ సెక్రెటరీ గోవిందరాజులు, పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



పోలవరం ప్రాజెక్ట్ వద్దకు వెళ్తున్న తెలుగుదేశం నాయకులను వేలాది మంది పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమంగా అరెస్ట్‌లు చేయటం జగన్‌రెడ్డి అసమర్థతకు నిదర్శనం.

- దేవినేని ఉమా, మాజీ మంత్రి

# కాంట్రాక్ట్ కార్మికుల్ని మోసం చేసిన జగన్

- టీఎన్ టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్ -



రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఉద్యోగస్తులందరినీ మంత్రివర్గ సమావేశంలో 2014 జూన్ రెండో తారీకు వరకు ఐదు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన కాంట్రాక్ట్ కార్మికులను మాత్రమే పర్మినెంట్ చేస్తానని తీర్మానం చేయడం దుర్మార్గమని రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడగా ఉన్నప్పుడు అసెంబ్లీ సాక్షిగా కాంట్రాక్ట్ కార్మికులందరికీ రెగ్యులరైజ్ చేస్తానని అదేవిధంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు టైం స్కేల్ ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు గడిచిన తర్వాత ఇలా కొంతమందికే లబ్ధి చేసే విధంగా తీర్మానాలు చేయడం కార్మికులు మోసం చేయడమేనన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులుగా తర్వాత సాధించి సెలక్షన్ కమిటీ ద్వారా నియామకం పొందిన 34,000 మందికి పైగా క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూస్తున్నారు. కానీ ఈ జగన్‌రెడ్డి వారి ఆశల మీద నీళ్లు చల్లాడు. వీళ్లే కాకుండా ప్రభుత్వ రంగంలో సుమారు లక్ష మంది పైగా కాంట్రాక్ట్ ఉద్యోగులు క్రమబద్ధీకరణ అర్హత జాబితాలోనే లేరని తేల్చేశారు? ఇది కార్మికులను వంచన చేయడం కాదా? అని అన్నారు. యూనివర్సిటీలో, సొసైటీలలో, తదితర సంస్థల్లో పనిచేస్తున్నను కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణను అసలు ఈ ప్రభుత్వం పరిగణలకు కూడా తీసుకోవడం లేదు. కాబట్టి ఈ విధంగా కార్మికులను మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్నికి తొందరలోనే కార్మిక లోకం బుద్ధి చెబుతుంది తెలియజేశారు.

# పోలవరానికి శాపంగా మారిన జగన్

- నాలుగున్నరేళ్లలో ఒక్క శాతం మేర పూర్తి చేయలేని దద్దమ్మ ప్రభుత్వం -

- పోలవరం నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు ఆగ్రహం -



ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చంద్రబాబు ప్రతి సోమవారం పోలవరంగా పెట్టుకుని నిర్మాణ పనులు వేగవంతం చేసి 72 శాతంపైగా పూర్తి చేస్తే... అసమర్థ జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఒక్క శాతం పనులు కూడా పూర్తి చేయలేదని పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు సందర్శించేందుకు వెళ్తున్న టీడీపీ నేతల బృందాన్ని పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. శనివారం ఉదయం తెలుగుదేశం నేతలు మాజీ మంత్రి దేవినేని ఉమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బడేటి చంటి, మద్దిపాటి వెంకటరాజు, గన్ని వీరాంజనేయులు, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, బొరగం శ్రీనివాసులు తదితరులు పోలవరం ప్రాజెక్ట్ వద్దకు బయలుదేరారు. అయితే గోపాలపురం మండలం కొవ్వూరు పాడు శివారులో టీడీపీ బృందాన్ని గోపాలపురం పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చివరకు టీడీపీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని బుట్టాయిగూడెం పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసుల చర్యను ఖండిస్తూ బొరగం శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ... మొన్న పోలవరం ప్రాజెక్ట్ వద్దకు వచ్చిన జగన్ రెడ్డి ప్రజలను పక్కదోవ పట్టించేలా హెడ్ వర్క్సకి సంబంధించి. ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి తప్పుడు ప్రకటనలు ఇస్తున్నారని అన్నారు. కమిషన్ల కక్కుర్తితో ప్రాజెక్ట్‌నీ నాశనం చేస్తున్నాడనీ అక్కడ వాస్తవాలు ప్రతిపక్ష పార్టీగా ప్రజలకు తెలియజేయటానికి ప్రాజెక్ట్ వద్దకు వెళ్తుంటే తెలుగుదేశం నాయకులను వేలాది మంది పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమంగా అరెస్ట్‌లు చేయటం జగన్‌రెడ్డి అసమర్థతకు నిదర్శనమన్నారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే జగన్ రెడ్డి అండ్ కో ప్రాజెక్ట్ విషయంలో చేసిన అవినీతిని కక్కిస్తామని, ప్రాజెక్ట్ నిర్మాణంలో మిగిలిన పనులు పూర్తి చేస్తానని అన్నారు.

# జగన్ అసమర్థత కారణంగానే విద్యుత్ వ్యవస్థ చిన్నాభిన్నం

- ప్రభుత్వంపై ధ్వజమెత్తిన మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు -



జగన్‌రెడ్డి అసమర్థ పాలన కారణంగానే రాష్ట్రంలో విద్యుత్తు వ్యవస్థను చిన్నాభిన్నం అయిందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మామిడికుదురు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నందు మండల పార్టీ అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో సూర్యారావు మాట్లాడుతూ... టిడిపి హయాంలో లోటులో ఉన్న విద్యుత్తును మిగులు విద్యుత్తు రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనన్నారు. 2022 తరువాత వైస్సార్సీపీ ప్రభుత్వం తిరిగి లోటు విద్యుత్తులోకి తెచ్చిందన్నారు. టీడీపీ హయాంలో విద్యుత్తు ధరలు ఒక్కసారి కూడా పెరగలేదని. రాజోలు నియోజకవర్గంలో అన్నీ ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్తు అందివ్వడం కోసం నాలుగు సబ్ స్టేషన్ల నిర్మించడం జరిగిందన్నారు. ఆక్వాకు యూనిట్ ఒక రూపాయి యాభై పైసలకే ఇచ్చి రైతాంగాన్ని ప్రోత్సహించడం జరిగిందని. కానీ జగన్ నాలుగేళ్ల పాలనలో ఎనిమిది సార్లు విద్యుత్తు ధరలను పెంచారని. వేళాపాలా లేని విద్యుత్ కోతలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నాణ్యత లేని విద్యుత్తు పరికరాలను అవినాష్‌రెడ్డి కంపెనీలో కొనుగోలు చేసి. విద్యుత్తు వాడకంలో అనేక మార్లు ఆ పరికరాలు పాడవడంతో విద్యుత్తులో నాణ్యత లేకపోవడంతో సామాన్య ప్రజల టీ వి లు, ఫ్రిజ్ లు, ఫ్యాన్ లు కాలి పోతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు రైతులకు తొమ్మిది గంటల ఉచిత విద్యుత్తు ఇస్తానన్న వైసీపీ.. అధికారంలోకి వచ్చాక కనీసం మూడు గంటలు కూడా ఇవ్వలేక రైతులను మోసం చేసిందన్నారు. వైసీపీ పాలనలో డిస్కాంలలో వచ్చిన నష్టాన్ని పూడ్చటానికి ఒక కోటి నలభై ఏడు లక్షల మంది సామాన్య ప్రజలపై భారం మోపారని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీలకు రెండు వందల యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తానని హామీని వైసీపీ గాలికొదిలేసిందన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని లేదంటే వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ మినీ మేనిఫెస్టోను ఇంటింటికి తీసుకెళ్లాలి

కామవరపుకోట మండల తెలుగు యువత అధ్యక్షుడు

నూతి లక్ష్మీనారాయణ

చింతలపూడి నియోజకవర్గ తెలుగు యువత

ఉపాధ్యక్షుడు పసుమర్తి పార్థసారథి బాబు




రాజమహేంద్రవరం మహానాడు వేదికగా టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు విడుదల చేసిన మొదటి విడత మినీ మేనిఫెస్టోను తెలుగుయువత నాయకులు ఇంటింటికి తీసుకెళ్లాలని కామవరపుకోట మండల తెలుగుయువత అధ్యక్షుడు నూతి లక్ష్మీనారాయణ, టీడీపీ తెలుగుయువత ఉపాధ్యక్షుడు పసుమర్తి పార్థసారథిబాబు శ్రేణులకు సూచించారు. తెలుగు యువత కమిటీలు ఇంటింటికి వెళ్లి మినీ మేనిఫెస్టో కరపత్రాలు ఇచ్చి ప్రజలకు అవగాహన కల్పించడం నిమిత్తం తెలుగు యువత కమిటీ సభ్యులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ అధ్యక్షతన మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ప్రాథమిక మేనిఫెస్టో స్త్రీలకు, రైతులకు, యువతకు, బీసీలకు, పేదవారిని సంపన్నులుగా చేయడానికి పూర్ టు రిచ్ కార్యక్రమంలను నియోజకవర్గంలోని అన్ని మండల తెలుగు యువత, గ్రామ తెలుగు యువత కమిటీలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ, చింతలపూడి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు జుజ్జూరి బాజ్జి, చింతలపూడి నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవి, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి డోల విజయ్.పామర్తి శేఖర్, కొప్పిసెట్టి చిన్న, చింతలపూడి నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ బలుసు సాయి, కామవరపుకోట గ్రామ తెలుగు యువత అధ్యక్షుడు కొల్లిపల్లి హరీష్.కామవరపుకోట క్లస్టర్ ఇంచార్జి బొబ్బిలి డాన్ దివాకర్.అరేపల్లి గంగాధరరావు. తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు 38 లక్షల కొత్త విద్యుత్ కనెక్షన్లు ఇస్తే, వైసిపి ప్రభుత్వంలో కేవలం 8 లక్షల కనెక్షన్లతో సరిపెట్టింది.

- ఘంటా మురళీ రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే

# కరెంట్ కోతలతో విద్యుత్ బిల్లుల షాక్‌లతో రాష్ట్ర ప్రజలు విలవిల

- చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ -

టీడీపీ హయాంలో ఏపీని లోటు విద్యుత్ నుంచి మిగులు విద్యుత్ రాష్ట్రంగా చంద్రబాబునాయుడు మార్చితే ఈ ప్రభుత్వంలో 2022 నుంచి విద్యుత్ లోటుతో, కరెంటు కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఘంటా మురళి విమర్శించారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత 2022లో మొదటిసారిగా పవర్ హాలిడే ప్రకటించారని, కరెంటు కోతలతో రైతులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తక్కువ వోల్టేజ్ విద్యుత్ కారణంగా చేనేత కార్మికులు, ఆక్వారైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతులకు 9 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తానని చెప్పిన జగన్... ఇచ్చిన హామీ అమలు చేయడంలో విఫలమయ్యారని మురళి విమర్శించారు. ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి 200 యూనిట్‌లు ఉచిత విద్యుత్ ఇస్తామని జగన్ హామీ ఇచ్చి నేడు ఆ మాట తప్పి కేవలం ఎస్టీ, ఎస్సీ కాలనీలకు మాత్రమే పరిమితం చేశారు. కాలనీలకు దూరంగా ఉన్న ఎస్సీ, ఎస్టీలు లబ్ధికి నోచుకోవడం లేదు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు 38 లక్షల కొత్త విద్యుత్ కనెక్షన్లు ఇస్తే వైసిపి మాత్రం కేవలం 8 లక్షల కనెక్షన్లతో



సరిపెట్టింది. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక రూపాయి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచింది లేదు. అలాంటిది జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి 8 సార్లు పెంచారు. అదనపు లోడ్ చార్జెస్ పేరుతో వినియోగదారులపై 2000, 5000 రూపాయలు భారాన్ని వసూలు చేస్తుంది. రైతులకు సకాలంలో ప్రత్యక్ష నగదు చెల్లింపులు చేయకుండా స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రభుత్వం చేయాలనుకుంటున్న దోపిడీని ప్రజలు ఒప్పుకునే పరిస్థితి లేదు. కస్టమర్ చార్జీల పేరుతో ప్రభుత్వం రైతుల నుంచి నెలకు ?30 రూపాయలు దోచుకుంటుంది. ఇది రైతు వ్యతిరేక చర్య. కేంద్రం తీసుకున్న రైతు వ్యతిరేక విధానాల నిర్ణయాలను తెలంగాణ ప్రభుత్వం బల్లగుద్ది మరీ వ్యతిరేకించింది కానీ జగన్ రెడ్డి మాత్రం తనపై ఉన్న కేసుల నుంచి బయట పడేందుకు కేంద్రం తీసుకున్న నిర్ణయాలకు వంత పాడుతున్నారు. రాష్ట్రంలో 4400 మెగావాట్ల సోలార్ పవర్‌లో టీడీపీ ప్రభుత్వం 12800 కోట్లు పెట్టుబడులు పెట్టి 3200 మెగావాట్ల సోలార్ పవర్‌ని అందుబాటులోకి తీసుకున వచ్చింది. ప్రజలు కరెంటు కష్టాల నుంచి గట్టెక్కాలంటే రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అన్ని రంగాల్లో వైఫల్యం చెందిన వైసిపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ చింతలపూడి నియోజకవర్గ జేసీ సెల్ అధ్యక్షుడు జుజ్జూరి బాజ్జి, పసుమర్తి పార్థసారధి బాబు, కొయ్యగూర వెంకటేష్, కొప్పిశెట్టి చిన్న, డోల విజయ్, పాకలపాటి రవి, పామర్తి శేఖర్,బొబ్బిలి డాన్ దివాకర్, కొల్లిపల్లి హరీష్, బలుసు సాయి, నిట్ట అంజి తదితరులు పాల్గొన్నారు.

## నాలుగేళ్ల జగన్ పాలనలో రూ.57,188 కోట్ల విద్యుత్ భారాలు

**స్మార్ట్ మీటర్ల ముసుగులో రూ.17 వేల కోట్ల భారీ కుంభకోణం : రావి వెంకటేశ్వరరావు**



వైసీపీ నాలుగేళ్ల పాలనలో ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సామాన్యుల్ని నిలువునా దోచుకుంటున్నారని, అధికారంలోకి వస్తే నాణ్యమైన విద్యుత్ అందిస్తానని హామీ ఇచ్చిన జగన్... అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని చీకట్లమయం చేశారని గుడివాడ నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ రావి వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ ఛార్జీలు పెంపును నిరసిస్తూ గుడివాడలో మీడియాతో మాట్లాడారు. స్మార్ట్ మీటర్ల ముసుగులో రూ.17వేలకోట్ల భారీ కుంభకోణానికి వైసీపీ ప్రభుత్వం తెరతీసిందని, బినామీ కంపెనీలకు టెండర్లు ఇచ్చి ప్రజలపై భారాలు మోపడం సరికాదన్నారు. నాలుగేళ్ల జగన్ పాలనలో విద్యుత్ ఛార్జీల బాదుడు, కరెంట్ కోతలు, జగన్ రెడ్డి కమీషన్‌ల దోపిడీ అధికంగా ఉందని, జగన్‌రెడ్డి లూటీతో ప్రజలపై రూ.57,188 కోట్ల భారాలు వేశారని రావి ధ్వజమెత్తారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోతే రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి బుద్ది చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని రావి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనంపై జగన్ విద్యుత్ పిడుగు

**నాలుగేళ్లలో ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంపు : వనమాడి కొండబాబు**



వైసిపి ప్రభుత్వం పెంచిన అధిక విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని కాకినాడ సిటీ నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్, మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన నాలుగేళ్ల జగన్ పాలనలో రూ.57 వేల కోట్ల విద్యుత్ భారాలు ప్రజలపై వేశారని, అయినా నాణ్యమైన విద్యుత్ అందించలేక నిత్యం విద్యుత్ కోతలు విధిస్తున్నారని మండిపడ్డారు. స్మార్ట్ మీటర్లల టెండర్లు సైతం కడప వైసీపీ ఎంపీ వై.ఎస్ విజయసాయిరెడ్డికి కట్టబెట్టి మీటర్ కు రూ.30వేలు దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్ల టీడీపీ పాలనలో ఏనాడు విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, వైసీపీ నాలుగేళ్లలో ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల్ని దోచుకుంటున్నారని కొండబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 16వ రోజు ఇంటి ఇంటికి మీ చల్లా రామచంద్రా రెడ్డి కార్యక్రమం

**జగన్ అవగాహన రాహిత్యం వల్లే రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయింది**



పుంగనూరు నియోజకవర్గం సోమల మండలం వలిగట్ల పంచాయితిలో ఇంటి ఇంటికి మీ చల్లా రామచంద్రా రెడ్డి కార్యక్రమం 16వ రోజు చల్లా రామచంద్రారెడ్డి నిర్వహించారు. ప్రభుత్వ వైఫల్యాల్ని ప్రజల్ని వివరిస్తూ, వైసీపీ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో అరాచకం, దోపిడీ, దౌర్జన్యాలే తప్ప అభివృద్ధి అనేది కనీసం మచ్చుకైన కన్పించే పరిస్థితి లేదన్నారు. జగన్ రెడ్డి అవగాహన రాహిత్యం వల్ల రాష్ట్రం 30 ఏళ్ళు వెనక్కి పోయిందని, అన్ని విధాలుగా నష్టపోయిన ఏపీని అభివృద్ధి చేయగలిగిన సత్తా ఒక్క టీడీపీకి మాత్రమే ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని ఈ సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సోమల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు సోమల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డోన్ పట్టణంలో ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



డోన్ పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకల్ని ఆయన అభిమానులు, టీడీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి బాలయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డోన్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి పేదలకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, నందమూరి అభిమాన సంఘం నాయకులు హుస్సేన్ పీరా, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.